ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం f: fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
4-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 245, పేజీలు : 10+4 వెల : 6.50

14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ 5లో
ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

ఇంటింటికి ఉచిత విద్యుత్తు
అందుబాటులో లైబ్రరీ,అంతర్జాలం
అన్ని ఇళ్లకు మంచినీటి కొళాయి
భూగర్భ మురుగు నీటి పారుదల: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. కాలనీలన్నింటిలోను ఒక ఊర్లులో ఎటువంటి సదుపాయాలు ఉండాలనుకుంటామో అవన్ని ఉంటాయన్నారు. విలేజీక్లినిక్‌లు,డిజిటల్ లైబ్రరీలు,అంతర్జాల వ్యవస్థ ఉంటాయన్నారు. అయిదు లక్షలకుపైగా పేదలకు ఈ ఏడాది అంతంలోపు నిర్మించిన ఇళ్ళను అప్పగిస్తామన్నారు.జగనన్న కాలనీలో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ద పెట్టాలన్నారు.ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార.పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నిర్దేశిత వ్యవధిలోనే జగనన్న కాలనీల మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను లబ్దిదారులకు అప్పగించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ.వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రాఇవాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలివిడతగా 8900 లేఅవుట్లుల్లో 11.26లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు,రూ.22,587కోట్ల వ్యయంతో సిమెం టురోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భ మురు గునీటిసదుపాయం కల్పిస్తామన్నారు. రూ.4,986 కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు. రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతరసదుపాయాలకోసం రూ. 567కోట్లు వ్యయం చేస్తామన్నారు.ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టిసగటున కనీసం రూ.రెండు లక్షలనుండి రూ.7లక్షలు దాకా ఉం టుందన్నారు. ఇంటినిర్మాణం విలువరూ. 1,80,000,ఇంటి మౌలిక వసతులవిలువ రూ. 1,50,00 ప్రతి అక్క చెల్లెమ్మకు కనీస లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యే కవిద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41కోట్లు ఖర్చు ≫2



## 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

### విచారణ 9కి వాయిదా

### ఇప్పటికే హైకోర్టు కొట్టివేసిన కేసు

**విజయవాడ, అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రంకోర్టులో విచారణ వాయిదా పడింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల 9వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తు తం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సీఐడీ అభియోగించిన కేసులపై ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టివేసింది. దాంతో ఆయన సుప్రీంకోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా,ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది.ఈ రోజు విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్ధ లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా?అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హరీశ్ స్వాలే వాదనలు విన్పించారు.అవినీతి నిరోధక చట్ట సవరణలో ప్రతిపదం సునిశితంగా పరిశీలించి నిర్ధారించారని కోర్టు దృష్టిలో పెట్టారు. కేబినేట్ నిర ్ణయాలకు సీఎం ఒక్కరే బాధ్యులు కాలేరన్నారు.ఆనిర్ణయాలుఅధికార నిర్వహణలో ≫2

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

2లో

## రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

### 'సంక్షేమం' పదాన్ని ప్రచారానికే పరిమితం చేసిన సిఎం జగన్

### బందరు 'జనవాణి'లో పవన్ నిశిత విమర్శ

### పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన జనసేన అధినేత

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం అన్న పదాన్ని సీఎం జగన్ ప్రచారానికే పరిమితం చేసారని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఆయన మాటల్లో తప్ప ఎక్కడ ప్రజాభ్యుదయం లేదన్నారు. పేదల కడపు కొడుతూ క్లాస్ వార్‌ను ఆయన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పులివెందుల తరహా రౌడీ రాజకీయాన్ని సహించమన్నారు. ముఖ్యమంత్రి జగన్ క్రిమినల్ మైండ్‌తో వారాహియాత్రలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.పెడనలో బుధవారం జరిగే వారాహి విజయయాత్ర సందర్భంగా గొడవలు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వైకాంగ్రెస్ నాయకుల కవ్వింపు చర్యలకు జనసేన,టీడీపీ కార్యకర్తలు సహనంతో తట్టుకోవాలన్నారు.వారాహి విజయయాత్రలో ఏమీ జరిగినా అందుకు సీఎం జగన్ బాధ్యుడన్నారు. పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్ర కొనసాగుతుంది.ఈ యాత్రలో భాగంగా ఆయన మంగళవారం మచిలీపట్టణం సువర్ణ కల్యాణ్ మండపంలో జనవాణి కార్యక్రమం పవన్ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు ఆయన పలుసమస్యలపై పవన్ అర్జీలను అందజేసారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజలనుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.వాటి పరిష్కారానికి కృషిచేస్తామ న్నారు.ప్రజల సమస్యలపపై తాము ప్రభుత్వంతో పోరాడతామన్నారు.ఎంతో అభివృద్ధి జరిగిందని సీఎంజగన్ చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో ఎటువంటి అభి ≫2



మంగళవారం మచిలీపట్టణంలో నిర్వహించిన జనవాణిలో అర్జీలను స్వీకరిస్తున్న పవన్



## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### అమెరికా, జర్మనీ, స్వీడన్ శాస్త్రవేత్తలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 3:** భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఈ యేడా ముగ్గురిని ఈ అవార్డు వరించింది. అమెరికాకు చెందిన పెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ సంవత్సరం నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. అణువుల్లో ఎలక్ట్రాన్ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడం, కాంతి తరంగాల ఆటో సెకెండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు గాను ఈ ముగ్గురిని నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సెక్రటరీ జనరల్ హన్స్ ఎలెగ్రెన్ తెలిపారు. ఈ అవార్డు కింద 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు అందజేయనున్నారు. వైద్య శాస్త్రంలో ఇద్దరికి సోమవారం నోబెల్ బహుమతి ప్రకటించగా, ఈ బుధవారం రసాయనశాస్త్రంలో, గురువారం సాహిత్య విభాగంలో, శుక్రవారంనాడు 2023నోబెల్ శాంతి పురస్కారం విజేతలను ప్రకటిస్తారు. డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## ఐఆర్‌ఆర్ కేసు: లోకేష్ సిఐడి విచారణ 10కి వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రింగ్‌రోడ్డు కేసులో బుధవారం జరగాల్సిన నారా లోకేష్ సీఐడీ విచారణ ఈ నెల10కి వాయిదా పడింది.అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్‌ను సీఐడీ నిందితునిగా అభియోగించింది.ఈ కేసులో ఆయన ఏ14గా నిందితునిగా ఉన్నారు.ఆయనకు ఆ మేరకు ఇటీవల ఢిల్లీ వెళ్ళి సీఐడీ అధికారులు వ్యక్తిగతంగా 41సీఆర్పీసీ నోటీసులు అందించారు,ఈ నోటీసులను అనుసరించి ఆయన ఈ నెల4న విచారణకు హాజరు కావాల్సి వుంది.అయితే ఈ విచారణపై లోకేష్



హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. హెరిటేజ్‌సంస్థలో తాను భాగస్వామి(షేర్ హోల్డరు)ను మాత్రమేనని,తనకు తీర్మానాలు ≫2

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగళ్ల కేసులో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వుల విషయంలో జోక్యానికి భారత అత్యున్నత న్యాయస్ధానం(సుప్రీంకోర్టు) నిరాకరించింది.సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరీ ఆందోళన పేరిట ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో విపక్షనేత చంద్రబాబు పర్యటించారు. అంగళ్ళు మీదుగా ఆయన వెళ్తున్న సందర్భంలో టీడీపీ, వైకాంగ్రెస్ నేతల నడుమ పరస్పర వాగ్వాదం, ఘర్షణలు చోటు చేసుకున్నాయి.వీటిని నియంత్రించే దిశలో పోలీసులుపై దాడులు జరిగాయి.పలువురు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు.ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనలో చంద్రబాబుతో సహా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు 179మందిపై కేసులు నమోదయ్యాయి.పలువురు టీడీపీ నేతలను ఈ కేసుల్లో అరెస్ట్ చేసారు. దాంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.వారిలో కొందరికి హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, చల్లా రామచంద్రరెడ్డి అలియాస్ ≫2

## మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మాజీ మంత్రి పి,నారాయణ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది.మంగళవారం హైకోర్టు ఈ విచారణ సందర్భంలో ఈ కేసును ఈ నెల 16కు హైకోర్టు వాయిదా వేసింది.అంతేకాకుండా ఈ కేసులో ఆయనను అరెస్ట్ చేయవద్దన్న గత ఉత్తర్వులను హైకోర్టు మరో రెండు వారాలు పొడిగించింది.ఆ నాటికి ఈ కేసుకు సంబంధించిన పూర్వావరాలు విచారించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 4న లోకేష్‌తో పాటు మరో సారి విచారణకు హాజరు కావాలంటూ సీఐడీ సోమవారం నారాయణకు నోటీసులు ఇచ్చింది.దీనిపై ఆయన హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఆరోగ్య కారణాల రీత్యా గుంటూరులో విచారణకకు హాజరుకాలేనని తెలిపారు.ఇంటి వద్దనే తన ను విచారించేలా సీఐడీని ≫2

## 'బండారు'కు బెయిల్

### రూ.25వేల పూచీకత్తుపై మొబైల్ కోర్టు మంజూరు

### ధర్మం, న్యాయం గెలుస్తాయని 'బండారు' వ్యాఖ్య



**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణకు పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. రూ.25వేల పూచీకత్తుతో మంగళవారం రాత్రి గుంటూరు మొబైల్‌కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సిఎం జగన్, మంత్రి రోజాపై బండారు అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ వైకాపా నేతలు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. వైకాపా నేతల ఫిర్యాదుతో ఇక్కడి నగరంపాలెం పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. ఈనెల 2వతేదీన ఆయన్ని అరెస్టు చేశారు. కాగా మంగళవారం ఉదయం బండారుకు మధ్యాహ్నం జిజిహెచ్‌లో వైద్యపరీక్షలు జరిపించి అనంతరం మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. బండారుకు పూచీకత్తుతో మొబైల్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది.

**రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగింది: బండారు:** ఈసందర్భంగా మీడియాతో బండారు మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం పట్ల తనకు గౌరవం ఉందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగిందని పేర్కొ న్నారు. ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలు స్తాయని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధి నేత చంద్రబాబుకు కూడా త్వరగా బెయిల్ రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. తన అరెస్టు సమయం నుంచి తమ యువనేత లోకేష్ తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

**నాటకీయ కోణంలో అరెస్టు: తండ్రిని చూడటానికి వచ్చిన అప్పలనాయుడును అనుమతించని ఖాకీలు పోలీసుస్టేషన్ పరిసరాల్లో పోలీసు ఆంక్షలు:** గాంధీ ≫2

## రైతుల త్యాగాలు వృథా కావు..

### అమరావతి నిర్మాణం జరిగి తీరుతుంది, ప్రభుత్వం అడ్డదారిలో వస్తుంది..మనం ధైర్యంగా అన్నింటిని ఎదుర్కోవాలి

### క్లిష్ట సయయంలో ప్రజల మద్దతు మాకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది: అమరావతి నుంచి వచ్చి సంఘీభావం తెలిపిన రైతులతో నారా భువనేశ్వరి



మంగళవారం రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరిని కలిసిన అమరావతి ప్రాంత రైతులు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేయడం కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాలు వృథా కావని అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని నారా భువనేశ్వరి అన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం గురించి చంద్రబాబు ఎప్పుడూ చెపుతుండేవారని ఎప్పటికైనా మీకు న్యాయం జరుగుతుందని భువనేశ్వరి రైతులకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాజధాని ప్రాంత మహిళలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టిందని వారు అన్నారు. ధైర్యంగా ఉండాలని చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని రైతులు భువనేశ్వరికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, భూములు ఇచ్చిన రైతుల నేటి పరిస్థితి, ప్రభుత్వ కుట్ర పూరిత చర్యలపై మాట్లాడారు. మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం రాజధాని లేకుండా చేసిందన్నారు. రాజధాని కోసం తాము చేస్తున్న పోరాటంలో ప్రభుత్వం ఎన్ని కేసులు, ఇబ్బందులు పెట్టిందో వివరించారు. తనకు అన్నీ తెలుసునని, రైతులు ధైర్యంగా నిలబడాలని మళ్లీ మంచి రోజులు వస్తాయని భువనేశ్వరి అన్నారు. రాజధాని విధ్వంసం కంటే చంద్రబాబును జైల్లో పెట్టిన ఘటనే తమకు ఎక్కువ బాధ కలిగించిందని రైతులు చెప్పారు. ఈ సందర్భంగా కొందరు ఉద్వేగానికిలోనై కంటతడి పెట్టగా భువనేశ్వరి వారిని ఊరడించారు. అమరావతి నుంచి ఉదయం బయలుదేరి రాజమహేంద్రవరం వస్తున్న తమను పోలీసులు వీరవల్లి టోల్‌గేట్ వద్ద అడ్డుకుని ఇబ్బందులకు గురిచేశారని మహిళలు, రైతులు భువనేశ్వరికి తెలిపారు. సుమారు గంటసేపు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసినా కనికరించలేదని మహిళలు అన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయానికి వెళ్తున్నామని చెప్పిన తర్వాతే తమను అనుమతించారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్నామో తెలుసుకునేందుకు పోలీసులు తమను అనుసరించారన్నారు. అమరావతి ఉద్యమం నాటి నుంచి ప్రభుత్వం తమను వేధిస్తూనే ఉందన్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే తమ భూములు రాజధానికి ఇచ్చామని రైతులు గుర్తు చేశారు. 3 రాజధానుల నిర్ణయంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరమవ్వడంతోపాటు, రాష్ట్ర ప్రజలు కూడా రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. 3 రాజధానులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తమను ఈ ప్రభుత్వం పెట్టని ఇబ్బందులంటూ లేవని మహిళా రైతులు భువనేశ్వరి వద్ద వాపోయారు. రాజధాని ఉద్యమానికి సహకరించి, రెండు బంగారు గాజులు విరాళంగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు భువనేశ్వరికి గుర్తు చేశారు. మందడంలో రామకోటి స్థూపాన్ని నిర్మిస్తున్నామన్న రైతులు రామకోటి రాసే పుస్తకాన్ని భువనేశ్వరికి అందించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ రాజధాని రైతుల గొప్పతనం గురించి చంద్రబాబు నాతో ఎప్పుడూ అంటుండేవారని తనపై నమ్మకంతో రైతులు భూములిచ్చారని చంద్రబాబు గొప్పగా చెప్పుకునే వారని తెలిపారు. రాజమహేంద్రవరంకు వస్తుంటే మిమ్మల్ని పోలీసులు చాలా ఇబ్బందులు పెట్టారని తెలిసి బాధేసింది. ఎన్నికల్లో తెలివిగా వ్యవహరించి, ప్రతీ ఒక్కరితో ఓటు వేయిం చాలని కోరుతున్నా. మీరంతా అండగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రభుత్వానికి మహిళల శక్తి తెలియడంలేదు. చంద్రబాబు జైల్లో ఉన్నా మానసికంగా ధృడంగా ఉన్నారు. మీరు కూడా ధైర్యంగా ఉండండి. చంద్రబాబు మచ్చ లేకుండా బయటకు వస్తారు. గెలిచేందుకు ప్రత్యర్థులు ఎన్నో ఎత్తులు వేస్తారు. వాటిని మనం ఎదుర్కోవాలి అని భువనేశ్వరి ధైర్యం చెప్పారు. రైతులతో కలిసి భువనేశ్వరి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు.



డొమినికన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షురాలు రాకెల్‌పెనా మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

## రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

వృద్ధి జరుగలేదన్నారు. ఏ ఒక్క వర్గానికి, వృత్తికార్మికులకు న్యాయం జరుగులేదన్నారు. జగన్ అధికారం కోసం పాదయాత్రతో ఇష్టం వచ్చినట్టు వాగ్దానాలు చేసారన్నారు. నేటికి ఏదొస్తే అది వాగ్దానం చేసారన్నారు.ఇప్పుడు వాటిని అమలు చేయకుండా అందరిని మోసం చేసారన్నారు. క్లాస్ వార్ అని మాట్లాడే జగన్ అసలు ఉద్దేశం ఏంటి? నిజంగా క్లాస్ వార్ చేస్తుంది జగనే అన్నారు. పేదలకు అండగా ఉం డకుండా మాటలతో మోసం చేస్తున్నారన్నారు. స్మార్ట్‌మీటర్లు వల్ల ప్రజలకు భారం తప్ప ప్రయోజనం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. తాము పేద పక్షాన నిలిచి వారి మంచి కోసం యుద్ధం చేస్తున్నామని,జగన్ వారిని సంక్షేమం పేరిట మోసం చేస్తున్నారన్నారు. పేదలకు ఉన్నత విద్యను,నాణ్యమైన విద్యను అందిస్తానంటూ వారిని మోసం చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఎయిడెడ్ విద్యాసంస్థలు రద్దు చేసారన్నారు. అభివృద్ది చేయాల్సిన ప్రభుత్వ కళాశాలల భూములను రియల్ ఎస్టేట్ కోణంలో చూస్తున్నారన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇవ్వని జగన్ మాటలకే పరిమిత మయ్యిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం రూ. కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నారు. వారికి మేలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంట్లో ఇద్దరు, ముగ్గురుంటే ఒకరికే పెన్షన్ అంటే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి మాన సిక దృక్పథంలేదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు జనసేన అండగా ఉంటుందన్నారు. స్పైన్ ల్యాంగ్వేజ్ విధానాన్ని ప్రతి కార్యాలయంలో ఉండేలా చేస్తామన్నారు. బడ్జెట్‌లో కూడా అధిక నిధులు కేటాయించి అండగా ఉంటామన్నారు. తెలుగుదేశం -జనసేన సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక చేనేతలకు మంచి రోజులు వస్తాయన్నారు. ప్రతి వృత్తి కార్మిక కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో మా పార్టీ టీడీపీ కలిసి పొత్తులో ఎన్నికల్లోకి వస్తుందన్నారు. సంకీర్ణంలోకి రావాలని అన్ని విపక్షాలకు విజ్ఞప్తి చేసామన్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. తనకు పదవులపై వ్యామోహం లేదని పునరుద్ఘాటించారు. ..సీఎం అవుతానా,కానా అనే అంశంతో తనకు పెద్ద వ్యామోహం లేదని స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకుండా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నారు. పనికి మాలిన వాళ్ళు తన ఆలోచనా విధానంపై కువిమర్శలు చేస్తున్నారన్నారు. అవి పట్టించుకోనన్నారు. తాను పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నానన్నారు. తమ పార్టీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. అప్పటికి ఎప్పటికి తమ ప్రభుత్వం ప్రజల పక్షానే నిలిచి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన పోవాలన్నదే తమ లక్ష్యమన్నారు. కక్ష సాధింపుచర్యలతో జగన్ ప్రభుత్వం ఎవ్వరిని భయపెట్టలేదన్నారు. మేము ప్రజల మంచి కోరుతూనే వున్నామన్నారు. ఆడబిడ్డలకు జగన్ పాలనలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. క్రైమ్ ఎగనెస్ట్ విమెన్ అధికంగా ఉందన్నారు. ఇటువంటి దుర్మార్గమైన పాలనను ఎంత కాలం భరించాలన్నారు. మరో ఆరునెల్లో వచ్చేది ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. భయదారులు, ఇసుక అక్రమ రవాణా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.జగన్ లాంటి దోపిడి దారుని మద్దతు ఇవ్వడం సరికాదని ప్రజలు గుర్తి ంచాలన్నారు.పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప అధికార పార్టీ అరాచకాలను ప్రోత్సహించే దిశలో వ్యవహారించకూడదన్నారు.ఎవ్వరెన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా భయపడేది లేదన్నారు.జగన్ అరాచకాలను ఎదుర్కొనే ఆత్మస్థయిర్యం తనకుందన్నారు.పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్,జెఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

కానుందని అంచనా వేశారు. 500 ఇళ్ల కన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లు ఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లే అవుట్లకు సంబంధించి 17,77,263 ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225 ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుదీకరణకు సమగ్ర నివేదికలు (డీపీఆర్) రూపొందించారు. ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరా చేసే లేఅవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271 లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ.34వేల కోట్లుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు. ఇళ్ళ స్థలాలు ఉచితంగా అందించడం,ఇళ్ళు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు. అవన్ని వారి కష్టనష్టాలను నేరుగా చూసి ఇచ్చిన హామీలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్ఠంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. పేదలకు నిర్మించి అందించే ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్లు,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ,గృహనిర్మాణశాఖల అధికారులతో తరచు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. జగనన్న కాలనీల్లో ఉచిత ఇళ్ల నిర్మాణాల కోసం గృహాలు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన మూడు పద్ధతుల్లో తమకిష్టమైన పద్ధతిని వారే ఎంచుకుని వెసులుబాటు కూడా కల్పిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్ధతిలో ప్రభుత్వం ఇచ్చిన నమూనా ప్రకారం ఇళ్ళు నిర్మించుకోవటానికి అవసరమైన నాణ్యమైన నిర్మాణ సామా గ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి లేబర్ చార్జీలకు డబ్బు ఇస్తుందన్నారు. లబ్దిదారులే ఇల్లు నిర్మించుకోవచ్చునన్నారు. రెండవ పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్దిదారులు తామే తెచ్చుకుంటామంటే, తమకు నచ్చిన చోట నుండి కొనుక్కొని ఇళ్ళు నిర్మించుకుంటే, దశలవారీగా పురోగతిని బట్టి ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణం చేసి అందించే దిశలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పేద లకు ఇస్తున్న ఇళ్ళను సామూహికంగా ఒకే నమూ నాలో ప్రభుత్వం నిర్మిస్తోంది. జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణమయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ. 6,475.41కోట్లను కేటాయించింది, గృహనిర్మాణంగా మున్ముందుగా, వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు. లబ్దిదారులు తాము ఇళ్ళు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టిస్తాం అంటామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇల్లు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి కట్టిస్తుందన్నారు.

## విచారణ 10కి వాయిదా

ఇవ్వాలన్నా, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఇవ్వాలన్న కంపెనీ ప్రొసీజర్ ఉంటుందని లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ అంశాలను ఆయన తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వరరావు కోర్టుకు వివరించారు.సీఐడీ లోకేష్‌ను డాక్యుమెంట్లు అడగటం సరికాదని పోసాని వాదించారు. ఆయనపై డాక్యుమెంట్లు కోసం వత్తిడి చేయమని సీఐడీ తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలి పారు.ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు సీఐడీని విచారణను ఈ నెల 10కి వాయిదా వేయాలని ఆదేశించింది.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో మంగళవారం సేవా కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్

## 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

భాగమన్నారు.అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై ప్రతీకార చర్యల నుంచి 17ఏ రక్షణ కల్పిస్తుందన్నారు.సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.2018 జులైలో చట్ట సవరణ వచ్చిందని,2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు.2017లోనే కేసు మూలాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు.కేసు విచారణ ముందే జరిగిందనడానికి ఆధారాలు,పత్రాలు ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించారు.దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10శాతం ప్రభుత్వ సంస్థ,90శాతం ప్రైవేటు సంస్థ పేరుతో రూ.100ల కోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు.పిటిషనర్ కౌంటర్ కుడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు,బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తున్నారని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు.వచ్చేసోమవారంలోపు కోర్టులోఅన్నిపత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.

## చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.చంద్రబాబు తరపున ఈ కేసులో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా వర్చువల్‌గా వాదనలు విన్పించారు,కేవలం రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబుపై సీఐడీ అధికారులు ఈ కేసు నమోదు చేసారని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. తరువాత సీఐడీ తరపున ఏజీ రామ్ వాదనలను కొనసాగించారు.చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని,సీఐడి పూర్తి ఆధారాలు న్నాయని ఏజీ కోర్టుకు వివరించారు.ఏజీ వాదనలకు తీవ్రస్థాయిలో ప్రతి వాదన చేసారు చంద్రబాబు న్యాయవాది లూథ్రా.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వకపోతే అరెస్ట్ చేసి ఇబ్బందుల పాలు చేస్తారని తెలిపారు.చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో పాల్పడిన అక్రమాల రీత్యానే సీఐడీ స్పష్టమైనన విచారణ జరిపిందన్నారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉందన్నారు.రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారులఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ళ రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితుడిగా అభియోగం చేస్తూ కేసును నమోదు చేసింది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేసారు.చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచా ్చరు. తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు.ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.సీఐడీ తరుపున ఏజీ శ్రీరామ్ చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొదని గట్టిగా వాదించారు.ఈ కేసులోవాద,ప్రతివాదనలు విన్నహైకోర్టు తీర్పును రిజర్వుచేసినట్లు వెల్లడించింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 427879
2nd Prize Rs.7000/- 93196
3rd Prize Rs.3500/-
05866 12953 44747 53641 56346
62107 64529 66762 79730 92802
4th Prize Rs.200/-
0824 1058 1209 4050 5072 6308 6515
7517 8286 8380
5th Prize Rs.100/-
0058 0643 2245 3635 3778 5380 5398
6206 6591 9529
6th Prize Rs.50/-
0064 1740 3385 4692 6036 7995 9636
0269 2000 3400 4873 6278 8003 9792
0322 2031 3422 4912 6687 8015 9813
0672 2193 3436 4973 6692 8021 9815
0681 2267 3529 5048 6989 8353 9824
0799 2533 3550 5092 7026 8371 9853
0933 2562 3634 5139 7065 8436 9906
0947 2799 3921 5250 7066 8579 9924
0952 2866 3933 5485 7105 8580 9994
1171 2872 3965 5645 7180 8997 9998
1292 2936 3983 5737 7201 9104
1306 3105 4177 5768 7337 9342
1431 3111 4327 5914 7613 9429
1671 3131 4526 5983 7702 9438
1689 3177 4580 6033 7899 9504

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 677375
2nd Prize Rs.7000/- 29990
3rd Prize Rs.3500/-
06387 14450 15298 23267 49299
69684 71430 72232 76531 88715
4th Prize Rs.200/-
0577 0793 1034 1256 2500 7958 7994
8019 8372 9003
5th Prize Rs.100/-
0644 1280 1432 2357 4160 4891 5418
5468 8407 9444
6th Prize Rs.50/-
0122 1826 2968 4215 5850 7785 9230
0219 1834 2978 4216 5979 8037 9261
0406 1985 3086 4326 6115 8170 9331
0409 2175 3165 4443 6175 8436 9344
0477 2223 3181 4518 6186 8462 9370
0555 2338 3202 4701 6216 8555 9411
0669 2361 3261 4748 6231 8556 9442
0800 2520 3330 4915 6509 8597 9518
0917 2575 3416 5057 6550 8630 9527
1202 2596 3427 5156 6571 8717 9585
1374 2677 3477 5157 6678 8782
1426 2701 3868 5190 6697 8911
1438 2772 3871 5254 7364 8920
1516 2842 4162 5511 7578 9017
1725 2897 4212 5512 7782 9049

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:03/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 194436
2nd Prize Rs.7000/- 65453
3rd Prize Rs.3500/-
36541 36898 41444 51155 67876
72467 82738 94658 95584 95618
4th Prize Rs.200/-
0127 0424 0684 0754 4011 4139 6317
6687 8847 9804
5th Prize Rs.100/-
0989 1125 1539 2499 4014 6105 6829
6900 8123 9212
6th Prize Rs.50/-
0019 1863 3382 4453 5793 7312 8880
0041 1943 3488 4619 5829 7489 8923
0608 2012 3515 4662 6127 7579 8985
0611 2014 3565 4673 6329 7797 9249
0671 2087 3569 4687 6458 7808 9398
0868 2213 3612 4739 6619 8083 9441
0876 2249 3616 4876 6621 8090 9544
1095 2321 3794 4927 6655 8097 9729
1112 2485 3803 4956 6693 8175 9746
1161 2629 3897 5311 6729 8200 9815
1192 2719 3990 5349 6968 8428
1301 2816 4030 5617 7047 8441
1413 2879 4101 5657 7152 8496
1517 3254 4242 5690 7196 8783
1663 3315 4433 5778 7219 8855

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 583182
2nd Prize Rs.7000/- 56477
3rd Prize Rs.3500/-
14992 15931 23220 24707 39815
47771 65538 79417 89176 93904
4th Prize Rs.200/-
0489 1488 1845 2271 2424 3466 3614
5824 8720 8792
5th Prize Rs.100/-
0371 0927 0967 2153 3287 3770 4969
5631 9525 9657
6th Prize Rs.50/-
0026 1742 3097 4983 6494 7503 9552
0401 1928 3157 5123 6523 7709 9669
0422 1980 3306 5157 6570 7747 9751
0427 2025 3309 5208 6589 7756 9788
0455 2090 3416 5403 6618 8147 9798
0620 2126 3668 5411 6638 8220 9801
0651 2139 3816 5521 6648 8394 9827
0694 2423 3969 5691 6693 8721 9851
0712 2425 4120 5768 6732 8760 9876
0719 2508 4167 5789 6798 8817 9901
0804 2606 4180 5839 6862 8821
1007 2690 4372 5925 7200 8881
1044 2838 4466 5987 7212 9039
1210 2867 4814 6125 7346 9159
1307 3014 4911 6469 7502 9541

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 939947
2nd Prize Rs.7000/- 52379
3rd Prize Rs.3500/-
18935 25848 29370 39510 43261
45398 58433 58469 66228 79951
4th Prize Rs.200/-
0054 2188 2366 2728 5232 5421 5504
6607 7239 8193
5th Prize Rs.100/-
0116 1846 1856 2802 4558 4795 5015
6267 6982 9624
6th Prize Rs.50/-
0020 1865 3197 5032 6523 8366 9465
0028 1872 3250 5114 6646 8388 9514
0187 1940 3376 5166 6680 8500 9531
0383 2160 3394 5268 6892 8503 9594
0739 2221 3410 5287 6942 8750 9645
0761 2397 3792 5303 7183 8759 9711
0849 2583 3991 5518 7195 8781 9772
0872 2787 4042 5606 7213 8816 9915
1127 2839 4080 5662 7366 8830 9933
1454 2860 4191 5707 7415 8878 9976
1620 2908 4648 6084 7640 8941
1637 3047 4681 6175 8013 8996
1777 3082 4827 6226 8114 9325
1792 3083 5018 6320 8146 9383
1839 3094 5022 6445 8195 9393

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 321694
2nd Prize Rs.7000/- 89707
3rd Prize Rs.3500/-
05395 13574 19771 43475 43802
49912 77221 78394 84919 95505
4th Prize Rs.200/-
0743 1150 1760 5703 6183 8262 8319
9005 9372 9491
5th Prize Rs.100/-
0118 0449 0865 1246 1921 4466 5532
6584 9014 9111
6th Prize Rs.50/-
0001 1376 2880 4749 5639 7645 9109
0020 1538 2925 4835 5753 7713 9406
0214 1551 3044 4854 5931 7786 9412
0376 1570 3253 4909 6019 7890 9657
0470 1661 3254 4956 6155 8429 9688
0696 1733 3383 4977 6365 8451 9739
0767 1801 3655 5037 6682 8579 9747
0781 1807 3787 5110 6801 8652 9856
0856 1937 3870 5154 6875 8661 9860
0879 1938 3903 5177 6936 8778 9898
0974 2150 3984 5258 7002 8825
1186 2432 4130 5259 7190 8829
1219 2439 4382 5330 7302 8904
1242 2595 4636 5350 7332 9026
1320 2722 4699 5391 7417 9031

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 947943
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
03711 07829 15402 27526 27790
36037 39674 49593 82068 97008
4th Prize Rs.200/-
1179 1297 2917 3453 5569 6104 6340
6689 8333 8637
5th Prize Rs.100/-
0131 1964 2051 3641 4614 5583 6021
9049 9515 9888
6th Prize Rs.50/-
0042 1862 3214 4769 6437 7831 9189
0210 1999 3281 4807 6542 8018 9258
0262 2029 3380 4828 6584 8158 9270
0296 2125 3482 4849 6964 8251 9358
0366 2203 3591 4892 6986 8267 9468
0531 2301 3607 5060 7089 8492 9563
0674 2478 3642 5190 7174 8547 9568
0802 2639 3655 5219 7251 8699 9929
0832 2700 3715 5280 7284 8706 9947
1361 2757 3732 5382 7291 8831 9949
1471 2766 4053 5811 7304 8848
1585 2968 4196 5825 7338 8851
1746 3008 4208 5861 7341 9074
1782 3066 4764 5913 7485 9080
1820 3212 4766 6348 7504 9092

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 657120
2nd Prize Rs.7000/- 07588
3rd Prize Rs.3500/-
03751 05136 12474 49962 61017
61040 67432 68587 73090 80612
4th Prize Rs.200/-
0484 0806 3634 3871 4635 6130 7429
7880 7970 9367
5th Prize Rs.100/-
0710 1042 2444 2463 3165 3400 4262
5235 7320 8288
6th Prize Rs.50/-
0044 1991 3310 4708 6382 8341 9274
0192 2314 3639 4944 6448 8358 9332
0453 2349 3646 5344 6616 8441 9409
0481 2364 3702 5382 6909 8606 9441
0492 2431 3750 5389 7267 8664 9494
0560 2516 3790 5419 7319 8797 9591
0679 2585 3898 5433 7338 8830 9638
0816 2599 4086 5490 7370 8865 9808
0830 2671 4141 5564 7375 8957 9863
0978 2899 4415 5651 7498 8991 9983
1354 2916 4426 5906 7860 9026
1376 2935 4640 5949 7965 9027
1383 3013 4651 6093 8076 9117
1466 3026 4667 6145 8251 9135
1695 3175 4674 6202 8303 9220

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 739543
2nd Prize Rs.7000/- 26901
3rd Prize Rs.3500/-
05894 07137 12424 45277 72876
78951 83294 83437 86597 94646
4th Prize Rs.200/-
2138 3286 3937 4623 4749 5029 6148
7024 8193 8664
5th Prize Rs.100/-
2564 4277 5183 5633 7286 7492 7615
8483 8906 9195
6th Prize Rs.50/-
0202 2239 4284 5049 6679 7444 9412
0256 2544 4288 5162 6705 7485 9415
0309 2746 4396 5232 6746 7490 9436
0332 2755 4450 5287 6747 7675 9605
0411 3200 4470 5333 6788 7956 9689
0768 3214 4492 5544 6847 7999 9705
0798 3230 4501 5552 6866 8003 9749
0904 3237 4595 5591 6996 8130 9860
0919 3255 4706 5780 7072 8211 9882
0982 3531 4776 6111 7089 8250 9998
1287 3576 4785 6390 7109 8439
1362 3732 4828 6551 7118 8654
1444 3745 4859 6600 7370 8809
1646 4108 4948 6617 7417 9108
1920 4267 5021 6651 7439 9217

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 245211
2nd Prize Rs.7000/- 36713
3rd Prize Rs.3500/-
02221 05622 08966 37299 37481
43307 46772 47434 63192 66360
4th Prize Rs.200/-
1411 1770 2151 3779 3968 6790 7402
7705 8138 9991
5th Prize Rs.100/-
0021 3417 3691 4793 5176 5178 6059
6121 6565 6642
6th Prize Rs.50/-
0062 1654 3024 4594 6204 7415 9136
0118 1660 3043 4598 6272 7443 9265
0188 1669 3431 4975 6451 7794 9275
0286 1881 3450 5224 6544 7806 9372
0332 2003 3485 5545 6555 7876 9506
0347 2027 3487 5575 6563 7965 9581
0414 2050 3496 5579 6746 8128 9785
0457 2235 3592 5588 6825 8167 9868
0542 2363 3743 5604 6827 8251 9902
0686 2580 3833 5686 6848 8341 9936
0736 2608 3884 5851 6851 8405
0798 2625 3978 5866 7315 8495
0816 2732 4136 5873 7350 8590
1143 2738 4282 5897 7358 8817
1237 2881 4430 6067 7368 9005

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 913830
2nd Prize Rs.7000/- 24837
3rd Prize Rs.3500/-
24292 35820 46422 57496 68549
79289 81295 81485 92104 92601
4th Prize Rs.200/-
1659 2630 2857 4975 5221 5345 6763
6783 8064 9796
5th Prize Rs.100/-
0646 2967 4424 4480 6211 6607 8289
9493 9664 9809
6th Prize Rs.50/-
0444 1661 3394 4899 5825 7842 9331
0538 2019 3401 4976 5858 7879 9381
0640 2061 3488 4980 6220 8059 9512
0648 2149 3776 5064 6574 8076 9514
0660 2226 3786 5066 6707 8116 9591
0761 2246 3957 5111 6744 8173 9614
0825 2370 4108 5122 7005 8178 9669
0872 2747 4139 5205 7099 8313 9678
0898 2769 4233 5298 7497 8571 9747
1210 2880 4237 5313 7499 8631 9749
1410 2906 4293 5394 7603 8767
1490 3012 4303 5524 7637 8944
1507 3104 4402 5570 7758 9095
1607 3248 4799 5685 7807 9153
1660 3366 4818 5703 7817 9239

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 967250
2nd Prize Rs.7000/- 91513
3rd Prize Rs.3500/-
12468 12913 23538 34897 45170
45687 56801 67691 78891 89292
4th Prize Rs.200/-
0908 2308 2365 2649 3125 5435 8208
8410 9342 9590
5th Prize Rs.100/-
2286 2299 3183 3411 4422 4752 5119
6678 8897 9360
6th Prize Rs.50/-
0208 1866 3344 5102 6408 7084 8731
0218 1927 3541 5114 6428 7136 8796
0725 1955 3846 5115 6441 7237 8890
0741 2078 3970 5193 6511 7581 8958
0771 2097 4119 5240 6621 7656 9041
0830 2249 4190 5292 6666 7793 9202
0982 2271 4191 5436 6731 8141 9224
1035 2579 4352 5499 6733 8166 9405
1081 2595 4369 5802 6736 8281 9718
1129 2672 4413 5955 6774 8331 9722
1384 2910 4461 6057 6779 8430
1399 3146 4574 6111 6792 8457
1529 3154 4611 6132 6858 8684
1640 3198 4860 6208 6863 8692
1847 3220 4868 6400 6938 8710

## 'బండారు'కు బెయిల్

జయంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా ఒకింత సంచలనం రేపిన తెదేపా నాయ కుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాణ అరెస్టు నాటకీయం కోణంలో జరిగింది. సిఎం జగన్, మంత్రి రోజాపై అభ్యంతరకర వ్యా ఖ్యలు చేశారని పోలీసులు ఆయనపైకేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. మంగళ వారం తెల్లవారుజామున అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెం నుంచి బండారును గుంటూరుకు తీసు కొచ్చారు. అప్పటి నుంచి సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్‌లోవిచారణ జరిపారు. వైద్యపరీక్షల నిమిత్తం ఆయన్ని గుంటరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించటంతో అక్కడకు వచ్చిన లాయర్లను పోలీసులు అడ్డుకోవటంతో వాగ్వాదం జరిగింది. అంతేకాదు ఒకదశలో తోపులాట చోటుచేసుకుంది. కాగా బండారుకు పరీక్షలు జరిపిన వైద్యులు ఆయనకు బిపి ఎక్కువగా ఉండటంతో బండారును ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని సూచించారు.మాజీ మంత్రి బండారు సత్యనారాయణ కుమారుడు అప్పలనాయుడు తన తండ్రిని చూడటానికి పోలీసుస్టేషన్ రాగా,అందుకు పోలీసులు అనుమతివ్వలేదు.తన తండ్రికి హైబిపి, షుగరు ఉన్నాయని మందులు ఇవ్వటానికి అనుమతించాలని కోరినా పోలీసులు ససేమిరా అన్నారు.గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు.

## మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ16కు వాయిదా

ఆదేశించాలని నారాయణ తన పిటిషన్‌లో హైకోర్టును అభ్యర్థించారు.నారాయణ మంత్రిగా చేస్తున్న సమయంలో తనకు,తన బంధువులకు ప్రయోజనం కలిగే రీతిలో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారని సీఐడీ అభియోగిస్తుంది.ఈ కేసులో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

బాబు, నల్లా కిశోర్‌కుమార్ రెడ్డిలకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలని కోరింది.ఈ అం శంపై విచారించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సమర్ధించింది.ఈ విషయంలో జోక్యం చేసుకునేది లేదని స్పష్టం చేసింది.

# ఎన్డీయేలో చేరుతానన్న కెసిఆర్

### బహిరంగసభలో ఓ 'రహస్యం' బట్టబయలు చేసిన ప్రధాని మోడీ

### మున్సిపల్ ఎన్నికల్లో మద్దతు అడిగారు.. ఇవ్వనని తెగేసి చెప్పాను..

### తర్వాత మళ్లీ ఢిల్లీ వచ్చి కలిశారు..కెటిఆర్‌ను సిఎం చేస్తానంటే వద్దన్నా..

### నిజామాబాద్‌లో మోడీ సంచలన ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** తెలంగాణలో రాజకీయ వేడి పెరిగింది. మూడు రోజుల వ్యవధిలో ప్రధాని నరేంద్రమోడీ రెండోసారి తెలంగాణలో పర్యటించారు. మంగళవారంనాడు నిజామాబాద్ ఇందూరు వేదికగా జరిగిన బిజెపి జనగర్జన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ చెప్పని ఓ రహస్యం ఇవాళ మీకు చెబుతున్నానని, ఎన్డీఏలో చేరతానని సిఎం కెసిఆర్ వెంటపడ్డారని, కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు మీకు వంద శాతం వాస్తవాన్ని చెప్పడానికే వచ్చానని ఓ సీక్రెట్‌ను బయట పెట్టారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కెసిఆర్ ఢిల్లీ వచ్చి కలిసిన విషయం తెలిపారు. కెసిఆర్ గతంలో నా దగ్గరకొచ్చి తాను చాలా చేశానని, అలిసిపోయానని, తన బాధ్యతలన్నీ మంత్రి కెటిఆర్‌కు ఇస్తానని, ఈమేరకు కెటిఆర్‌ను ఆశీర్వదించాలని కెసిఆర్ కోరిన విషయాన్ని వెల్లడించారు. దీనికి తాను స్పందిస్తూ ఇది రాజరికం కాదు. ప్రజాస్వామ్య మని కెసిఆర్‌తో చెప్పా, మీరేమైనా రాజులా,యువరాజుని సిఎం చేయడానికి అని ప్రశ్నించాని మోదీ తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైంది కాదని చెప్పానని, ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని, ఎవరు అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పానని మోదీ పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతి భాగోతాన్ని నేను చెప్పానని, అదే ఆఖరు రోజు అని, నాటి నుంచి మళ్లీ నా కళ్లలోకి కళ్లు పెట్టి చూడ్డానికి సిఎం కెసిఆర్‌కు ధైర్యం చేయలేదని పేర్కొన్నారు. కెసిఆర్ గతంలో జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత నాతో అప్యాయంగా ఉన్నాడని, డిల్లీకి వచ్చి నాపై ప్రేమ కురిపించారని ప్రధాని మోడీ తెలిపారు. నా కోసం పెద్ద పెద్ద పూలమాలు తీసుకొచ్చేవారని, కెసిఆర్ గతంలో ఎన్నడూ అంత ప్రేమ చూపలేదని, అది ఆయన వ్యక్తిత్వంలోనే లేదని పేర్కొన్నారు. నా నేతృత్వంలోనే దేశం దూసుకుపోతోందని కెసిఆర్ భజన చేశారని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ మేయర్ ఎన్నికల్లో మద్దత్వివాలని కోరారని, కానీ నేను మద్దతు ఇవ్వనని గట్టిగా చెప్పానని, ఆ రోజు బిబిజెపి 48 సీట్లు గెలిచిందని, అయినా విపక్షంలో కూర్చున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ద్రోహం చెయ్యమని కెసిఆర్‌కు స్పష్టం చేశానని, మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదని తేల్చి చెప్పామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీన్ మొత్తం మారిపోయిందని, జిహెచ్ఎంసీ తర్వాత తెలంగాణ తరఫున గట్టిగా పోరాడాలని బిజెపి నిర్ణయించిందన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది. ఎంతో మంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబం బాగుపడింది. కెసిఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కెసిఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. వీరలంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని లూటీ స్వామ్యంగా మార్చేశారని, భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాముఖ్యత ఉండాలి కానీ కుటుంబ పాలనకు ప్రాముఖ్యత ఉండకూదని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.10.45, రోహిణి సా.6.29,
వ.ఉ.10.20-11.58,
2) రా.12.21-2.02,
దు.ఉ.11.32-12.20,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ధనమును బాగా ఖర్చు చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపాలను చేపట్టకండి.

**వృషభం :** సంతానం మీ ప్రతిష్టను మరింత పెంపొందింప చేస్తారు. బంధువులతో స్నేహం చేస్తారు.

**మిథునం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు.

**సింహం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్య క్రమాలలో ఆటంకాలు తొలగిపోతాయి. మీకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**తుల :** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు :** ఆరోగ్య విషయమై శ్రద్ధను కనబరుస్తారు. దైనందిన కార్యక్రమాలలో మార్పులను చేస్తారు.

**మకరం :** రాజకీయ నాయకులతో సంబంధాలు బలపడతాయి. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**కుంభం :** రవాణా సమాచార సంబంధిత ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు.

**మీనం :** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకో గలుగుతారు. బిల్స్ అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనం సొమ్ముతో 'ఐప్యాక్' సోకులు


సర్కారు ఖజానా నుంచి నిధులు చెల్లింపుపై సిఎం నోరువిప్పాలి

నిబంధనల ప్రకారమే టెండర్లు జరిగాయా?

రూ.274 కోట్ల చెల్లింపులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా?

రామ్ఇన్ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒకటేనని ప్రభుత్వానికి తెలియదా?

వీడియో ప్రదర్శన ద్వారా టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌కుమార్ విమర్శనాస్త్రాలు



మంగళవారం టిడిపి కార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహించిన విజయ్‌కుమార్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎవరికీ తెలియకుండా, ఎంతో తెలివిగా యేడాదికి రూ.68 కోట్లచొప్పున నాలుగేళ్లలో వలంటీర్ల పేరుతో జగన్‌రెడ్డి రూ.274 కోట్ల ప్రజలసొమ్మును దారిమళ్లించారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు. సొంతపార్టీ ప్రచారం కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థకు ఆ మొత్తం నిధులను సిఎం అప్పనంగా దోచిపెట్టారని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయకార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహించారు.వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో పొలిటికల్ కన్సల్టెన్సీ అయిన ఐప్యాక్ సంస్థ సిబ్బందిని రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి సర్కార్ నియమించిందని, ఇందుకోసం మూడు షెల్ కంపెనీల్లో ప్రధానంగా వ్యవహరించిన కంపెనీకి ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందించారని అన్నారు. మరలా అవే నిధులను ఐప్యాక్ సిబ్బందికి జీతాల రూపంలో చెల్లించారని అన్నారు. మూడు షెల్ కంపెనీల్లో ముందుండి ఈ వ్యవహారం నడిపిన సంస్థ పేరు రామ్ ఇన్ఫో అన్నారు. ఆ సంస్థకు జీవో ఇచ్చి మరీ ప్రభుత్వ ఖజానా నుంచి జగన్ సర్కార్ నిధులు చెల్లించిందన్నారు. ఇలా నాలుగేళ్లలో రూ.274కోట్లు, అంటే ఏటా రూ.68 కోట్లచొప్పున చెల్లించిందన్నారు.

**ప్రభుత్వ డబ్బుతో ఐప్యాక్ సోకులు:** తెరచాటున జరిగిన ఈ వ్యవహారం మొత్తం గమనిస్తే, ప్రభుత్వ సొమ్ముతో ఐప్యాక్ సోకులు అని చెప్పొచ్చన్నారు. ఐప్యాక్ సంస్థ అనేక రాష్ట్రాల్లో రాజకీయపార్టీల కోసం డబ్బులు తీసుకుని పనిచేస్తోందన్నారు. అలాగే ఏపీలో జగన్‌రెడ్డి సొంత పార్టీ వైకాపా కోసం క్షేత్రస్థాయి నుంచే పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో జగన్‌రెడ్డి అండ్ కో అప్పనంగా ప్రజల సొమ్ముని దోచిపెట్టారని దుయ్యబట్టారు. వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాలవారీగా నియమించిన ఐప్యాక్ సిబ్బందికి ఈ విధంగా చెల్లింపులు చేశారన్నారు. ఈ నిదులుచెల్లించటం కోసం ప్రభుత్వం చెప్పిన మూడు షెల్ కంపెనీల్లో ఒక్కటే ప్రధానమైందని, రామ్ ఇన్ఫో అనే సంస్థ మొత్తం వ్యవహారాలు చక్కబెడుతుంటే,, ఉపాధి ఇన్ఫో టెక్, మాక్స్ డిటెక్టివ్ సర్వీసెస్ అనే రెండూ సంస్థలు డొల్ల కంపెనీలే అనాననరు. ఐప్యాక్ సిబ్బందికి డిటెక్టివ్ సర్వీసెస్ సంస్థ అయిన మాక్స్ సంస్థకు సంబంధమేంటని ప్రశ్నించారు.. ఐప్యాక్ సిబ్బందిని వలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన జీవోల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వ వలంటీర్లపై పెత్తనాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తున్నట్టు చెప్పారన్నారు. 2020 జూనర్ నుంచి ఇప్పటి వరకు మొత్తం ఆసంస్థ ఉద్యోగులని చెప్పబడుతున్న ఐప్యాక్ విభాగం ఉద్యోగులకు రూ.200 కోట్ల వరకు ప్రభుత్వమేచెల్లించిందన్నారు. ఈఏడాది చెల్లించాల్సింది కూడ కలిపితే మొత్తం రూ.274 కోట్లు అవు తుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థ అయిన వలంటీర్ల పర్యవేక్షణ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించటం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే అన్నారు. వాలంటీర్లపై పర్యవేక్షణకు , వారికి శిక్షణ ఇచ్చేందుకు , ప్రత్యేకంగా ఒక సంస్థను నియమిస్తున్నట్టు ఆ సంస్థ ఉద్యోగులు ఇకపై వలంటీర్లపై నిఘా ఉంచుతారని తెలియజేస్తూ 2021 జూలై 29న అజయ్‌జైన్ ఒక జీఓ ఇచ్చారన్నారు.ఆ జీవో ఇవ్వకముందే ప్రభుత్వం నోటిమాటగా రామ్ఇన్ఫో సంస్థ సేవలను వలంటీర్ల కోసం వినియోగించనున్నట్టు చెప్పిందన్నారు. తాము ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచామన్నారు. రామ్ ఇన్ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న ఐప్యాక్ సిబ్బంది సేవలను వలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం నియమిస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన జీవోలకు ముందే కొన్ని జిల్లాల్లో కలెక్టర్ల కొన్ని ఉత్తర్వులు ఇవ్వడం ఏంటన్నారు.

**రామ్ఇన్ఫో సిబ్బంది.. ఐప్యాక్ సిబ్బంది ఒక్కరే:** రామ్ఇన్ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న సిబ్బందిలో ఎక్కువ మంది ఐప్యాక్ సంస్థలో పనిచేస్తున్నట్టు విజయ్‌కుమార్ తెలిపారు. వారిలోతూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చెప్పిన దినేశ్ మోరే ఒకరని అన్నారు. వీళ్లంతా చాలా ఒక సంస్థలోఉంటూ మరోసంస్థలో పనిచేస్తున్నట్టు లింక్డ్ ఇన్ వెబ్‌సైట్ సమాచారం ద్వారా తెలిసిందన్నారు. దినేశ్ మోరే మాదిరే చైతన్య, ప్రవీణ్ లాంటి వారుకూడా ఉన్నారన్నారు. ప్రజల సొమ్ముని ఐప్యాక్ సంస్థకు దోచిపెట్టి, సదరు సంస్థ ద్వారా ఆయన,తనపార్టీ తన ప్రభుత్వం పొందిన లబ్ది ఏంటోజగన్‌రెడ్డి ప్రజలకు చెప్పాలనానరు. మూడు సంస్థలను ఎఫ్ఓఏగా చెప్పిన జగన్‌సర్కార్ వాటి సేవల వినియోగం కోసం నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచిందా? అని ప్రశ్నించారు. టెండర్లు పిలిస్తే ఎల్1, ఎల్2,ఎల్3 ఎవరు అని నిలదీశారు. రూ.274 కోట్లచెల్లింపులకు అసెంబ్లీ, కేబినేట్ అనుమతి ఉందా? అని ప్రశ్నించారు.రామ్ఇన్ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒక్కటేనని ప్రభుత్వానికి తెలియదా?అని అన్నారు. ప్రభుత్వం జీఓ ఇవ్వకుండానే జిల్లా యంత్రాంగం రామ్ఇన్ఫో సిబ్బందికి ప్రభుత్వాధికారులు సహకరించాలని ఎలా ఆదేశాలిచ్చిందని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులు రామ్ఇన్ఫో సంస్థ సిబ్బందికి ఎలాంటి సమాచారం అందించారు? ఆ సమాచారం ఎటుపోతుంది? ఎవరి చేతుల్లోకి వెళ్లింది? ఆ సమాచారం మొత్తం ప్రైవేటుసర్వర్లలో ఉందా? లేక ప్రభుత్వ సర్వర్లలో ఉందా? ఈ ప్రశ్నలన్నింటిపై సిఎం తక్షణమే నోరువిప్పాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అన్నారు. ఇపుడు ప్రజలకు చెప్పింది ప్రజల సొమ్ముతో ఐప్యాక్ సంస్థ చేసిన షోకుల గురించేనని,త్వరలో చెప్పబోయేది డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు,.వైకాపా సోషల్ మీడియా షోకుల వ్యవహారం ఉంటుందని విజయ్‌కుమార్ తెలిపారు.

## మాచర్ల టిడిపి నేత బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు దుర్మార్గం

గొట్టిపాళ్ల ఘటన తరుణంలో తిరుపతిలో ఉంటే కేసు ఎలా పెడతారు

టిడిపి నేతలపై కక్షసాధింపులే లక్ష్యంగా పాలన

ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నిలదీత

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై వైకాపా కార్యకర్తలు దాడి ఘటనకు సంబంధించి టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కింద అక్రమ కేసు నమోదు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్టిపాళ్ల సంఘటన సమయంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తిరుపతిలో ఉంటే ఆయనపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంస, అరాచక పాలనకు అక్రమ కేసు నమోదే నిదర్శనమన్నారు. స్థానిక వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పోలీసులు ఈ అక్రమ కేసు నమోదుచేశారన్నారు. సెక్షన్ 307 కింద నమోదు చేసిన ఈ కేసులో బ్రహ్మారెడ్డి పేరు చేర్చటం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. వైకాపా నాయకులపై నామమాత్రపు కేసులు పెట్టి బాధితులైన టిడిపి నేతలు,కార్యకర్తలపై హత్యాయత్నం కిందకేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో టిడిపినేతల పట్ల కక్షసాధింపులే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పోలీసులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, బ్రహ్మారెడ్డి, ఇతర టిడిపి కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన హత్యాయత్నం కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని,లేనిపక్షంలో ప్రజాపోరాటంతప్పదని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి ఆనంద్‌బాబు హౌస్ అరెస్టు

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబును మంగళవారం గుంటూరులో హౌస్ అరెస్టు చేశారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆనంద్‌బాబు ఇంటి వద్ద పోలీసులు పహారా కాచారు. టిడిపి నేతలుఎవ్వరూ గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్దకురాకుండా ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు టిడిపి నేతలు కనపర్తి శ్రీనివాసరావు, వేమలపల్లి బుజ్జిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి బండారును కలవటానికి వీరు స్టేషన్‌కు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లోకి ఎవ్వరినీ రాకుండా పోలీసులు ఆంక్షలు విధించారు.

## వ్యవస్థలను మేనేజ్ చేస్తే చంద్రబాబు జైల్లో ఎందుకు?

రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారునాయక్


ఎం. ధారునాయక్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీపై జగన్‌రెడ్డి, ఆయన పేటిఎం బ్యాచ్ విషంకక్కుతూ పచ్చిఅబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, నిన్న మొన్నటి వరకు చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్‌చేశారని దుష్ప్రచారం చేశారని ఎపి టిడిపి ఎస్టీవిభాగం అధ్యక్షుడు ఎం.ధారునాయక్ విమర్శించారు. పాలన చేతగాక జగన్‌రెడ్డి తీసుకున్న తప్పుడు నిర్ణయాలపై కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశార న్నారు. మా నేత వ్యవస్థలను మేనేజ్ చేస్తే స్కిల్ కేసులో నేటికీ రిమాండ్ విధించి 25 రోజులైనా ఎందుకు జైల్లోనే ఉన్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం, సిఐడి స్కిల్‌కేసు క్వాష్ కాకూడదనే దురుద్దేశ్యయంతో అబద్ధాలతో కోర్టులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. మా అధినేతను 25 రోజులుగా అన్యాయంగా,అక్రమంగా జైలులో పెట్టటాన్ని సైతం జగన్‌రెడ్డి కోర్టును, న్యాయ వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారని అనుకోవాలా?అనిఅన్నారు. స్కిల్ డెవల ప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా,సిఐడి అధికారులు ఈ కేసును ఏదో ఒకరకంగా లాగి చంద్రబాబును ఎక్కువరోజులు జైల్లోనే ఉంచాలని దుర్మారపు ఆలోచన చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉన్న పార్టీ టిడిపి అనిఅన్నారు. జగన్‌రెడ్డి ఆడమన్నట్టు ఆడుతున్న అధికారులు రేపు చట్టంముందు దోషులుగానిలబడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



## బాబుతో మేము...తిరుపతిలో న్యాయవాదుల రిలేదీక్షలు

**తిరుపతి, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, వైసిపి కుట్ర,కక్షతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపడం దారుణమని నిరసిస్తూ తిరుపతిలో న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. టిడిపికి చెందిన న్యాయవాదులు చేపట్టిన రిలేనిరాహారదీక్షకు టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని న్యాయావాదులు తెలిపారు. జగన్ సర్కారు తీరు మార్చుకోవాలని, తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూడటం మంచిదికాదన్నారు.



## నరసాపురంలో దున్నపోతును ఊరేగించి నిరసన

**నరసాపురం అక్టోబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వాన్ని దున్నపోతుతో పోలుస్తూ ఈ ప్రభుత్వం దున్నపోతు మాదిరిగా పాలనవున్నదని ప్లకార్డులు తగిలించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహనరావునాయుడు, వాతాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, రేవు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. 23వ రోజు నిరవధిక రిలే నిరాహారదీక్ష సందర్భంగా పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి విరమింప చేసారు.

## పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వధ్యేయం

**నరసాపురం రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త :** నరసాపురం రూరల్ మండలం, నవరసపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సరైన వైద్యం అందించేందుకు మరిన్ని సదుపాయాలతో ఆరోగ్య పథకాన్ని విస్తృత పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళి, తిరుమాని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



## రైతునేస్తం పురస్కారానికి బంగారు ఝాన్సీ ఎంపిక

విజయవాడలో ప్రదానం చేయనున్న పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశాఖపట్నం- ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐ.వి.సుబ్బారావు రైతునేస్తం పురస్కారానికి యువకర్షక నేస్తం ఝాన్సీ బంగారు ఎంపికయ్యారు. రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరావు ఈ విషయాన్ని ప్రకటించారు. అక్టోబర్ 14వ తేదీన స్వర్ణభారత్ ట్రస్ట్, ఆత్కూరు, గన్నవరం, కృష్ణాజిల్లాలో ఈ పురస్కారాన్ని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు చేతుల మీదుగా బంగారు ఝాన్సీ రాణి అందుకోనున్నారు. రైతు విభాగంలో 15మంది, శాస్త్రవేత్తల విభాగంలో 14 మంది విస్తరణ విభాగంలో 15 మందిని పురస్కార గ్రహీతలుగా రైతునేస్తం వారు ప్రకటించారు. గత ఎనిమిదేళ్లుగా నగరానికి చెందిన పలువురు ప్రముఖులందరూ మిద్దె తోటను సందర్శించి ప్రశంసించారు. అలాగే పలు పత్రికలు, జాతీయ, అంతర్జాతీయ న్యూస్ ఛానెల్స్‌లో కథనాలు కూడా వచ్చాయి. దీంతో అనేక మంది అమె నిర్వహిస్తున్న మిద్దె తోటను సందర్శించి ప్రోత్సహిస్తున్నారు. సేంద్రియ విధానంలో పండించే కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, పువ్వులను చుట్టపక్కల వారికి అందరికీ అందించడంతో పాటు మిద్దె తోట పెంపకంపై శిక్షణ ఇస్తూ మరోవైపు పర్యావరణానికి అవసరమైన పచ్చని చెట్లు పెంచుతూ వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని అందరికి తెలియజేస్తున్నారామె. ఈ తరుణంలో బంగారు ఝాన్సీకి రైతునేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

## కొనసాగుతున్న భక్తుల రద్దీ

ఆరురోజులు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం...వరుసగా రానున్న శనివారం(పెరటాసి మూడవవారం),ఆదివారం తో భక్తుల రద్దీ తిరుమలకు పోటెత్తే అవకాశం ఉంది. ఈ కారణంగా తిరుమలకు వచ్చే సామాన్యభక్తులను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసే ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి రద్దుచేసింది. ఈనెల 6,7,8,13,14,15 తేదీలలో ఈ టోకెన్ల జారీని నిలుపుదలచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. సామాన్యభక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి.

## చంద్రబాబు ఉదయించే సూర్యుడిలా తిరిగి వస్తారు


మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



మంగళవారం విశాఖలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** జాతీయ తెలగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డులో రైల్వే న్యూకాలనీ వినాయకుని గుడి వద్ద ఆ వార్డుసీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు సెక్రటరీ ముక్కి రామకృష్ణల అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. దీనిలో భాగంగా మంగళవారం 42వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు చేసు_న్న అరెస్టులు పెడుతున్న ఇబ్బందులు ప్రజలందరికీ తెలిసినవేనని ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబునాయుడు పై జగన్ తాను అవినీతికి పాల్పడి 16నెలలు జైలు శిక్షఅనుభవించి బయటకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో దురుద్దేశంతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని తప్ప ఇందులో ఎటువంటి ఈ కేసులో స్కిల్ డెవలప్మెంట్ కేసులు ఎటువంటి విషయం లేదు అన్నారు. సూర్యుడికి అప్పుడప్పుడు మేఘాలు కప్పి కనుమరుగైనట్లు చంద్రబాబు నాయుడుకి కూడా ఈ అక్రమ కేసుల వలన ఇప్పుడు తాత్కాలికంగా ఇబ్బంది పడొచ్చు గానీ మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబునాయుడు తిరిగి వస్తారని మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు కి మద్దతుగా సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజా రమేష్, నియోజకవర్గం ఇన్చార్జ్ బాబు జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి పార్లమెంటరీ పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి దువ్వి కాశీప్రసాద్ ఎన్టీఆర్ సేవా సంఘం సభ్యులు శ్రీకృష్ణ ఎమ్ ఎల్ ఎన్ రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్టీ అదికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు బొడ్డేపల్లి లలిత, జాన్, మాజీ కార్పొరేటర్ పొలిమరశెట్టి శ్రీనివాసరవు నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు, 24వ వార్డు ఐటీడీపీ గంటా శ్రీను, 26వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 43వ వార్డు కాళ్ళ శ్రీనివాస్, 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ గౌరీ శంకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు మల్ల లక్ష్మీ, సతీష్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కల్ల పైడికొండ జోష్ యాదవ్, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీనను, సెక్రటరీ సత్యనారాయణరాజు, ఏడుకొండలు, నూకరాజు, 48వ వార్డు ప్రెసిడెంట్ గొర్లెఅప్పారావు, 42వ వార్డు కార్యకర్తలు, మహిళలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు:చెంగల్వరాయునికి సేవలు


తిరుగుడుమల్లాం సుబ్రమణ్యం స్వామి ఆలయానికి సారె అందిస్తున్న ఎఇఓ ధనపాల్

### తిరుగుడుమల్లాం స్వామికి పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి చుట్టూపక్కల ఉన్న ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు దేవస్థానం నుంచి సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టారు.ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి జిల్లా తిరుగుడుమల్లాంలో సుబ్రమణ్యం స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కళ్యాణోత్సవం' సందర్భంగా పట్టు వస్త్రాలను అలయం నుంచి బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఓ ఏ.కే ధనపాల్,ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,మునిరెడ్డి,హరిలు సారెను ఆలయం తరఫున తీసుకెళ్ళి సుబ్రమణ్యం స్వామి ఆలయ చైర్మెన్‌కు అందించారు.

**ఆధ్యాత్మిక చింతన వెల్లి విరిసిన వేళ :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మ యత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలం లో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసినో షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహిం చారు.వందలాది లీటర్లపాలు, పెరుగు,తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వసు_న్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది

## టిటిడి విద్యుత్‌బస్సు చోరీ కేసులో నిందితుడు అరెస్టు

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులను ఉచితంగా రవాణాచేసేందుకు టిటిడి విద్యుత్ ధర్మరథాలు(ఉచితబస్సు)లో పనిచేసే సిబ్బందితో నమ్మకంగా వ్యవహరిస్తూ ఉచిత బస్సులో తిరుగుతూ చివరకు ఆ విద్యుత్ ఉచిత బస్సునే నడుపుకెళ్ళిన నిందితుడిని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు వారం రోజుల వరకు మిస్టరీగా ఉన్న ఈ కేసులో నిందితుడు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందినప్రస్తుతం హైద రాబాద్‌లో ఉంటున్న నిలావర్ విష్ణు(20)ను పట్టుకు న్నారు. విద్యుత్‌బస్సును తిరుమల నుండి గతనెల 24వతేదీ వేకువజామున తిరుమల టిటిడి గ్యారేజీ వద్ద నుండి చోరీ చేసుకెళ్ళాడు. విద్యుత్ ధర్మరథం బస్సుకు జిపిఎస్ విధానం ఉండటంతోబాటు విద్యుత్ లేకపోవడంతో తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో ఆగిపోయింది. ఈ బస్సును వదలిపెట్టి నిందితుడు పరారయ్యాడు. అప్పటికే టిటిడి అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాయుడుపేట వద్ద పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు నిలావర్ విష్ణును మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల క్రైమ్ అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు. నిందితుడు చిన్న వయస్సు నుండే చిన్నచిన్న దొంగతనాలకు అలవాటు పడ్డాడని, 2015లో తల్లిని హత్యచేసి బెయిల్‌పై బయట తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చి ఉచిత బస్సులో తిరుగు తూ చివరకు విద్యుత్ ధర్మరథాన్ని చోరీచేసుకెళ్ళడంతో తిరుమల క్రైమ్ పోలీసులు, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, క్రైమ్ సిఐ అమరనాథరెడ్డి చాకచక్యంగా నింది తుడుని పట్టు కోగలిగారని అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి విమలకుమారి

వార్త

విశ్వగమనాన్ని ఎదిరించగల శక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉంది

-అరవింద

# వైద్యానికే దక్కని చికిత్స

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాట్లోకి తెస్తామని పాలకులు గత ఏడున్నర దశాబ్దాలకు పైగా చెబుతున్నా, లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పవచ్చు. ఇన్నేళ్ల తరువాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాట్లో లేవని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులు దాదాపు డెబ్బై శాతానికి పైగా మందుల కొనుగోళ్లకే ఖర్చవుతున్నాయి. మందుల్లో నాసికరం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనపు అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా మందులు నమోదై వుంటే అంతకు రెట్టింపుస్థాయిలో మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత్‌లో నకిలీ, నాసికరంమందుల వ్యాపారం యేటా పదిహేను వేల కోట్ల రూపాయలకు పైగా ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్‌లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. పాలకులు తీసుకుంటున్న చర్యలేవీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. ఈ నకిలీ వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలుకాకపోయినా ఏనాటినుంచో వున్నా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఒకసారి ముంబైలోని ఒక హాస్పిటల్‌లో 'మానిటాల్' అనే మెదడు వ్యాపుకు వాడే మందులో కల్తీజరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. అప్పుడు పెద్దఎత్తున నిరసనలు,ఆందోళనలు పెల్లుబికాయి. ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి నుండి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్యఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ లెంటిన్ తననివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలోని ప్రతిపాదనలను, సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పవచ్చు. ఈ నకిలీ మందుల వల్ల కలిగేదుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీమళ్లీ పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో రోగిఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర భారం పడుతున్నది. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం, ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. పాలకపెద్దలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య విషయంలో సవతితల్లి ప్రేమ చూపెడుతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో వున్నాయి. మాటలు ఎంత గొప్పగా చెబుతున్నా నిధులు కేటాయింపుల విషయంలో మాత్రం న్యాయం చేయలేకపోతున్నది.భారత్‌లో ఆరోగ్యసంరక్షణపై ప్రభుత్వవ్యయం స్థూల దేశీయోత్పత్తిలో(జిడిపి)కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19.1శాతం ప్రజలకు మాత్రమే ఏదో ఒక ఆరోగ్య బీమా సదుపాయం వుందని జాతీయ సర్వే కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఇప్పటికీ ఆ సర్వే చెప్పిన లెక్కల ప్రకారం ప్రజలు తమ వైద్య ఖర్చులను దాదాపు అరవై మూడు శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. అదే జపాన్‌లో 12.75 శాతం, న్యూజిలాండ్‌లో 12.91 శాతం, ఆస్ట్రేలియాలో 17.72 శాతం, అమెరికాలో అయితే కేవలం 10.1 శాతమేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లండన్‌కు చెందిన బ్లూమ్‌బర్గ్ రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సూచి 2019 ప్రకారం కొన్ని ఆగ్నేయాసియా దేశాలు భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. 169 దేశాలలో భారత్ 120వ స్థానంలో ఉండగా శ్రీలంక66, బంగ్లాదేశ్91, నేపాల్ 110స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ వ్యాధుల భారం (గ్లోబల్ డిసీజ్ బర్డన్) అధ్యయన నివేదికలో వెల్లడించిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతెందుకు, మొన్న కరోనా రక్కసి విజృంభణతరుణంలో భారత్ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా లోపభూయిష్టంగా బలహీనంగా ఉందో బయటపడింది. అవసరం మేరకు మందులు, డాక్టర్ల సంగతి అటుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం కూడా వెలుగుచూసింది.. కనీసం రోగులకు వెంటిలేటర్లు, మాస్కులు లాంటి అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు సకాలంలో వెంటిలేటర్ల సౌకర్యం లేక ప్రాణవాయువు అందకప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. అప్పుడే కాదు నేటికి కూడా దారిద్ర్యదిగువన వున్న కోట్లాది మంది బడుగువర్గాలు కుటుంబాలకు సరైన వైద్యం అందుబాట్లో లేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వచ్చీ రాని వైద్యంతో డాక్టర్లుగా చలామణి అవుతున్న కొందరు తోచిన మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్స ల్లో కొందరి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మరొక పక్క ఊహించనివిధంగా రకరకాల వ్యాధులు విజృంభిస్తు న్నాయి. ప్రస్తుత సీజన్ డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క కేన్సర్, గుండె జబ్బులు, ఉదరకోశవ్యాధు ల్లాంటివి విజృంభణ కొనసాగుతూనే ఉంది. భవిష్యత్‌లో ప్రజారోగ్యంలో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఏర్పడబోతు న్నట్లు వైద్యరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గతానుభవాలతోనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాల్సిన తరుణమిది.

> ఆత్మీయులకు దూరంగా ఉండటం మరణంకన్నా బాధాకరం.
>
> **విలియం కూపర్**



> బంగారం వల్లనే సోదరుల మధ్య అసహనం, కుటుంబాలలో వివాదాలు, స్నేహితుల మధ్య వేర్పాట్లు, దేశాల మధ్య యుద్ధాలు కలుగుతాయి.
>
> **అబ్రహాం లింకన్**



## ప్రజావాక్కు

### వికలాంగుల విన్నపం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్లను మంజూరు చేస్తుంది. అందులో 5 శాతం వికలాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి నియోజకవర్గంలో 150గృహలక్ష్మి వికలాంగుల దరఖాస్తు దారులు తప్పకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కుటుంబాలకు సదరం సర్టిఫికెట్ కలిగిన ప్రతి వికలాంగుల కుటుంబాలకు గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలించాలి. నిబంధనలు సవరించి వికలాంగులైన మహిళలతో పాటు పురుషులకు కూడా వికలాంగులకు న్యాయం చేయాలి. వికలాంగులకు సొంత ఇంటి కల నెలవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మనవి.

- డాక్టర్. ఈదునూరి వెంకటేశ్వర్లు

### మార్కెట్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గం ఎన్నికల్లో కొన్ని సంవత్సరాలుగా జాప్యం జరుగుతుంది. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. నిర్వహణ కష్టమవుతుంది. కావున వ్యవసాయ శాఖ ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీలను నియమించాలి. విద్యావంతులకు అవకాశం ఇవ్వాలి.

- రాపాక రవీందర్ జనగాం

### చిత్రపటాలు అందచేయాలి

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు, దేశ నాయకులు, గొప్ప కవులు, శాస్త్రవేత్తల చిత్రపటాలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా సరఫరా చేయాలి. పాఠశాలల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు చిత్రపటాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కొన్ని ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో చిత్రపటాలు పాఠశాలల్లో అందుబాటులో లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గాంధీజీ, అంబేద్కర్, సర్వేపల్లిరాధాకృష్ణన్, శ్రీనివాస రామానుజన్ మొదలైన వారి చిత్రపటాలను ప్రతి తరగతి గదిలో వేలాడదీయాలి. వారి ఫోటోలను విద్యార్థులు ప్రతి రోజు చూస్తూ ఉండడం ద్వారా ఎంతో స్ఫూర్తి పొందు తారు. నేడు పాఠశాలలను అన్ని సౌకర్యాలతో ఎంతో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం దేశ నాయకుల చిత్రపటాలు కూడా అందచేస్తే బాగుంటుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### గణేష మండపాలు తొలగించాలి

రాష్ట్రంలో, గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనం గురువారం పూర్తయింది. నవరాత్రులు పూజలు చేసి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయితే గణనాధుల కోసం వివిధ ఆకృతుల్లో మండపాలను రాష్ట్రంలో, జిహెచ్‌ఎంసిలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వీధి వీధికి, గల్లిగల్లికి పెట్టిన మండపాల తొలగింపు ఇంకా మొదలుపెట్టలేదు. దాంతో ఆయా వీధుల్లో స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వీధుల్లో తిరిగేకార్లు, ద్విచక్ర వాహనదారులు చుట్టూర తిరగాల్సి వస్తోంది. దాంతో దూరభారం పెరుగుతోంది. ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని వాటిని వీలైనంత త్వరలో తొలగిస్తే బాగుంటుంది. అదేవిధంగా విద్యుత్ సరఫరా తీగల తొలిగింపును చేపట్టాలి. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల సాయం తీసుకుని డిస్ కనెక్షన్ చర్యలు చేపట్టాలి.

-తలారి గణేష్ యాదాద్రి జిల్లా

### ప్రకృతిని కాపాడుకుందాం

ఇటీవల లిబియాలో వరదల కారణంగా రెండు డ్యాములు ధ్వంసం కావడంతో వేలాది మంది వరదలో కొట్టుకునిపోయారు. ఇప్పటికీ 20వేల మంది ప్రజల జాడ తెలియడం లేదు. వేకువ జామున 3గంటల సమయంలో ఇండ్లలోకి ఒక్కసారిగా వరద నీరు రావడంతో నిద్రలోనే అనేకులు కొట్టుకునిపోయారు. ఇండ్లలో వరదవల్ల బురదలు వచ్చి చేరుకుంది. దీంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం.మొరాకో దేశంలో భూకంపం వల్ల అనేకులు మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులైయ్యారు. ఇదంతా ప్రకృతిమనపై చూపిస్తున్న వికృతంగా చెప్పవచ్చు. మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అయితే స్వార్థపరులుచెట్లను నరకడం, పరిశ్రమలుపెరగడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడంవల్ల వాతావరణకాలుష్యం పెరుగుతున్నది. దీంతో పంచభూతాలు తమఅదుపుతప్పి, ప్రళయాన్ని సృష్టిస్తున్నాయి.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### ప్రజాసమస్యల్ని పట్టించుకోండి..

తెలుగురాష్ట్రాల్లో రాజకీయాలు రోజుకో కొత్తమలుపులు తిరుగుతున్నాయి. ప్రేత్యకంగా ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి అరెస్టుతో అక్కడి రాజకీయాలు మరింతగా వేడెక్కాయి. నిత్యం అధికారపార్టీలు, ప్రతిపక్ష్యాలు విమర్శలు, ప్రతివిమర్శలతోనే అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు జరిగాయి. ఇందులో ప్రజల సమస్యలకు గురించి కాకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోనే ఉన్న సమయాన్ని వృధా చేశారు.

- పప్పి, నంద్యాల

# కలవరపెడుతోన్న విద్యార్థుల ఆత్మహత్యలు!

**విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి.**

**నూతలపాటి రవికాంత్**

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎదుర్కోవడానికి వారికి సరైన మార్గదర్శకత్వం, సలహాలు కచ్చితంగా అవసరం. భారతదేశంలో 25 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్నవారు మొత్తం జనాభాలో 53.7 శాతం ఉన్నారు. అయితే ఇటీవల చాలా ఆందోళన కలిగించే విషయం దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు. ఈ ఏడాది 2023లో గడిచిన ఏడు నెలల్లో కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు 20 మంది ఆత్మహత్య చేసుకుని మరణించారని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రభుత్వం దృష్టిలో ఇంకా నమోదు కాని మరణాలు ఎన్ని ఉన్నాయో ఆందోళన కలిగిస్తోన్న విషయం. ఎన్.సి.ఆర్.బి., ఎ.డి.ఎస్.ఐ. నివేదిక ప్రకారం భారతదేశంలో 1997 నుండి 2021 వరకు సుమారు 64,114 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీళ్లందరూ 30 సంవత్సరాలలోపు వాళ్లేనని తెలియజేస్తోంది.

కేవలం 2021 సంవత్సరంలోనే దేశంలో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరం. అంటే ప్రతిరోజూ 35 మందికి పైగా మరణించారని అర్థం. ఇందులో ప్రాథమిక స్థాయి 15.8శాతం, మధ్య స్థాయి 19.1శాతం, సెకండరీ స్థాయి 24.0శాతం, హయ్యర్ సెకండరీ స్థాయి 16.2శాతం, డిప్లొమా 1.2శాతం, గ్రాడ్యుయేట్ 4.6శాతం, ప్రొఫెషనల్ 0.3శాతం, నిరక్షరాస్యులు 11.0శాతం, అక్షరాస్యత/నిరక్షరాస్యత ధృవీకరించని వాళ్లు 7.8శాతంగా వున్నారు. ఎక్కువగా మహారాష్ట్రలో(1834), మధ్యప్రదేశ్‌లో(1308), తమిళనాడులో(1246), కర్ణాటకలో(855), ఒడిశా(834) రాష్ట్రాల్లో ప్రాణ నష్టం అధికంగా వున్నది. ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు శృంగార సంబంధాలు, ప్రేమ వైఫల్యాలు, చదువుకు మధ్యలో అంతరాయం, పరీక్షల్లో ఫెయిల్ కావడం. కార్పొరేట్ చదువుఒత్తిడి, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ప్రాణ స్నేహితుల మరణం, సైబర్ బెదిరింపులు, నేరాలు, కుటుంబ సభ్యుల సరైన మద్దతు లేకపోవడం, చెడు స్నేహాలు, డ్రగ్స్, ఆల్కహాల్, ఆర్థిక సమస్యలు వంటివి అనేక కారణాలు వున్నాయి. ఈ విచారకరమైన పరిస్థితులకు దారి తీసిన ముఖ్య కారణం వీరిక సరైన సమయంలో 'కౌన్సెలింగ్', 'మార్గదర్శకత్వం' లేకపోవడమే.విద్యార్థులకు వారి దైనందిన జీవితంలో చాలా సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కోవటానికి వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చాలా అవసరం. ఎందుకంటే ఆ సమస్యలని వాళ్లు ఒంటరిగా ఎదుర్కోవడం కొన్ని సార్లు కష్టం. అందుకే సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ తప్పనిసరిగా మొదట వారి కుటుంబాల నుండి ప్రారంభమవ్వాలి. అంతేకాకుండా కుటుంబ(పిల్లల) ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషించాలి. వారిని ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించడానికి వారికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఆ కుటుంబం విద్యార్థులకు అందించాలి. కానీ ఈ ఆధునిక జీవితం(హైటెక్ టెక్నాలజీ) సృష్టించిన ఒత్తిడి కారణంగా విద్యార్థులకు వారి కుటుంబాల నుండి కౌన్సెలింగ్ పొందడం చాలా కష్టంగా ఉన్నది. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు కూడా వారి సామాజిక, కుటుంబ బంధంపై ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఒక విధంగా చూస్తే విద్యార్థుల ఆత్మహత్యలకు వాళ్ల కుటుంబమే ప్రధాన కారణమని తెలుస్తుంది. అటువంటి సందర్భాలలో మంచి స్నేహితులు, విద్యా సంస్థలు తప్పనిసరిగా ఆ ఖాళీని పూరించాలి. విద్యార్థులకు అవసరమైన మానసిక సహాయం అందించాలి. విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి. అన్నిటికన్నా కుటుంబసభ్యుల పర్యవేక్షణ అన్ని విషయాలలో శ్రద్ధ వహించాలి. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టవచ్చు. ఈ ఆత్మహత్యల నివారణకు అన్ని పాఠశాలలు/సంస్థలు వారి విద్యార్థుల మానసిక ఆరోగ్య సవాళ్ల గురించి ప్రతిరోజు వాళ్లకి ఒక పీరియడ్ 30 నిమిషాలు మానసిక ఆరోగ్య సలహాదారునితో విద్యార్థుల మానసిక క్షేమాన్ని బలపరచటానికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. 45 నిమిషాలు క్రీడలకు ప్రోత్సహించాలి. కానీ చాలా పాఠశాలల్లో/సంస్థలలో ఎలాంటి కౌన్సెలింగ్ సర్వీస్, క్రీడలకు అవకాశం లేదు. కనీసం మానసిక ఆరోగ్య నిపుణులు పని చేసే సంస్థలతోనైనా దేశంలోని ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించి, తద్వారా వారు తమ విద్యార్థులకు సలహాదారులుగా పని చేసేలా అయినా చేయాలి. ఈ విధానం ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయించవచ్చు. కానీ ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో ఉన్నారు. మరలా మానసిక ఆరోగ్య సలహాదారులుగా వ్యవహరించడం వల్ల వారికి అదనపు ఒత్తిడి చాలా ఎక్కువ కావచ్చు. కానీ ఇలాంటి ఆచరణల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని నింపవచ్చు. ఈ విచారకరమైన పరిస్థితి మారాలని, ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2003వ సంవత్సరంలో ఐ.ఎ.ఎస్.పి.(ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్) ఏర్పాటు చేసి ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న, అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆయా ప్రభుత్వాలతో, ప్రజలతో కలిసి ఆత్మహత్యల నివారణకు అవగాహన కల్పిస్తూ ఆత్మహత్యకు ప్రత్యామ్నాయం వున్నదని ఆత్మవిశ్వాసం అనే వెలుగును నింపడమే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. అంతేకాకుండా భారతప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మునుపెన్నడూ లేని విధంగా మెంటల్ హెల్త్ చట్టాన్ని 2017న పొందుపరిచి తద్వారా మానసికంగా బాధపడుతున్న వారికి మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు దోహదపడుతున్నారు. అంతేకాకుండా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా ఆందోళన,ఒత్తిడి, నిరాశ,ఆత్మహత్య ఆలోచనలు తదితర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అండగా 'కిరణ్' అనే 24/7 పని చేసే హెల్ప్ లైన్ నంబర్ 1800-599-0019ను పొందుపరిచి అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో ఆత్మనిర్భర్ అభియాన్‌కింద 'మనోదర్పణ్' ప్రారంభించారు. దీని లక్ష్యం కోవిడ్ పరిణామాల తరువాత విద్యార్థులలో, కుటుంబసభ్యులలో, ఉపాధ్యాయులలో వారి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మానసిక, సామాజిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇంతేకాకుండా నవంబరు 21, 2022న జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం (ఎస్.ఎస్.పి.ఎస్) ప్రకటించింది. ఈ పాలసీ దేశంలోనే మొట్టమొదటిసారిగా భారత ప్రజలు ఆత్మహత్య చేసుకోకుండా నిరోధించేందుకు దోహదపడుతుంది. దీనిలక్ష్యం 2020తో పోలిస్తే 2030 నాటికి ఆత్మహత్యల మరణాలను 10 శాతం తగ్గించడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల, యువత భారాన్ని తగ్గించడానికి వారి సమస్యలను వారి కుటుంబ సభ్యులు శ్రద్ధగా విని సమిష్టిగా ఆలోచించడం ద్వారా వారి ఆందోళనలను, సమస్యలను పరిష్కరించవచ్చు. ఇకపై ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి వారికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వవచ్చు. విద్యార్థులకి, ఉపాధ్యాయులు మానసిక శిక్షణ ఇవ్వడం, విద్యాసంస్థలకు కౌన్సెలర్లు లేదా సామాజిక కార్యకర్తలను నియమించడం, ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ జాతీయ పాలసీలు ఉపయోగించుకోవడం, ఆత్మహత్యలను పరిష్కరించే విస్తృత కార్యక్రమాలను రూపొందించడం వలన ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చు.

# ప్రమాదంలో పడుతున్న 'జంతుహక్కులు'

**రామ కిష్టయ్య సంగన భట్ల**

వాస్తవానికి మనిషికంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాతపుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు దినోత్సవం' ముఖ్యోద్దేశం. యేటా అక్టోబర్ 4న ఈ జంతు దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్స ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ప్రతీ యేటా అన్ని దేశాలు దీన్ని ప్రపంచ జంతు దినోత్సవంగా జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వన్యప్రాణుల జిమ్మెర్మాన్ ప్రారంభించాడు. ఆయన మొదటి ప్రపంచ జంతు దినోత్సవాన్ని 24మార్చి 1925న జర్మనీలోని బెర్లిన్‌లోని స్పోర్ట్ ప్యాలెస్‌లో నిర్వహించాడు. దీనికి 5,000మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. అనంతరం ఇది 1929లో అక్టోబరు4కు మార్చబడింది. ప్రారంభంలో అతను జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ మరియు చెకోస్లోవేకియాలో మాత్రమే పాటించారు. చివరగా, మే 1931లో ఫ్లోరెన్స్ ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ యానిమల్ ప్రొటెక్షన్ కాంగ్రెస్ సమావేశంలో, అక్టోబర్4 ప్రపంచ జంతు దినోత్సవాన్ని సార్వత్రికం చేయాలన్న ఆయన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానంగా ఆమోదించారు. హీన్రిచ్ జిమ్మెర్మాన్ చేసిన కార్యక్రమాల, ప్రచారం కారణంగా 1931, మే నెలలో ఇటలీలోని ఫ్లోరెన్స్ జరిగిన అంతర్జాతీయ జంతు రక్షణ సదస్సులో అక్టోబరు 4ను అంతర్జాతీయ జంతు దినోత్సవంగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ప్రపంచ జంతు దినోత్సవం 2003 నుండి యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నేచర్ వాచ్ ఫౌండేషన్ నేతృత్వంలోని మరియు స్పాన్సర్ చేసిన జంతు సంరక్షణ ఉద్యమాన్ని ఏకం చేసి ప్రపంచ కార్యక్రమంగా పెరుగుతోంది. జాతీయత, మతం, విశ్వాసం లేదా రాజకీయ భావజాలంతో సంబంధం లేకుండా అనేక దేశాలలో విస్తృతంగా అంగీకరించబడింది మరియు వివిధ రకాలుగా జరుపుకుంటారు. దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతో పాటుగా జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటిసారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.



నేడు ప్రపంచ జంతు దినోత్సవం

ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈచట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులుండగా, వాటిలో 2226 మనదేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతానికిపైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74పులులు మరణించినట్టులెక్కలు చెబుతున్నాయి. 2006పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటుచేశారు. మనదేశంలో పశ్చిమకనుమలు, నల్లమలకొండలు, శేషాచలంకొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి.

# వసుధైక కుటుంబం అంటే గ్లోబలైజేషనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచీకరణ అనగా ఒకే భూమి ఒకే కుటుంబము ఒకే భవిష్యత్తు విజన్‌తో జి20 వేదికగా ఉండడాన్ని మన ప్రధాని మోడీ సగర్వంగా సంతోష పడ్డారన్నారు. అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారు. సదస్సు నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపు 900కోట్లు కాగా చేసిన ఖర్చు మాత్రం నాలుగు వేల కోట్లకుపైగా ఉంది. జి20 దేశాలలో మన దేశం విద్య వైద్య ఆరోగ్యం ఉపాధి రీత్యా 18వది. వాక్ ఫ్రీ ఫౌండేషన్ ప్రకారం జి20 దేశాలలో 27 మిలియన్ల ఆధునిక పేదరికాన్ని అనుభవిం చుచుండగా, అందులో భారతీయులు 11 మిలియన్ల మంది. మన దేశంలో 530 మిలియన్ కార్మికులు ఉండగా అందులో 430 మిలియన్‌ల మంది అసంఘటిత రంగంలో వివిధ రకాల దోపిడీకి గురవుతున్నారు. విదేశాలలో వలస కార్మికులుగా మన వారు 18 మిలియన్‌ల మంది ఉన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరలు పెరుగుదల పొదుపు సగానికి పడిపోయి కొనుగోలు శక్తి తగ్గి అశేష ప్రజానీకం పేదరికంతో అల్లాడుతుంటే, పాలకులు మాత్రం బ్రిటన్‌ను మించి 5వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషపడిపోతున్నారు. బ్రిటన్ తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మన దేశం తలసరి ఆదాయం కేవలం 2500 డాలర్లు మాత్రమే. ఈ నేపథ్యాన్ని మరచి వసుధైన కుటుంబమని ప్రపంచమంతా ఒకటేనని పాలకులు ప్రపంచీకరణ వైపు పరుగులెత్తడం చూస్తుంటే ఆనాడు కాంగ్రెస్ వాళ్లు కూడా ఇదే విధంగా ఎల్‌పిజి విధానాన్ని ఇదే విధంగా 1991లో ప్రవేశపెట్టినారు. ఎల్‌పిజి అనగా లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్. 1991లో భారత్ ప్రణాళికబద్ధమైన పారిశ్రామిక విధానాన్ని వదిలిపెట్టి ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలన్నీ ఒకటేనని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒకటే కావున మన దేశానికంటూ ఒక రకమైన పారిశ్రామిక విధానం ఏంటి అని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేశారు. అదే సమయంలో అటు అమెరికాలోగానీ, ఇటు చైనాలో గానీ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని విలాసవంతమైన రాయితీలు సౌకర్యాలతో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తుండడం మన పాలకులు ఆనాడు గమనించలేకపోయారు. 1980లో ఆర్థికవ్యవస్థల రీత్యా చైనా,ఇండియా ఒకేస్థాయిలో ఉండేవి. నేడు మన దేశ ఆర్థికవ్యవస్థ కన్నా చైనా ఆర్థికవ్యవస్థ 5 రెట్లు ఎక్కువగా ఉన్నది. దీనికి కారణం వారు పారిశ్రామికీకరణను ప్రభుత్వ రంగం ద్వారా ప్రోత్సహించడం. అందుకే నేడు చైనా పపంచ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా ఉన్నది. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా 1948లో పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ పారిశ్రామికవేత్తగా, అధికారిగా నిరంతరం పారిశ్రామికవృద్ధి సాధించేందుకు ఉద్యోగ కల్పన చేసేందుకు మానవవనరులను సక్రమంగా వినియోగించుకొనుటకు మన దేశం ప్రపంచ మార్కెట్లో పెద్ద భాగస్వామిగా ఉండేందుకు పారిశ్రామికీకరణ జరగాలని 1948లో తీర్మానం ఉద్దేశం. 1951-61 మధ్యకాలంలో ఐదు ఐఐటిలను స్థాపించగా అవి వెనువెంటనే ప్రపంచస్థాయిలో ఉన్నతవిద్య ప్రమాణాలతో మేటిగా నిలిచాయి. 1961లో రెండు ఐఐఎం స్థాపించారు. 1951-61 మధ్యకాలంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి వాటి ద్వారా స్టీల్ ఫెర్టిలైజర్స్ మిషన్ టూల్స్, ఎలక్ట్రిక్ టూల్స్, డ్రగ్స్, పెట్రో కెమికల్స్ మొదలగు ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోగలిగాము. ఫలితంగా ప్రైవేట్ రంగం కూడా ఫార్మా క్రిటికల్స్ ఐటి రంగాన్ని అభివృద్ధిపరిచాయి. అలా అలా ఎదిగిన భారత్ వ్యవ సాయ రంగంలో గానీ, పారిశ్రామిక రంగంలో గానీ ఐటి రంగంలో గానీ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో తన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. 2014లో కేంద్ర ప్రభుత్వం స్వదేశీ పారిశ్రామికీకరణ జరగాలని, మాస్ ఉత్పత్తులు జరగాలని, ఉద్యోగకల్పన జరగాలని, నెలకు ఒక మిలియన్ యువతకు ఉద్యోగాలు కల్పించాలని స్వదేశంలోనే వస్తు ఉత్పత్తి జరగాలని పిలుపునివ్వడం జరిగింది. దేశం స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్యోగాలు కల్పించాలన్న జాతీయ ఆదాయాన్ని పెంచాలని దేశం పారిశ్రామికీకరణ త్వరితగతిగా జరగాలి. యువత ఎక్కువగా పారిశ్రామిక రంగంలో గానీ, సేవల రంగంలో గానీ పని చేయాలని కోరుకుంటున్నారు. అయితే మన యువతకు పరిశ్రమల సేవారంగాలతో జీవనోపాధి దొరక్క వ్యవసాయరంగంలోనే బతకవలసి వస్తున్నది దీనికి ప్రధాన కారణం. పారిశ్రామికీకరణ లేక ఉన్న పరిశ్రమలు కూడా ప్రైవేటుపరం చేయడం దేశంలో పెట్టుబడులు పెంచేందుకు ప్రభుత్వ మౌలికపరమైన రోడ్లు, రైల్వేలు, ఆయిల్ అండ్ గ్యాస్ శక్తి, టెలికం స్టేడియంలో తదితర వాటిని బాడుగకు విచ్చేయాలని ప్రభుత్వ పెద్దలు 1991 నుంచి ఆలోచిస్తున్నారు. వీటిని నిరర్థక ఆస్తులనే ముద్రవేసి ఈ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశాభివృద్ధికి తోడ్పడే అవస్థాపక సౌకర్యాలు అమ్మేయడం, లీజుకి ఇవ్వడం ప్రైవేట్ పరం చేయడం నేరం కాదా? ఇలాచేస్తే వచ్చే ఆదాయంతో ఆర్థిక వ్యవస్థను పునర్జీవనం చేయించడం అవుతుంది. అలాకాకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. నేడు మరల ప్రపంచ సంపద కేంద్రీకృతం అయ్యేవిధంగా వసుధైవ కుటుంబమని ప్రపంచీకరణని ప్రపంచ నాయకులు జి20 సదస్సులో తీర్మానాలు చేస్తున్నారు.

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఢిల్లీలోని 'న్యూస్‌క్లిక్' జర్నలిస్టుల ఇళ్లలో తనిఖీలు



## చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయని ఆరోపణలు
## సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ రాజధాని ఢిల్లీలో పలువురు జర్నలిస్టుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు తనిఖీలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా పోర్టల్ 'న్యూస్ క్లిక్'కు సంబంధించిన జర్నలిస్టులు, ఉద్యోగుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగం సోదాలు చేపట్టింది. ఏకకాలంలో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లోని 100 చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహిస్తోంది. న్యూస్‌క్లిక్ సంస్థకు చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుపుతోంది.
ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు జప్తు కాగా, ఈ తనిఖీల్లో జర్నలిస్టులు, ఉద్యోగులకు సంబంధించిన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లుసహా ఎలక్ట్రానిక్స్ సాక్ష్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అందించిన సమాచారం ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థసహా కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్‌లోని స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకవచ్చి విచారిస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ దీనికి సంబంధించి ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.
**భారీగా విదేశీ నిధులు:** ఇక న్యూస్‌క్లిక్ సంస్థ మూడేళ్ల స్వల్ప వ్యవధిలోనే రూ. 38.05 కోట్ల విదేశీ నిధులను మోసగించినట్లు ఇడి దర్యాప్తులో వెల్లడించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) ద్వారా రూ. 9.59 కోట్లు, సేవల ఎగుమతి ద్వారా రూ. 28.46 కోట్లు విదేశీ రెమిటెన్స్ వచ్చినట్లు గుర్తించినట్లు తేటతెల్లమైంది. అలా వచ్చిన నిధులను గౌతమ్ నవ్లాఖా, హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ సహా పలువురు వివాదాస్పద జర్నలిస్టులకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సొమ్మును దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు ఇడి ఆరోపించింది.
**సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు:** న్యూస్‌క్లిక్‌కు సంబంధించి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలోనూ ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. సిపిఎం ఉద్యోగి శ్రీనారాయణ్ ఇంటిపై కూడా తనిఖీలు చేపట్టింది. కాగా, నారాయణ్ కొడుకు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడు. అయితే సిపిఎం అధికార నివాసాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేరిట కేటాయించారు. తన నివాసంలో జరిగిన దాడులపై ఏచూరి స్పందించారు.
**మీడియా నోరు నొక్కేందుకే:** పోలీసులు తన నివాసానికి వచ్చారని, అక్కడ తనతోపాటు నివసిస్తున్న సహచరుడి కుమారుడు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. అతడిని విచారించేందుకు పోలీసులు వచ్చినట్లు చెప్పారు. అతని ల్యాప్‌టాప్, ఫోన్‌ను తీసుకున్నారని అయితే పోలీసులు ఏ కేసులో ఈ దర్యాప్తు చేస్తున్నారో తకు తెలియదని ఏచూరి పేర్కొన్నారు. ఒకవేళ ఇది మీడియా నోరు నొక్కేందుకు జరుగుతున్న ప్రయత్నమైతే..దీని వెనకున్న కారణాన్ని దేశమంతా తెలుసుకోవాలని ఆయన అన్నారు.
**తప్పు చేస్తే దర్యాప్తు చేస్తారు : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్:** ఢిల్లీ పోలీసుల సోదాలపైన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. దీనిని సమర్థించాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే దర్యాప్తు సంస్థలు నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం విచారించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మరోవైపు న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టులు, ఉద్యోగల నివాసాలపై దాడులు చేపట్టడంపై ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
**చైనా నుంచి నిధులు:** న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నట్లుగా ఇటీవల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఈ మీడియా సంస్థకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపింది. ఈ క్రమంలో న్యూస్‌క్లిక్ సంస్థకు చెందిన కొంతమంది ఉద్యోగులు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు అనుమానిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాల విచారణ చట్టం (ఉపా) కింద సదరు సంస్థపై ఆగస్టు 17న కేసు నమోదైంది. దీని ఆధారంగానే పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.
కాగా, చైనా అనుకూల ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి అమెరికన్ బిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి నిధులను పొందిన గ్లోబల్ నెట్‌వర్క్‌లో ఈ సంస్థ కూడా భాగమని న్యూయార్క్ టైమ్స్ గతంలో పేర్కొంది. ఈ ఆరోపణలు న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పరిశోధనలు, చర్యలకు మరింత ఊతమిచ్చాయి.


# హిందువులను విభజించేందుకే కాంగ్రెస్ కులగణన జపం

## ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు



**చత్తీస్‌గఢ్, అక్టోబరు 3:** ఎక్కువ మంది జనాభా ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలని, దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. హిందువులను విభజించడం ద్వారా దేశాన్ని ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తప్పుపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్త పలవి అందుకుందన్నారు. జనాభాల్లో ఎక్కువ శాతం ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలంటూ కాంగ్రెస్ నేతలు కొత్త ట్యూన్ అందుకున్నారు. దేశంలో పేదల జనాభానే ఎక్కువని నేను చెప్పదలచుకున్నాను. దేశంలో ఎక్కువ జనాభా ఎవరైనా ఉన్నారంటే వాళ్లు పేదలే. వాళ్ల సంక్షేమమే నా లక్ష్యం అని మోడీ అన్నారు. దేశ వనరుల్లో తొలి హక్కు మైనారిటీలకేనని, అందులో ముస్లింలకే తొలి రైట్ అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికగానే హక్కులు, వాటాలు అంటోందని ఆయన తెలిపారు. ఆ ప్రకారం మైనారిటీల హక్కులను ఊడలాక్కోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందా? జనాభా ఆధారంగానే హక్కులు నిర్ణయించాల్సి వస్తే అన్ని హక్కుల కోసం అత్యధిక జనాభా కలిగిన హిందువులు ముందుకొస్తారా? అని మోడీ ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీని కాంగ్రెస్ వ్యక్తులు నడపడంలేదని, సీనియర్ నేతలు మిన్నకుంటున్నారని, ఇదేమిటలని ప్రశ్నించడంలేదని, కనీసం మాట్లాడే ధైర్యం కూడా చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ బాట పట్టిందని విమర్శించారు.

# రామసేతు వద్ద గోడ నిర్మించాలని పిల్




**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించడంతోపాటు ఆ ప్రాంతంలో గోడ నిర్మించాలని కోరుతూ సుప్రీం కోర్టులో సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. తాజాగా దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. ఇవి కేవలం పాలనాపరమైన అంశాలని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. రామసేతు ప్రాంతంలో గోడ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ హిందూ పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు అశోక్ పాండే సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇప్పటికే బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందని గుర్తుచేసిన ఆయన ఆ పిటిషన్‌తో దీన్ని కూడా జతచేయాలని కోరారు. తాజా పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు దులియా ధర్మాసనం పరిశీలించింది. గోడ నిర్మించాలని కోర్టు ఎలా ఆదేశిస్తుంది. ఇది పాలనాపరమైన వ్యవహారం. దీన్ని మేమెందుకు చూడాలి అని పేర్కొంది. అంతేకాకుండా జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని దాఖలైన పిల్‌తో దీన్ని జతచేయాలని పిటిషనర్ కోరినప్పటికీ, అందుకు కూడా సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నమా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్‌లో ఆక్షేపించారు. గతేడాది నవంబరులో దీన్ని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ జేబీ పార్ధీవాలాల ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇక అడమ్స్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ రామసేతుకు సంబంధించి అనేక అంశాలపై చాలా కాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# షార్ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

## - ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ప్రారంభోత్సవం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) శాస్త్రవేత్తల ఆధ్వర్యాన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీహరికోటతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మొబైల్ వాహనంలో అంతరిక్ష ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలు మొదలు కానున్నాయి. గురువారం కూడా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం శ్రీహరికోటలో వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం వివిధ ప్రాంతాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా షార్‌లో ఎక్కువమంది వస్తారని అంచనా వేస్తున్నారు. అనంతరం తిరుపతి జిల్లా చింతవరంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరపనున్నారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజులు హైస్కూలులో, సూళ్లూరుపేటలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో, డిఓఎస్ కాలనీలో, వరదయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద కూడా పలు స్పేస్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 9న మళ్లీ శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష పరిశోధన ప్రదేశాలను పాఠశాల విద్యార్థులు నేరుగా చూసే సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నెల 10న షార్‌లోని ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్ ప్రయోగం విద్యార్థుల సమక్షంలో జరపనున్నారు. 500 మంది హైస్కూలు విద్యార్థులకు తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ నెల 10న ముగింపు ఉత్సవాలు, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కూడా షార్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఈ బహుమతులు అందజేస్తారు. ఈ సారి అంతరిక్షంలో భారత కీర్తిపతాకను చంద్రయాన్-3 రెపరెపలాడించిన కారణంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది.



# దేశంలో కరోనా తాజా కేసులు -42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా, 80,22, 933మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది.అందులో 68,35, 249మంది కోలుకున్నారు.72,043 మరణించారు.



సిద్దిపేట - సికిందరాబాద్ మార్గంలో మంగళవారం రైలు సర్వీసును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన దృశ్యం

# నేటి నుంచి దసరా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రానున్న దసరా, దీపావళి, ఛార్ పండుగల సీజన్‌ను పురస్కరించుకుని, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 04 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాగ్జువల్‌కు నెంబర్ 07007 తొలి సర్వీసు బయల్దేరుతుండగా, ఈ నెల 06 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి శుక్రవారం రాగ్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు నెం.07008 ఎక్స్‌ప్రెస్ బయల్దేరుతుంది. అలాగే ఈనెల 04 నుంచి, నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం ఖాజీ పేట నుంచి దాదర్‌కు బయల్దేరే నెంబర్ 07195 ఎక్స్ ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేట బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాగ్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి మంగళవారం రాగ్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాధాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం మామనాధాపురంకు బయల్దేరే నెం.07696 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీకు బయల్దేరే నెంబర్ 07637 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెం.07192 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం ఈ రోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# 14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**వాషింగ్టన్, అక్టోబరు 3:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికా నిర్మించి ఆవిష్కరణకు సిద్ధం చేశారు. ఆయన సిద్ధాంతాలు ప్రతిబింబించేలా 19 అడుగుల విగ్రహాన్ని రూపొందించారు. మేరీల్యాండ్‌లోని అకోకీక్ నగరంలో 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భాగంగా ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం అంబేద్కర్ బోధనలు, సిద్ధాంతాలను వ్యాప్తి చేసే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటుచేశారు. అంతేకాకుండా సమానత్వం, మానవ హక్కులకు చిహ్నంగా దీన్ని చూస్తున్నట్లు ఎఐసి వివరించింది. స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీగా నామకరణం చేసిన ఈ విగ్రహాన్ని అక్టోబరు 14న ఆవిష్కరించనున్నారు.
ఈ కార్యక్రమానికి అమెరికాతో పాటు ప్రపంచ ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఎఐసి తెలిపింది. ప్రముఖ విగ్రహ రూపశిల్పి రామ్ సుతార్ రూపొందించారు. గతంలో ఆయన గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహాన్ని కూడా డిజైన్ చేశారు.

# కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు

## విద్యాసంస్థలు మూసివేత, అలర్ట్ జారీ చేసిన ఐఎండి

**తిరువనంతపురం, అక్టోబరు 3:** రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను మూసివేసింది. కొట్టాయం, వైకోమ్, చంగనస్సేరి, అలప్పుజాలోని చేర్యాల, చెంగన్నూర్‌సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో వరదల కారణంగా 17 సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో సుమారు 246 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయంజిల్లాల్లో ఈ రోజు ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనావేసింది. ఈ మేరకు నాలుగుజిల్లాలకు అలర్ట్ ప్రకటించింది. తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా హై రేంజ్‌లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కోరింది.



# ప్రభుత్వం సిఐడిని బెదిరించి చంద్రబాబు అరెస్టుతో పగ, ప్రతీకారం చూపిస్తోంది

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్టు చేయించి ఆయనపై తనకున్న పగ, ప్రతీకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయను జగన్‌రెడ్డి చూపించుకున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. వైకాపా సోషల్ మీడియాలో యువతీ యువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించిన ఆడియో ఒకటి ప్రచారంలోకి వచ్చిందని అందంతా అభూత కల్పనే అని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో రామయ్యమీడియాతోఈ విషయాలను ప్రస్తావించారు.. గత 25 రోజులుగా తమ అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.. తెదేపా అధినేత తప్పుచేశారు అనటానికి ఈ ప్రభుత్వం వద్దగానీ, సిఐడి వద్దగానీ ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని, అయినా కూడా ఆయన తప్పుచేశారని ప్రజల్ని నమ్మించటానికి జగన్‌రెడ్డి అనుచులు, ముఖ్యంగా ఆయన పార్టీకి చెందిన సజ్జల భార్గవనరెడ్డి నేతృత్వంలో పనిచేసే వైకాపా సోషల్‌మీడియా ,ఐప్యాక్ సహకారంతోతప్పుడు సాక్ష్యాలు సృష్టికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సోషల్‌మీడియాలో యువతీయువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించి అందులో సదరు యువతీ, యువకుల మాట్లాడుకుంటున్నట్లు చిత్రీకరించిన వైకాపా సోషల్‌మీడియా చంద్రబాబు తప్పుచేశాడు.. అనేలా వారి సంభాషణలను తయారు చేసిందన్నారు. యువతకు చంద్రబాబు అన్యాయం చేశారన్నట్టు, వైకాపా సోషల్‌మీడియానే అభూతకల్పనలతో ఒక ఆడియోను సృష్టించి సోషల్ మీడియాలో దాన్ని నిస్సిగ్గుగా వైరల్ చేస్తున్నారని అన్నారు. అవతలివారిని ఇబ్బంది పెట్టటమే తమ లక్ష్యమన్నట్టుగా సైబర్ నేరానికి పాల్పడి, మరీ జగన్‌రెడ్డి , ఆయన పార్టీకి చెందిన సోషల్‌మీడియా ఆయన పరివారం పథకం ప్రకారం ఒక విషప్రచారాన్ని జనంలోకి చొప్పిచే యత్నం చేస్తున్నారన్నారు.. నిరుద్యోగుల్లాగా ఇద్దరిని నియమించి, వారు మాట్లాడుకున్నట్టుగా సంభాషణలను రికార్డుచేసి, చంద్రబాబు రూ.371 కోట్లు కొట్టేసినట్టు. యువతలో ఒక అభద్రతా భావం సృష్టించటం ఎంత దుర్మార్గం అని నిల దీశారు.. వైకాపా సోషల్‌మీడియా నిర్వాహకుడు భార్గవరెడ్డి పాల్పడిన ఈ చర్య రెండు పార్టీల మధ్య వైషమ్యాలు రాజేయటం కాదా? అని అనాననరు. రెండు వర్గాలు, రెండుల కులాల మధ్య విద్వేషాలు పెంచటం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పుచేసే వ్యక్తి కాదని, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేపడుతున్న సంగతి తెలిసిందే అన్నారు.



# ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

**న్యూఢిల్లీ, అక్టోబరు3:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ భూకంపం వణికించింది. మంగళవారం మధ్యాహ్నం దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ సహా పంజాబ్, యూపి, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. పొరుగున ఉన్న నేపాల్‌లో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో దాదాపు నిమిషం పాటు భూమి కంపించింది. భూ ప్రకంపనల ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల్లో నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

# భూమివైపు గంటకు 30వేల కి.మీ. వేగంతో దూసుకొస్తున్న భారీ గ్రహశకలం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతరిక్షంలో లక్ష్యం లేకుండా విశాలమైన భారీ గ్రహశకలం తిరుగుతున్నది. దీనికి స్థిరమైన మార్గం, గమ్యం లేదని, గురుత్వాకర్షణ శక్తి కారణంగా కాస్మిక్ నో మాడ్ పలుమార్లు ఇతర అంతరిక్ష వస్తువులు, గ్రహాలకు సమీపంగా వస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే అంత రిక్ష పరి శోధనా సంస్థ ఆస్ట రాయిడ్ లపై నిఘా ఉం చేందు కు ప్రో గ్రా మ్‌ను అభి వృద్ధి చేసింది. తద్వారా మనగ్రహం విపత్తు నుంచి సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. నాసా భూమికి అతి సమీపంలోకి వెళ్లే గ్రహశకలాలను జాబితా చేస్తూ ప్రత్యేక పేజీని సైతం రూపొందించింది. ఆ జాబితాలో ఆస్టరాయిడ్ 2023 ఎస్ఎన్6 భూమివైపుగా వస్తున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. విమానం పరిమాణం ఉన్న ఖగోళ రాయి ఈ నెల 4న 4.8 మిలియన్ కిలోమీటర్ల దూరంలో భూమిని దాటుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ గ్రహశకలం గంటకు 30,564 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని నాటా డేటా పేర్కొంది. అయితే ఈ గ్రహశకలం కారణంగా భూమికి ఎలాంటి ప్రమాదం లేదని సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ పేర్కొంది. ఆస్టరాయిడ్ భూమికి సమీపంలో ఉన్న అపోలో గ్రహశకలాలకు చెందింది. 1862లో అపోలో గ్రహశకలాల సమూహాన్ని జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త కార్ల్ రీన్‌ముత్ 1930లో కనుగొన్నారు. సౌరవ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రహశకలాలు తిరుగుతుంటాయి.





# సనాతన ధర్మం ఒక్కటే మతం

## మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలే.. యోగి ఆదిత్యనాథ్

**లక్నో, అక్టోబరు 3:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో సనాతన ధర్మం అంశంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో సనాతన ధర్మంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం ఒక్కటే మతమని, మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలేనని అన్నారు. గోరఖ్‌నాథ్ ఆలయంలో ఏడు రోజుల పాటు జరిగిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞానయాగం ముగింపు కార్యక్రంలో యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం ఒక్కటే మతం, మిగిలివన్నీ వర్గాలు,పూజా విధానాలు, సనాతన ధర్మం మానవత్వం అనే మతం. దానిపై దాడి చేస్తే ప్రపంచవ్యాప్తంగా మానవాళికి సంక్షోభం అని వ్యాఖ్యానించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ఆరోగ్య ఆసరాతో రోగులను ఆదుకుంటున్న జగన్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని 1.40కోట్ల కుటుంబాలకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్య సౌకర్యాలు సమకూరుస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మంగళవారం మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ గుబ్బల సత్యవేణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 900 జబ్బులకు వైద్య సౌకర్యం ఉందని, దాన్ని సీఎం జగన్ మూడు వేలకు పెంచి, అందరికీ ఆరోగ్యం చేకూరుస్తున్నారన్నారు. దేశంలోఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా పథకాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొనియాడారు. ఉద్యోగులకు డీఏ ఏ విధంగా వస్తుందో అదే విధంగా రోగులకు ఆసుపత్రిలో ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ ఆసరా ద్వారా ఆదుకుంటున్నారన్నారు. జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ఆరోగ్య పథకాలను ఆయన సవివరింగా వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఎలీజాకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, ఎమ్పీటీసీ కొయ్యా రమారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, కొయ్య లీలాధర్‌రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర కళాశాలలో నేడు గ్రాడ్యుయేషన్ డే

నరసాపురం రూరల్ ప్రభాతవార్త : సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఈ ఏడాదికి సంబంధించి గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేఎన్టీయూ వైశాన్సర్ జివిఆర్ ప్రసాదరాజు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కళాశాల చైర్మన్ కొండేటి సత్యనారాయణ శ్రీకాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొంటారు.

## వచ్చేసాయి కొత్త ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు – పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

భీమవరం ప్రభాతవార్త : భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ బెంగళూరు వారి నుండి జిల్లాకు చేరుకున్న నూతన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల టెస్టింగును జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మంగళవారం పరిశీలించారు... బెంగళూరు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి నుండి నగరంలోని ఈవీఎం గోదాముకు( నిల్వ కేంద్రానికి) చేరుకున్నాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఇంజనీర్లు బెంగళూరు నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పరీక్షించడం ( టెస్టింగు ) జరుగుతున్నది. మంగళవారం సాయంత్రం ఈ ప్రక్రియ సజావుగా జరుగుతున్నదా లేదా అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈవీఎం గోదామును తనిఖీ చేసి సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి వివరాలను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు వెంట బెల్ కంపెనీ ఇంజనీర్లు, ఈవీఎంల ప్రత్యేక అధికారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి పి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా కలెక్టరేటు ఎన్నికల విభాగం తహశీల్దారు లక్కు నరసింహారావు, సచివాలయం డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యమే జగనన్న లక్ష్యం



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం రూరల్ మండలం కొత్త నవరసపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష భాగంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ ఉదయం నుండి ఎంతమందికి పరీక్షలు చేసారు ఇంకా ఎంతమందికి చేయాలి ఆరా తీశారు సాయంత్రానికల్లా వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను నివృత్తి చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఏ ఎన్ ఎంలు ఆశా వర్కర్లు వాలంటరీలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు . ఇక్కడ నయామ్ కానీ రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తించే కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించి చికిత్స చేయడం జరుగుతుందని వాటికి ఆయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది అని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్లను పరిశీలించి ఈ పదార్థాలు తినడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి ఈ క్యాంపుల ద్వారా మహిళలకు తెలియజేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, దొంగ మురళి, సర్పంచులు తిరుమణి జ్యోతి శంకర్ ,పార్టీ నాయకులు , డాక్టర్లు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఈడూరులో జగనన్న సురక్ష కార్యక్రమం



అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇండ్లవద్దకే వచ్చి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తదనుగుణంగా శిబిరాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు .అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , జెడ్పిటిసి అడ్డాల జానకి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ఫాదర్ జోసెఫ్ ను తొలగించాలని బిషప్ హౌస్ వద్ద ఆందోళనకు దిగిన గ్రామస్తులు

### -ఉపకులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం

ప్రభాతవార్త-ఏలూరు : కులాలకు అతీతంగా వ్యవహరించాల్సిన మత బోధకులు వ్యవహరించే తీరుపై గ్రామస్తులు, చర్చి సంఘస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి సదరు ఫాదర్ ను తొలగించాలని డిమాండ్ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు ఆ గ్రామానికి చెందిన అనేకమంది ఏలూరులోని బిషప్ హౌస్ కు చేరుకొని నిరసన వ్యక్తం చేయడంతో బిషప్ హౌస్ పెద్దలు ఈ వ్యవహారంపై దృష్టి సారించి వారితో చర్చలు జరిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఉన్నాయి. ఏలూరు మేత్రాసనంకు సంబంధించి కామవరపుకోట మండలంలోని జలపవారిగూడెం విచారణ గురువుగా ఉన్న మరపట్ల జోసఫ్ మునుపెన్నడూ లేని విధంగా రెండున్నర సంవత్సరాల నుంచి రెండు కులాల మధ్య విభేదాలు, గొడవలు సృష్టిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారాన్ని ఏలూరు కతోలిక పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు దృష్టికి తీసుకు వెళ్లేందుకు మంగళవారం ఏలూరులోని విద్యానగర్ లో గల బిషప్ హౌస్ కి చేరుకున్నారు. అన్నదమ్ములుగా, ఆప్యాయంగా ఉండే రెండు కులాల మధ్య గొడవలు రేపుతూ కుల వివక్షణను ప్రేరేపిస్తున్న ఫాదర్ మరపట్ల జోసఫ్ ని వెంటనే తొలగించి మరో గురువును నియమించాలని కోరారు. తమ గూడెంలో శుభకార్యం నిమిత్తం, ఆరాధన కూడిక ఏర్పాటుకు పిలిచినప్పటికీ ఫాదర్ జోసెఫ్ రాకుండా తమను మనస్థాపానికి గురి చేశారని వారి బాధను వ్యక్తపరిచారు. ఫాదర్ జోసఫ్ వచ్చినప్పటి నుంచి మందిరంలో గొడవలతో రెండు వర్గాలుగా విడిపోవటం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఉండేందుకు జోసెఫ్ ను తొలగించి వేరొకరిని నియమించాలని కోరుతూ బిషప్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. దీంతో గ్రామస్తులు, సంఘస్తులతో చర్చలు జరిపిన బిషప్ హౌస్ పెద్దలు కొద్దిరోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో వచ్చిన వారంతా శాంతించి వెను తిరిగారు.



# పేద ప్రజల సంక్షేమం అభివృద్దే వైకాపా లక్ష్యం



పెనుమంట్ర, అక్టోబర్–03, ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, రాజంపేట శాసనసభ్యులు మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .రాష్ట్రంలో సరైన సంక్షేమ పాలనవైకాపా ప్రభుత్వం మాత్రమే అందిస్తుందని అన్నారు. ఆచంట నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆషామాషీ కాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధిని చూసి వైకాపా ప్రభుత్వాన్ని చూసి మరోసారి ఆశీర్వాదించాలని కోరారు.అంతకు ముందు ఆచంట నియోజకవర్గం లో రూ.7 కోట్ల 52 లక్షల 85 వేలు తో, అభివృద్ధి మరియు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట మండలంలోని ఆలమూరు గ్రామం లోహెల్త్ క్లినిక్ (ఎన్సిసి) ప్రారంభోత్సవం చేశారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కొయ్యేటిపాడు గ్రామం హెల్త్ క్లినిక్ సెంటర్, సిసి రోడ్స్ , రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం, సత్యవరం గ్రామం సచివాలయం ప్రారంభోత్సవం, నెగ్గిపూడి గ్రామం, రైతు భరోసా కేంద్రం, ప్రారంభోత్సవం చేశారు.

**వెలగలేరు, మార్టేరు కోడేరు రోడ్డులో గల బస్సు షెల్డర్** పాలకొల్లు రోడ్డు లో గల బస్సు షెల్డర్ ప్రారంభోత్సవం చేశారు. ఆచంట లో గ్రామ సచివాలయం, పంచాయతీ బిల్డింగ్, ఇంటిగ్రేటెడ్ ఎస్సి హాస్టల్ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. పోదూరు మండలం తూర్పు పాలెం గ్రామం లో బిసి కమ్యూనిటీ హాల్. ( జిల్లా పరిషత్ నిధులు) శంకుస్థాపన, కాంప్లెక్స్ శిలాఫలకం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ, వంకా రవీంద్రనాథ్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, ఆచంట నియోజకవర్గ పరిశీలికరాలు, రాజమండ్రి రూడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఎంపీపీ కర్రి నారాయణరెడ్డి (వాసు రెడ్డి), జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని, కర్రి వేణు బాబు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వారాహి విజయ యాత్రను విజయవంతం చేయాలి



కైకలూరు అక్టోబర్ 3 (ప్రభాతవార్త) జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 4వ విడత వారాహి విజయ యాత్ర ఈనెల 5వ తేదీన కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లిలోని వై జంక్షన్ వద్ద బహిరంగ సభ జరుగుతుందని కావున కైకలూరు నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముత్తా శశిధర్ కోరారు. మంగళవారం కైకలూరు కంఫర్ట్ హెూటల్ నందు జనసేన నేత కొల్లి వరప్రసాద్ (బాబీ) ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన ముదినేపల్లి లోని వై జంక్షన్ వద్ద సాయంత్రం 4 గంటలకు జరిగే వారాహి విజయయాత్ర కి సంబంధించి అన్ని అనుమతులు తీసుకుని ఏర్పాట్లు పరిశీలించామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కైకలూరు నియోజకవర్గం వేరు అని ఇక్కడ పాలకుల రౌడీయిజం దౌర్జన్యం గురించి ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారని, కైకలూరు నియోజకవర్గం లోని సమస్యలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడతారని వివరించారు.కావున జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొమ్మిడి నాయకర్,నల్లగోపుల చలపతి, భోయిన రాజేష్, మైగాపుల రామాంజనేయులు, తోట లక్ష్మి, సొంటి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో భారీ ప్రదర్శన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జాతిపిత రూపొందించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవవాఖలని, దీని ద్వారా వచ్చే ఏడాది జంగారెడ్డిగూడెం టౌన్ గ్రీన్ టౌన్‌గా గుర్తింపు పొందాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ఎలీజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. కమిషనర్ పి.భవానీప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఎలీజాతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, ఎంపీపీ కొదమ జ్యోతి, పలువురు కౌన్సిలర్లు, పడమటి గిరిబాబు, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త–ఏలూరు : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలు, ఉన్నతాధికారుల మెప్పు పొందాలని గ్రూప్–4 లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ హితవు పలికారు. ఏపీపీఎస్సీ 2021లో జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రెవెన్యూ శాఖలో గ్రూప్–4 జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపికయిన 48 మందిలో 45 మందికి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నియామక ఉత్తర్వులు అందించారు. ఎంపికైన వారిలో 19 మంది ఏలూరు జిల్లాకు, 20 మంది పశ్చిమ గోదావరి జిల్లాకు, మరో 9 మంది తూర్పుగోదావరి జిల్లాకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు ఆశించినంత స్థాయిలో ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించేలా ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు సర్వీస్ ప్రారంభం నుంచే ప్రజలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సానుకూల దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వ సేవలు అందేలా పనిచేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖతో అధిక శాతం మంది ప్రజలకు నిత్యం పనులు ఉంటాయని సాధ్యమైనంత వరకు మీ పరిధిలో ఉన్న అంశాలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రమాదేవి, కలెక్టరేట్ సిబ్బంది, నూతనంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.



## నేడు జంగారెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదిన ఉదయం 9 గంటలకు ఏలూరు రోడ్డులోని సెయింట్ జాన్సన్ స్కూలు ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనుందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఒకటి నుంచి ఆరు సచివాలయాల పరిధిలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరీక్షల నిమిత్తం టోకెన్లు జారీ చేయబడ్డాయని తెలిపారు. టోకెన్లు తీసుకున్న వారు, టోకెన్లు లేని వారు వైద్య పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ తెలిపారు.

# రైతు ఉద్యమానికి సంఘీభావం

నరసాపురం,అక్టోబర్ 3: ప్రభాతవార్త : నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని,పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చట్టం చేయాలని కోరుతూ లఖింపూర్ ఖేరిలో ఉద్యమం చేస్తున్న రైతన్నలపై కారు ఎక్కించి నలుగురు రైతుల మరణానికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు అసితోష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని,కేంద్ర మంత్రిని బర్త్ రఫ్ చేయాలని కోరుతూ ఈ రోజు దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ,కార్మిక సంఘాల ఆధ్వర్యాన నరసాపురం అంబేద్కర్ సెంటర్ లో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దిరాజు మాట్లాడుతూ రైతుల పట్ల,రైతు ఉద్యమాల పట్ల కేంద్రం మొండి వైఖరి అవలంభిస్తోందని అన్నారు.ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు సాగించిన చారిత్రాత్మక ఉద్యమంతో దిగి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము,రైతు సంఘం నాయకులు గుత్తుల శ్రీరామ చంద్రుడు,వెన్నా సింహాచలం,కుక్కల శ్రీరామమూర్తి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుబ్బల నాగేశ్వర రావు,పిల్లి కామేశ్వర రావు,మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం నాయకులు జల్లి రాంమోహన రావు,వాటాల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు శిబిరంలో ముస్లింలతో కలిసి నిరాహార దీక్ష చేసిన ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పాల్గొన్న ముస్లిం నాయకులు
పాలకొల్లు ప్రభాతవార్త

# చర్మవ్యాధులపై అవగాహన అవసరం



(చనుబండ)చాట్రాయి, అక్టోబర్3, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల ప్రజలు చర్మ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చర్మవ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బాల వైష్ణవి చెప్పారు. చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె విచ్చేసి మాట్లాడుతూ చాలామందికి చర్మ వ్యాధులు పట్ల అవగాహన లేదని అందువల్లే దీర్ఘవ్యాధిగా మారిపోతుందని చెప్పారు. చర్మంపై దురదలు వచ్చిన దద్దుర్లు వచ్చినా ఇతర ఇబ్బందులు ఏమైనా వచ్చినా చర్మవ్యాధి నిపుణులను కలిసి వైద్యం అందించుకోవాలని ఆమె కోరారు. అవగాహన లేకపోతే వ్యాధి తీవ్రతరమై ఇబ్బందులు పడే అవకాశం ఉందని చెప్పారు. మండలంలో ముందుగా వైద్య అధికారిని కలిసి చూపించుకుంటే ఆమె సలహా మేరకు మెరుగైన వైద్యం అందించుకోవచ్చని ఆమె వివరించారు.జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ కె.కిరణ్మయి మాట్లాడుతూ ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది వచ్చినా ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని మెరుగైన వైద్యం కోసం ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందేందుకు సిఫార్సు చేస్తారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు సకల సౌకర్యాలు ఉన్నాయని ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు తీసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల వైద్యాధికారిని విజయలక్ష్మి, ఎండిఓ మురళీమోహన్ , వైద్య సిబ్బంది జ్యోతి, దుర్గాప్రసాద్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది నూజివీడు తెదేపా ఇంచార్జ్ ముద్దరబోయిన

(జనార్ధనవరం)చాట్రాయి, అక్టోబర్3, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకోవడం వల్లే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి ప్రజల దృష్టిని మరల్చేందుకు చూస్తున్నారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం, జనార్ధనవరం గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి బాబుతో నేను కరపత్రాలతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ లక్షల కోట్ల అవినీతితో ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి వైయస్ జగన్ అవినీతి బురదలో కూరుకుపోయారని అన్నారు. ఆ బురదను అందరికీ అంటించేందుకు కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు అన్నారు.



# విద్య, వైద్యంతోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు



పెనుమంట్ర, అక్టోబర్–3, ప్రభాతవార్త: విద్యా, వైద్యంతోనే అభివృద్ధి సాధ్యమని వేలాది కోట్లు కేటాయించి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు అన్నారు. మంగళవారం ఆచంట మండలం ఆచంటలో రూ.3.00 కోట్లు వ్యయంతో నిర్మించిన సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలికల వసతి గృహ నూతన భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.15 లక్షలతో గ్రామపంచాయతీ భవనములను రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ, వంకా రవీంద్రనాథ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు మేకా శేషుబాబు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ లతో కలసి శాసనసభ్యులు చెరుకువాడ. శ్రీ రంగనాథ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు మాట్లాడుతూ విప్లవాత్మకమైన మార్పులకు దేశానికి రాష్ట్రం దిక్సూచిలా నిలుస్తున్నదని, ఈ నియోజక వర్గంలో ఒక రోజులో రూ.7 కోట్ల 53 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకొనుట ముఖ్యమంత్రి ఘనత అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని భారతదేశంలోనే మొట్టమొదటిగా అమలు చేస్తున్న రాష్ట్రం మనదే అన్నారు. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను నేర్పించాలని, 75 శాతం హాజరు పాతిపదికన అమ్మఒడి పథకాన్ని అమలు చేసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలు, కళాశాలలు అభివృద్ధి చేయడానికి మనబడి నాడు–నేడు గొప్ప పథకం అన్నారు. కరోనా కష్టకాలాన్ని దేశంలోనే అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొన్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ వారి పరిధిలోని కుటుంబాల నిరంతర పర్యవేక్షణలో కరోనాన్ని జయించగలిగామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో కూడా ఏపీని గురించి ప్రస్తావించడం జరిగిందని శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని, విద్యా వైద్యానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణ, వంకా రవీంద్రనాథ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు మేకా శేషుబాబు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి గంటా పద్మశ్రీ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, రాజమండ్రి రూడా చైర్ పర్సన్ శ్రీమతి మేడపాటి షర్మిల రెడ్డి, పాలకొల్లు నియోజక వర్గ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాల రావు ( గోపి ), జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, తహాశీల్దారు యస్ వి సుబ్రమణ్యం, యంపిడివో పి నరసింహా ప్రసాదు, ఆచంట ఐటిఐ కాలేజి ప్రిన్సిపాల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు, ఏయంసి చైర్మన్ చిల్లే లావణ్య, గ్రామ సర్పంచ్ కోట సరోజిని, ఆచంట మండల సర్పంచుల ఛాంబర్స్ అధ్యక్షులు సుంకర సీతారామ్, మండల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచంటలో రూ 3.50 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు

ఆచంట: ప్రభాతవార్త : విద్యా , వైద్యంతోనే అభివృద్ధి సాధ్యమని వేలాది కోట్లు కేటాయించి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ రంగనాథ రాజు అన్నారు... మంగళవారం ఆచంట మండలం ఆచంటలో రూ.3 కోట్లు వ్యయంతో నిర్మించిన సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత బాలికల వసతి గృహ నూతన భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.15 లక్షలతో గ్రామపంచాయతీ భవనములను రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ, వంకా రవీంద్రనాథ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు మేకా శేషుబాబు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ లతో కలసి శాసనసభ్యులు చెరుకువాడ. శ్రీ రంగనాథ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు మాట్లాడుతూ విప్లవాత్మకమైన మార్పులకు దేశానికి రాష్ట్రం దిక్సూచిలా నిలుస్తున్నదని, ఈ నియోజక వర్గంలో ఒక రోజులో రూ.7 కోట్ల 53 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకొనుట ముఖ్యమంత్రి ఘనత అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని భారతదేశంలోనే మొట్టమొదటిగా అమలు చేస్తున్న రాష్ట్రం మనదే అన్నారు. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను నేర్పించాలని, 75 శాతం హాజరు పాతిపదికన అమ్మఒడి పథకాన్ని అమలు చేసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలు, కళాశాలలు అభివృద్ధి చేయడానికి మనబడి నాడు–నేడు గొప్ప పథకం అన్నారు. కరోనా కష్టకాలాన్ని దేశంలోనే అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొన్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ వారి పరిధిలోని కుటుంబాల నిరంతర పర్యవేక్షణలో కరోనాన్ని జయించగలిగామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో కూడా ఏపీని గురించి ప్రస్తావించడం జరిగిందని శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని, విద్యా వైద్యానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సచివాలయం, గ్రామ వాలంటీర్లు వ్యవస్థ తీసుకువచ్చి వినూత్న పాలనకు శ్రీకారం చుట్టి ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలను అందజేయడం జరుగుతుందన్నారు. పార్టీ, కులం, మతం, వర్గం భేదం లేదని, అర్హులు అయితే చాలని ప్రభుత్వ ఫలాలు ఇంటికే చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణ, వంకా రవీంద్రనాథ్, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు మేకా శేషుబాబు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి గంటా పద్మశ్రీ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, రాజమండ్రి రూడా చైర్ పర్సన్ శ్రీమతి మేడపాటి షర్మిల రెడ్డి, పాలకొల్లు నియోజక వర్గ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాల రావు ( గోపి ), జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, తహాశీల్దారు యస్ వి సుబ్రమణ్యం, యంపిడివో పి నరసింహా ప్రసాదు, ఆచంట ఐటిఐ కాలేజి ప్రిన్సిపాల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు, ఏయంసి చైర్మన్ చిల్లే లావణ్య, గ్రామ సర్పంచ్ కోట సరోజిని, ఆచంట మండల సర్పంచుల ఛాంబర్స్ అధ్యక్షులు సుంకర సీతారామ్, మండల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామాల నాయకులు, తదితరులు

# 5వ తేదీ లోగా ఈక్రాప్ చేయించుకోండి



చాట్రాయి, అక్టోబర్3, ప్రభాతవార్త : ఈనెల 5వ తేదీలోగా ప్రతి రైతు తమ పంటను ఈక్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. మండలంలో పలు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన ఆయన ఏ గ్రామంలో ఎంతమంది ఈ క్రాప్ చేయించుకోలేదో వివరాలను అడిగి తెలుసుకున్నారు. చాట్రాయి మండలంలో 11,500 ఎకరాలు వరి పంట సాగులో ఉందని అందరూ రైతులు ఈ క్రాప్ చేయించుకుంటే రైతులకు మేలు జరుగుతుందని అని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సమయంలో ఈ క్రాప్ చేయించుకుని రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆయన చెప్పారు. రైతులు ఏ పంట వేసినా రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోకపోవడం వల్ల విపత్కర పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయిన ప్రభుత్వం అందించిన నష్టపరిహారం కూడా కోల్పోయే అవకాశం ఉందని ఆయన వివరించారు.

# పేదలందరికి వైద్య సేవలు అందాలి



చాట్రాయి,అక్టోబర్3, ప్రభాతవార్త : పేదలందరికి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని చనుబండ 1 సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్యం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. పేదలందరకూ వైద్య సేవలు అందాలని ఏ గ్రామంలో ఎవరు ఎటువంటి జబ్బులతో ఇబ్బంది పడుతున్నారు అని ముందుగానే వాలంటీర్ల ద్వారా తెలుసుకొని వారికి మెరుగైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్టు ఆయన వివరించారు. నిరుపేదలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి ఆరోగ్యాన్ని పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, ఎండిఓ మురళీమోహన్, ఎమ్మార్వో విశ్వనాధరావు, వైద్యాధికారి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్వాయిగూడెంలో కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని గుర్వాయిగూడెంలో మండల టీడీపీ కార్యాలయం వద్ద 21వ రోజు మంగళవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పాతూరి అంబేడ్కర్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, ఉండవల్లి చంద్రరావు, ఎలికే ప్రసాద్, ఆలపాటి రాము తదితరులు శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవారావు, మండల తెలుగు యువత గోలి అనిల్ శిబిరాన్ని నిర్వహించారు.

# జంగారెడ్డిగూడెంలో రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారద ఈక్షలు మంగళవారం 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరం పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది. దీక్షల్లో పలువురు మహిళలు పాల్గొన్నారు. దీక్షల్లో కూర్చొన్న వారికి టీడీపీ నాయకులు పరిమి సత్తిపండు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, పాతూరి అంబేడ్కర్, షేక్ యాకూబ్ తదితరులు పూలమాలలు వేశారు. శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, పెనుమర్తి రామ్‌కుమార్, మిడతా పెంటయ్య, మన్యం దుర్గారావు, చిత్తపురి దుర్గేష్ తదితరులు ఉన్నారు. పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సందర్శించారు.

# మానవత ఆర్థిక సాయం అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గరుడ పక్షి నగర్‌లోని రొయ్యల రమాదేవి అనే కేన్సర్ రోగికి వైద్యం నిమిత్తం రూ.6వేలను సోమవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు దల్లి కేదారేశ్వరరెడ్డి, కార్యదర్శి గద్దె సత్యనారాయణ, కోశాధికారి మాధవరావు, మానవత రక్తనిధి చైర్మన్ రమణమూర్తి, మానవత జిల్లా కన్వీనర్ సుందరి, కార్యవర్గ సభ్యులు ఎల్.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పితాని



పెనుమంట్ర, అక్టోబర్–03, ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 21వ రోజు రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ దేవాంగ బిసి సాధికారిక సమితి కన్వీనర్ రొబ్బి భాస్కరరావు, రాష్ట్ర అధ్యక్షులు బైరెత్తి వెంకటకృష్ణ శివన్నారాయణ, కరికాల భక్తులు, కైకాల, కైకోలన్, శింగండం, తదితరులు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి మంగళవారం కావడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, మొక్కుబడులు తీర్చుకున్నారు .మధ్యాహ్నం 1 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 19వేల 334 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. సుమారు 800 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు ఆలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు తగిన ఏర్పాట్లు చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యం బొల్లిన నిర్మలా కిషోర్



జీలుగుమిల్లి, అక్టోబర్–03, ప్రభాతావార్త: భారతీయ జనతా పార్టీతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు బొల్లిన నిర్మలా కిషోర్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చాట్రాతి ప్రసాద్ జీలుగుమిల్లిలో తెలిపారు. సోమవారం బుట్టాయిగూడెం మండలం మెట్టగూడెం గ్రామంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జరిగిన ఇరువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని .దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు పార్టీలోని ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలి అన్నారు. భారతీయ జనతా పార్టీ. దేశం హితం కోసం నిరంతరం కృషి చేస్తుందనే విషయం గమనించాలి అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే బిజెపి ముఖ్య లక్ష్యం అని అన్నారు. మోడీ ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంకా కాంచనమాల, కట్టా సత్యనారాయణ, కొండేపాటి రామకృష్ణ, దొమ్మేటి జనార్ధన్, మొడియం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే మార్గం

### జెడ్పి చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్



పెనుమంట్ర, అక్టోబర్–03, ప్రభాతవార్త: పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే మార్గం అని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. మండలంలోని ఆలమూరు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఆమె జగనన్న విద్యా కానుక కిట్లు అందరికీ అందాయ లేదా, ప్రతి గురువారం ఐరన్ టాబ్లెట్లు అందుతున్నాయా? అని పిల్లలని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రముగా ఉన్నవి లేనిది పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరములో పదవ తరగతి విద్యార్థులు మన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అందజేసిన పథకముల తోడ్పాటుతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అయిన మీరు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలి అని ఆకాంక్షించారు. పేదరికాన్ని జయించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గం అని పేద విద్యార్థుల అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వము చేయనంత కృషి ఈ ప్రభుత్వము చేస్తోంది అని దానికి ప్రతిగా ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నతి స్థాయికి రావడమే ముఖ్య మంత్రికి మీరు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ అని ఆమె విద్యార్థులతో అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమమునకు జిల్లా ఏలూరు బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని తొలగించండి .

అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ) లఖింపూర్ కేరిలో రైతులు, విలేకరి మరణాలకు కారణమైన అజయ్ కుమార్ మిశ్రా ని కేంద్ర మంత్రి వర్గం నుండి వెంటనే తొలగించాలని సిఐ టి యు జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్,ఏ ఐ టి యూ సి జిల్లా నాయకులు బొద్దాని నాగరాజు, ఐ ఎన్ టి యు సి నాయకులు డి. రామకృష్ణ, టి ఎన్ టి యు సి %ఝుఝ% నాయకులు తాతపూడి మారుతి రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బళ్ళ చిన వీర భద్రం డిమాండ్ చేశారు. రైతు, కార్మిక సంఘాలు దేశ వ్యాపిత పిలుపులో భాగంగా నరేంద్ర సెంటర్ లో నల్ల జెండాలు, నల్ల రిబ్బన్స్ తో నిరసన ధర్నా జరిపారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు వ్యతిరేకం జరిగిన పోరాటం లో ఎంతో మంది బలి అయ్యారని అన్నారు. రైతులు పై అన్యాయం గా పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని ఇచ్చిన మాట అమలు కాలేదని పేర్కొన్నారు. అజయ్ కుమార్ మిశ్రా ని వెంటనే మంత్రి మండలి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. స్వామినాధన్ కమిషన్ సిపార్సులు అమలు చేయాలని అన్నారు. యావత్ దేశాన్ని కార్పొరేట్లకు అప్పగించే మోడీ విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గార రంగారావు, అడ్డగర్ల అజయ కుమారి, గుబ్బల గోపి, పుట్ట అమ్మిరాజు,తమ రాపు పల్లపరావు ,మల్లిన రాధ కృష్ణ, కే. సత్తి బాబు,కొమ్మారెడ్డి ప్రభాకర రావు, యమ్. గోవింద రాజు, శివ, రామకృష్ణ, యన్. ఆదినారాయణ బాబు, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇక్బాల్ కు గౌరవ డాక్టరేట్



కైకలూరు అక్టోబర్ 3 (ప్రభాతవార్త) : ప్రముఖ పాత్రికేయుడు, సేవా సంఘం ప్రతినిధి మహమ్మద్ ఇక్బాల్ కు గౌరవ డాక్టర్ లభించింది.గత 25 సంవత్సరాలుగా పాత్రికేయుడుగా, సేవా సంస్థ ప్రతినిధిగా పలు కార్యక్రమాలు చేస్తూ ఉండడంతో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. సమాజసేవలో పేదల అభ్యున్నతికి తన వంతు కృషికి గాను ఇది అందుకున్నట్లు ఆయన తెలిపారు. తన సేవా సంస్థ ద్వారా పేదలను పలు విధాలుగా ఆదుకుని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు.దీంతో ప్రముఖ సంస్థ నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవటం తనకు గర్వంగా ఉందని,సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు వెళ్తానని చెప్పారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గురజాడ ఉదయ్ శంకర్,తెలగం శెట్టి శ్రీనివాసరావు, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి,గొర్తి ప్రభాకర్ దీక్షితులు, మాడెం వీర వెంకట సత్యనారాయణ, పవన్ కాంత్,మేడిశెట్టి పాములు,శంకర్ శాస్త్రి,తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేసి సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు సాగాలని అభినందించారు.

## శ్రీనిధి, ఉన్నతి 100 శాతం సకాలంలో రికవరీ చేయించండి. జిల్లా డిపిఎం భూషణం



.అక్టోబర్ 3( ప్రభాతవార్త) ముదినేపల్లి.: మండలంలోని మహిళా సమైక్య మండలి కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గ నాలుగు మండలాల ఏపీఎంలు సీసీలతో క్లస్టర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా శ్రీనిధి ఉన్నతి డిపిఎం భూషణం విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు స్వయం ఉపాధి తో అభివృద్ధి పదంలో ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని డ్వాక్రా సంఘాల ద్వారా శ్రీనిధి, ఉన్నతి తో సున్నా వడ్డీలతో రుణాలు తీసుకొని నిర్ణీత గడువులోపు డ్వాక్రా గ్రూప్ సభ్యులు రుణాలు చెల్లించాలని బట్టి బాధ్యత మండల ఏపిఎం, సీసీల దేనినని ఆయన తెలిపారు. అనంతరం నాలుగు మండలాల్లో రుణాలు పొందిన డ్వాక్రా సంఘాలు రికవరీ శాతం ఎంతెంత మేరకు ఉందని రికార్డులు పరిశీలించారు రుణాలు కట్టలేనటువంటి సంఘాలను సకాలంలో కట్టించే బాధ్యత మండల అధికారులు దేనని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా డీపీఎంలు, ముదినేపల్లి మండల ఏపీఎం సత్యనారాయణ, కలిదిండి మండల ఏపిఎం రవికుమార్ మరియు ఆ మండల సీసీలు పాల్గొన్నారు

## బిజెపి ప్రభుత్వం రైతంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పెనుమంట్ర, అక్టోబర్–03, ప్రభాతవార్త: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోడీ రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సోమవారం జరుగుతున్న బ్లాక్–డే ను మండలంలోని బ్రాహ్మణ చెరువు సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడుతూ 500 రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో 13 నెలలపాటు జరిగిన పోరాటంలో మోడీ మూడు నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకొని అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని దానికి చట్టం చేస్తామని, నాలుగు లేబర్ కోడ్ లు వెనక్కి తీసుకుంటామని, అజయ్ మిశ్రా కొడుకుని అరెస్టు చేయిస్తామని, వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీలు, స్వామినాథన్ కమిషన్ సిపార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడపాటి సుబ్బారావు, సిఐటియు నాయకులు గంటి ఆంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతపల్లి లక్ష్మీకుమారి, చదలవాడ బుల్లబ్బులు, తెన్నేటి ఆంజనేయులు. పౌరసరఫరాల సంస్థ కార్మికులు రైస్ మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బస్సు పాస్ లు అందుచేత

అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల లో 120 మంది విద్యార్థిని, విద్యార్థులకు తణుకు స్వర్ణ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చిట్టూరి సుజాత ఆర్థిక సహాయం తో తణుకు ఆర్. టీ. సి. వారు ఉచిత బస్ పాస్ లను అందించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా లయన్స్ క్లబ్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్.కాకర్ల వేణుబాబు, కోఆర్డినేటర్ కోరిపల్లి సత్యనారాయణ, క్లబ్ సెక్రటరీ సుంకవల్లి చిరంజీవికుమారి, ప్రధానోపాధ్యాయులు తిర్రే రవీంద్ర, డిపో ఉద్యోగి కొప్పినీడి సుబ్బారావు పాల్గొన్నారు. బస్ పాస్ లు ఏర్పాటు చేసిన డిపో మేనేజర్ పి ఎన్ వి యమ్ సత్యనారాయణ మూర్తి, చిట్టూరి సుజాత లకు స్కూల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు గారికి తోడుగా మేము సైతం

## మానవహారంతో తెలుగుతమ్ముళ్లు నిరసన



మొగల్తూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుఇటీవల అక్రమ కేసులు పెట్టి జైలులో నిర్బందించి బైల్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలిసి మానవహారం నిర్వహించిన నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిని రాంబాబు కొల్లాటి బాలకృష్ణ దొంగ శీను కొల్లాటి పెంటయ్య నాగిడి రాంబాబు కొల్లటి బాల కృష్ణ మాజీ ఎంపీటీసీ దొంగ శ్రీను కొల్లాటి కొల్లాటి మూలస్వామి కొల్లాటి నాగేశ్వరరావు కొల్లాటి సాయిబాబు వాటాల శ్రీను కొల్లాటి కోటేశ్వరరావు బంధన విజయకుమార్ కొల్లాటి బుల్లబ్బాయి కొల్లాటి వర్మ తదితరులు పాల్గొన్నారు

## జనసేనలోకి చేరిక

అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ):జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు , సేవా కార్యక్రమాలు నచ్చి ఇరగవరం మండలం ఓగిడి , అయినపర్రు గ్రామాల నుండి 50 మంది జనసేన పార్టీలోకి చేరారు. తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓగిడి గ్రామంలో ఇంటింటికి తిరిగి పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలు, ఆశయాలను ప్రజలకు తెలియజేశారు. ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షుడు ఆకేటి కాశి, ఇరగవరం మండలం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# సంస్మరణ కార్యక్రమం

అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ): అత్తిలి కి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు యడ్లపల్లి సత్యనారాయణ మూర్తి సతీమణి సూర్యకాంతం సంస్మరణ కార్యక్రమం లో అత్తిలి ఎంపిపి మక్కా సూర్యనారాయణ పాల్గొన్నారు .సత్యనారాయణ మూర్తి వైద్యపరంగా చేసిన సేవలను కొనియాడారు . వైసీపీ మండల నాయకుడు రంభ సూరిబాబు , సర్పంచ్ గంటా విజేత నాగరాజు , తణుకు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు . రిటైర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ సూర్యాయనారాయణ మూర్తి , వెంకటేశ్వరరావు ,సహాయ సాంఘిక సంక్షేమాధికారి యడ్లపల్లి సాంబమూర్తి , రామమూర్తి , న్యాయవాది రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది .

## రైతుసంఘాల ఐక్య కార్యచరణ ర్యాలీ



చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 3.....అఖిల భారత రైతు,కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఇచ్చిన దేశ వ్యాపిత పిలుపులో భాగంగా ఈరోజు చింతలపూడిలో రైతు సంఘాల ఐక్య కార్యచరణ కార్మిక సంఘాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు ఫైర్ స్టేషన్ నందు ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి దొంత కృష్ణ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐకే కె ఎస్ జిల్లా కార్యదర్శి డి రంగనాథ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వి సత్యనారాయణ ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్కే కాలేషా ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి బాబు మాట్లాడుతూ రైతాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు కోరుతూ ఢిల్లీలో రైతాంగం చేసిన ఉద్యమానికి సంఘీభావంగా ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరీ గ్రామంలో శాంతి యుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైతులుపైకి కారుతో దూసుకువెళ్ళి నలుగురు రైతులను కిరాతకంగా హత్య చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా ను చట్టపరమైన చర్యలు చేపట్టి కఠినంగా శిక్షించాలని, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, స్వామి నాధన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వరి, గోధుమ పంటలకు క్వింటాలుకు ? 2500/-రూపాయలు కనీస మద్దతు ధర చెల్లించాలని, ఎరువుల, పురుగు మందులు, వ్యవసాయోపకరణాలు 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని మీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో ముందుగా ఇటీవల చనిపోయిన పద్మశ్రీ పద్మభూషణ్ రైతాంగ పితా ఎమ్మెస్ స్వామినాథన్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరావు సిఐటియు నాయకులు ఎస్ సూర్యకుమార్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా నాయకులు కంచర్ల గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.సత్యనారాయణ ఏపీ రైతు సంఘం నాయకులు ఎస్కే జానీ తాడిగడప మాణిక్యాలరావు ఏఐటీయూసీ నాయకులు అప్పారావు రమేష్ శ్రీను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఆసన్నగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 3....లింగపాలెం మండలం ఆసన్నగూడెం గ్రామసచివాలయం లో జరిగే జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి చింతలాపూడి ఏఎంసి డైరెక్టర్ కుప్పాల రామకృష్ణ,పాల్గొని జనరల్ చెకింగ్ చేయించు కునే ప్రజలను పరామర్శించి జగన్ అన్నా ఆరోగ్య సురక్ష వలన ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి మంచి వైద్యానికి ఎంత ఖర్చు అయినా జగన్ అన్నా ప్రభుత్వం మే ఖర్చు పెడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పానుగంటి పద్మజ రాము ఎంపీడీవో ఆశీర్వాదం గోకవరం పిహెచ్సి వైద్యాధికారి కృష్ణ కిషోర్ పంచాయతీ కార్యదర్శి, కూనం శ్రీనివాసరావు ఎంఈఓ రామారావు మాజీ సొసైటీ డైరెక్టర్ కట్టా నాగరాజు, ముదుగు నరేష్, దేవాదాయ చైర్మన్ బండారు వెంకన్న, మరియూ నాయకులు, సచివాలయం కన్వినర్లు గృహ సారదులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్3: కిషోర్ బాలికలు గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సైదు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మడ్డి గూడెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార స్టాల్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ స్టాల్లో గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు చిన్నారులకు అంగన్వాడీలలో అందిస్తున్న ఆహారాన్ని, వస్తువుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వైద్య పరీక్షలు చేయించుకునే నిమిత్తం వచ్చిన వారందరికీ రాగిజావను అంగన్వాడీ సిబ్బంది అందించారు. ప్రతీ ఒక్కరూ రాగి జావను సేవించాలని దీని వలన రక్తహీనతను నివారించవచ్చునని సిడిపిఓ టి లక్ష్మీకాంతం అన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి ఇంటికి మెరుగైన వైద్యం



కాళ్ల అక్టోబర్ 4, (ప్రభాతవార్త) :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా ఆరోగ్య సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. మండలంలోని దొడ్డనపూడిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పీవీ నరసింహారాజు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. వైద్యాధికారి గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు అందించడం, ప్రజలకు సేవ చేయడానికి ఎటువంటి సర్వీస్ ఛార్జీ లేకుండా 7 రకాల వైద్య పరీక్షలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను టెస్ట్ చేసి ఆరోగ్యశ్రీ ఆప్ ద్వారా మ్యాపింగ్ చేసి టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బ్లాక్ డే.



వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్ 3 : దేశానికి అన్నం పెడుతున్న రైతాంగం మీద వ్యవసాయం మీద చిన్నచూపుతో వ్యవహరిస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బ్లాక్ డే నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మూర్తి మాట్లాడుతూ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతులు చేసిన పోరాటంపై ఉక్కు పాదం మోపడమే కాకుండా రైతులు మీదకు వాహనాన్ని నడిపిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు అసితోష్ మిశ్రా పై చర్యలు తీసుకోకుండా రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం దారుణమని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యవసాయ భూములను రైతులకు దూరం చేసి అన్నపూర్ణ వంటి భారతదేశంలో కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టే విధానాలను రైతులు సంవత్సరం పాటు నిరసించారని అన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు పరిశీలన చేయాలని తగిన విధంగా గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోతులు మృత్యుంజయ, బొబ్బనపల్లి సూర్యచంద్రం, నారాయణమూర్తి, జ్యోతిబసు, కూర్మా రావు, అయినంపూడి బాబురావు, రాము సిఐటియు నాయకులు సత్తిబాబు, నాగరత్నం, మంగ తదితరులు పాల్గొన్నారు.

## చేదోడు పధకానికి షరతులు తొలగించాలి .



అత్తిలి -అక్టోబర్ 3( ప్రభాత వార్త ): రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న జగనన్న చేదోడు పథకాన్ని ఎటువంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి టైలర్స్ కి అమలు చేయాలని వేల్పూరు టైలర్స్ వర్కర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టుమిషన్ రూపకర్త ఇలియాస్ హోవే 156 వ వర్ధంతి సందర్భంగా వేల్పూరు టైలర్స్ వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాలిపేట లో ఉన్న ఇలియాస్ హో వే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ప్రతి టైలర్స్ కి 10 వేలు చొప్పున బటన్ నొక్కి వారికి మంజూరు చేయడం వలన ఇబ్బందుల్లో ఉన్న టైలర్స్ కుటుంబాలకు కొంతమేర భరోసా కల్పించేందుకు చేదోడు పథకం ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. 300 యూనిట్లకు పైగా కరెంట్ బిల్లు దాటి పోయిందనే చెడోడు పథకం ప్రభుత్వం నిలిపివేయడం సరి కాదని విమర్శించారు. కరెంటు బిల్లుకు సంక్షేమ పథకాలు అమలకు సంబంధం ఏముందని ప్రశ్నించారు. లబ్ధిదారులకు పథకం పొందడానికి పూర్తి అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం లబ్ధిదారుల సంఖ్య కుదించడం కోసం వివిధ రకాల నిబంధనలు పెట్టి పథకానికి అ నారులుగా ప్రకటించడం దుర్మార్గమన్నారు. చేదోడు పథకం రాలేదని సచవాలయం చుట్టూ కాళ్లు అరిగేలా ఎన్నిసార్లు తిరిగిన ఇటువంటి ప్రయోజనం ఉండడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరపు నాగరాజు,వాసా వెంకటేశ్వరరావు, కుడకా వీరభద్రరావు, కోటి చుక్కల నాగేంద్ర కుమార్, రేవడి అంజి, కరేళ్ల రాంబాబు, ముద్దన సత్యనారాయణ. బత్తుల కోటేశ్వరరావు, కొక్కిరాల నాగేశ్వరరావు, తాళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతునూరు గ్రామపంచాయతీలో జగనన్న సురక్షలో తాసిల్దార్ ఎం కృష్ణ జ్యోతి



చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 3: జిల్లా చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు. రాఘవ పురం సెక్టార్ పోతునూరు గ్రామ పంచాయితీ నందు జగనన్న సురక్ష కార్య క్రమము లో భాగంగా ఏర్పాటు చేసిన అంగన్ వాడి స్టాల్ ను పరిశీలించిన చింతలపూడి తహసీల్దార్ ఎం కృష్ణ జ్యోతిఈ కార్యక్రమంలో. సిడిపిఓ మాధవి. సూపర్వైజర్. స్థానిక సర్పంచ్. అంగన్వాడి వర్కర్స్. ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

## జగనన్న పాలనలో ప్రతీ ఇంటికి మెరుగైన వైద్యం చీప్ విప్ ముదునూరి



మొగల్తూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న పాలనలో ప్రతి ఇంటికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో హైస్కూల్ ఆవరణలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు కార్యక్రమాన్ని ప్రారంభించి ముందుగా ఆగ్రామంలో ఆయన నర్సుల చేత షుగర్ టెస్టు చేయించుకుని ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష యెక్క ఫలితాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధానుద్దేశం అన్నారు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మరింత దోహదపడుతుందని ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఎటువంటి సర్వీస్ ఛార్జీ లేకుండా వైద్య పరీక్షలు ప్రజలకు అందిస్తున్నాంఅన్నారు. వాలంటీర్లు, ఏ.ఎన్.ఎం లు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను టెస్ట్ చేసి ఆరోగ్యశ్రీ యాప్ ద్వారా మ్యాపింగ్ చేస్తారు టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో వైద్యం అందిస్తారన్నారు. ఎటువంటి లంచాలకు తావు లేకుండా ప్రజలకు మంచి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అన్నారు అలాగే వైద్యం కోసం పేదవాళ్ల అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బిపి సుగర్, హిమోగ్లోబిన్ తప్పనిసరిగా పరీక్షలు చేస్తారని మరియు అవసరాన్ని బట్టి యూరిన్, మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు చేస్తారన్నారు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష వంటి మేరుగైన సేవలు వినియోగించు కొవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,జెడ్ పిటిసి తిరుమాని బాపూజీ,మండల పార్టీ అధ్యక్షుడు క్రరి ఏసుబాబు ,గ్రామ వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు వారుడు మొంబర్లు వివిధ శాఖ అధికారులు వైఎస్సార్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శారద మహిళా భక్త సమ్మేళనంలో పాల్గొన్న మాతాజీలు



కాళ్ల అక్టోబర్ 2, (ప్రభాతవార్త ) : స్త్రీ...పూజించబడినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుంది... ఒక్క బ్రహ్మజ్ఞాని మహిళల్లో భావించినా మహిళ జాగృతి అభివృద్ధి చెందుతుందని గుంటూరు శారద మఠం అధ్యక్షులు ప్రవ్రాజిక భవానీ ప్రాణ అన్నారు. మండలంలోని పెదఅమిరం వి ఎస్ ఎస్ గార్డెన్స్ లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల శ్రీ శారద మహిళ భక్త సమ్మేళనం లో ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భగవాన్ శ్రీ రామకృష్ణుల సహ ధర్మ చారిని శ్రీ శారదా దేవి పవిత్ర జీవితం పావన సందేశాలను అనుధ్యానం చేయడం ఈ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. శ్రీ శారదా దేవి ప్రపంచంలో ముఖ్యంగా మహిళల్లో ఆధ్యాత్మిక శక్తిని జాగృతం చేయడానికి అవతరించారని స్వామి వివేకానంద తెలిపారన్నారు. మహోన్నతమైన ఆధ్యాత్మిక శక్తి మాతృమూర్తి శ్రీ శారదా దేవి రూపంలో అవతరించడం వలన ఆదర్శ జీవితాన్ని అనుసరించడం ద్వారా ఉన్నత ఆధ్యాత్మిక దిశలో పయనించడానికి మహిళలకు గొప్ప అవకాశం లభించిందన్నారు. శ్రీ శారదా దేవి ఆదర్శ గృహిణిగా, ఆధ్యాత్మిక గురువుగా, విశ్వమాతృ స్వరూపిణిగా, అనన్య గుణ గణాల దర్పణంలో ఆత్మ పరిశీలన, ప్రాచీనత ఆధునికతల నేటి కలయిక , ఆధునిక మహిళకు ఆదర్శం ఎలా, అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా వేగిరాజు శివ వర్మ మాట్లాడుతూ గుంటూరు శ్రీ శారద మఠం స్వామి వివేకానంద సేవా సమితి భీమవరం ఆధ్వర్యంలో వి ఎస్ ఎస్ గార్డెన్ లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్త సమ్మేళనం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి తనను ప్రాచీన ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన స్వామి వివేకానంద సేవా సమితి, శ్రీ రామకృష్ణ సేవా సమితి లకు చెందిన మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## కానూరులో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కీచక టీచర్ పై చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు డిమాండ్



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు హైస్కూల్ లో ఈ సంవత్సరం అప్ గ్రేడ్ చేయటం వల్ల జూనియర్ కాలేజీ గా ఇంటర్మీడియట్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు పాఠశాలలో పనిచేయుచున్న ఫిజికల్ టీచర్ 9 వ తరగతి 10 వ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బాధిత బాలికలు తమ తల్లిదండ్రులకు మొరపెట్టుకొనగా మంగళవారం కానూరు హై స్కూల్ వద్దకు బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులతో పాటు విద్యా కమిటీ సభ్యులు బీఎస్పీ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రావటం కొద్దిసేపు ధర్నా చేయటం తో కానూరు హై స్కూల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది పెరవలి ఎస్ఐ ఎం సూర్య భగవాన్ నేతృత్వంలో పెరవలి పోలీస్ వారు వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి విద్యార్థిని లతో లిఖితపూర్వకమైన ఫిర్యాదును తీసుకున్నారు అనంతరం విద్యార్థినుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయు రాలు ఇతర సిబ్బంది టీచర్లు బీఎస్పీ నాయకులతో చర్చలు జరిపి ఒక నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశారు ఈ నిజనిర్ధారణ కమిటీ వారు బాధిత విద్యార్థినులతో మాట్లాడగా పాఠశాలలో ఫిజికల్ టీచర్ గా పని చేయుచున్న సిహెచ్ గంగరాజు అనే టీచర్ విద్యార్థినిలతో అసభ్యకరంగా మాట్లాడుతూ ప్రవర్తిస్తూ శరీర భాగాలు తాకుతూ బూతులు మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారని నిజ నిర్ధారణ కమిటీ వారికి తెలియజేశారు దీనిపై మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ ను వివరణ కోరగా ఈ నిజనిర్ధారణ కమిటీ వారి నివేదికను బట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగనాయకి ఎంఈఓ లు స్వరూప్ సృజన్లు కూడా ఒక నివేదిక తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కి పంపుతున్నామని ఆయన ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి స్వరూప్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణచందు పెరవలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బీర స్తోత్ర రాజు కానూరు వైసిపి నాయకులు కొమ్మిశెట్టి రాము బహుజన సమాజ్ పార్టీ నిడదవోలు నియోజకవర్గం కన్వీనర్ వెన్నపు సుధాకర్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుమ్మాపు చిత్రశేను జిల్లా కార్యదర్శి నల్లి రమేష్ వెన్నపు సుందరికుమారి ఇతర కార్యకర్తలు హై స్కూల్ విద్యా కమిటీ మెంబర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు భజంత్రీ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీతారామస్వామి కాలక్షేమ కళ్యాణ మండపంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ మహాసభ జిల్లా అధ్యక్షుడు కే.విఘ్నేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కృష్ణచైతన్య, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల సమస్యలను, డిమాండ్‌లను వివరించారు. ఈ నెల 15వ తేదిన హిందూపురంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జెవి.రమణరాజు, గొలిమే బాల ఏసు, కొత్తూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తాడినాడలో చంద్రబాబు దీక్షకు మద్దతుగా సంఘీభావం




కలిదిండి అక్టోబర్ 2 (ప్రభాతవార్త) :గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాజమండ్రి టిడిపి కార్యాలయంలో భువనేశ్వరిలు చేపట్టిన నిరాహార దీక్షలకు సంఘీభావంగా ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం తాడినాడ గ్రామంలో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ నంబూరి వెంకట బలరామరాజు ( తాడినాడ బాబు) ఆధ్వర్యంలో సత్యమేవ జయతే దీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా తాడినాడ బాబు మాట్లాడుతూ సైకో పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు.సత్యమేవ జయతే దీక్షకు" భారీగా మద్దతు తెలియజేస్తున్న మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు.జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అహింస మార్గంలో ఎటువంటి యుద్ధాలు లేకుండా స్వాతంత్రం తెచ్చుకున్న దేశం భారతదేశం అని గుర్తుచేశారు.గాంధీ జయంతి రోజున ఇటువంటి దీక్షలు చేయడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపధ్యం లో "బాబు కోసం మేము సైతం" అంటూ ముందుకు కదలిన తెదేపా శ్రేణులకు పేరుపేరునా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఆనందం పొందుతున్నారన్నారు. సత్యం ఎప్పటికైనా జయిస్తుందని,వచ్చే ఎన్నికల్లో సైకోపాలనను రాష్ట్ర ప్రజానీకం అంతమొందించడం జగమెరిగిన సత్యంమని,వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని తాడినాడ బాబు ఆకాంక్షించారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా 28 గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష : శర్మిష్ట

**(ప్రభాతవార్త) :-ఏలూరు :** ఈనెల నాలుగో తేదీన జిల్లా వ్యాప్తంగా 28 గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు డిఎంహెచ్ ఓ డాక్టర్ శర్మిష్టా వెల్లడించారు. ఏలూరు మండలంలో వెంకటాపురం, ముదినేపల్లి మండలం గురజ పిహెచ్సి పరిధిలో ఆళ్లూరు, కామవరపుకోట మండలంలో ఈస్ట్ ఎడవల్లి, జీలుగుమిల్లి మండలంలో తాడిఆకులగూడెం, ముసునూరు మండలంలో చెక్కపల్లి, పెదపాడు మండలంలో కొత్తముప్పర్రు, నూజివీడు మండలంలో బోరవంచ, భీమడోలు మండలం భీమడోలు-2, కుక్కునూరు మండలంలో పెదరావిగూడెం, బుట్టాయిగూడెం మండలంలో అంతర్వేదిగూడెం పిహెచ్ సి పరిధిలో గణపవరం-1, చాట్రాయి మండలం చిత్తపూరు-1, కలిదిండి మండలంలో పెదలంక, టి.నర్సాపురం మండలంలో అల్లంచర్ల రాజుపాలెం, లింగపాలెం మండలంలో అయపరాజుగూడెం, ద్వారకాతిరుమల మండలంలో ఐఎస్ రాఘవాపురం, ఏలూరు మండలంలో యూపిహెచ్ ఎస్ సి గజ్జెలవారి చెరువు, మండవల్లి మండలంలో గన్నవరం, కొయ్యలగూడెం మండలంలో పొంగుటూరు, పోలవరం మండలంలో ఇటుకల కోట, దెందులూరు మండలంలో పోతునూరు-2, ఉంగుటూరు మండలంలో గోపాలపురం, చింతలపూడి మండలంలో యర్రగుంటపల్లి-1, పెదవేగి మండలంలో న్యాయంపల్లి, నిడమర్రు మండలంలో అడవికొలను-2, కైకలూరు మండలంలో పల్లెవాడ, ఆగిరిపల్లి మండలంలో ఆగిరిపల్లి-2, జంగారెడ్డిగూడెం మండలంలో యూపిహెచ్ సి హరిజనపేట, చక్రదేవరపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించబడతాయన్నారు

## చేనేత కార్మికుల నిరసన దీక్ష

అత్తిలి -అక్టోబర్ 3 ( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో 21వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన నియోజకవర్గ చేనేత కార్మికులు , పద్మశాలి సోదర సోదరీమణులకు కండువాలు కప్పి దీక్షను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ ప్రారంభించారు.టిడిపి నర్సాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ని కుట్రపూరితంగానే రాజకీయ కక్షతో 24 రోజుల నుంచి జైల్లో ఉంచి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. యువనేత లోకేష్ కి యువగాళం పాదయాత్రలో ప్రజలు ఇస్తున్నటువంటి స్పందనను ఓర్వలేక లోకేష్ పై కూడా తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపాలనే దురుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని అన్నారు. . వేల్పూర్ గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, చింతలపూడి సన్యాసరావు, గజవల్లి సుబ్బారావు, ఏలూరు చంద్రశేఖర్, గుడిమెట్ల పార్వతి, గుత్తి వెంకటేశ్వరరావు, బొబ్బ చంటి, సుబ్బారావు, గుడిమెట్ల మల్లేశ్వరరావు, రాజారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు తణుకు మండల ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు దిడ్ల రవికుమార్ అధ్యక్షతన జలదీక్ష చేపట్టారు.

## నాయి బ్రాహ్మణ కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించండి : సంఘ పెద్దలు పిలుపు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగరంలో నాయిబ్రాహ్మణుల 76 సంవత్సరాలుగా కలగా మిగిలిన కళ్యాణ మండప నిర్మాణానికి నాయి బ్రాహ్మణులంతా సహకరించాలని నాయి బ్రాహ్మణ నందయువ సేన గౌరవాధ్యక్షుడు రంభా రాజానంద కోరారు. మంగళవారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో నాయిబ్రాహ్మణ నంద యువసేన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని నాయిబ్రాహ్మణ కళ్యాణ మండపం నిమిత్తం నగరంలోని మాదేపల్లి ఇందిరా కాలనీలో 340 గజాల స్థలాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళ్యాణ మండపం నిర్మాణం నిమిత్తం ఎంపీ, ఎమ్మెల్యేల నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారని, అయితే దీని నిర్మాణానికి రూ.40 లక్షలు అంచనా వ్యయంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎంపీ, ఎమ్మెల్యేల నిధుల మినహా మిగిలిన రూ.30 లక్షలు విరాళాలు సేకరించాల్సి ఉందన్నారు. దీని నిమిత్తం నాయి బ్రాహ్మణ వృత్తిదారులు, కళాకారులు, ఉద్యోగులు సహకారం అవసరమన్నారు. అందరూ సహకరిస్తే త్వరలోనే కళ్యాణ మండప నిర్మాణం ప్రారంభించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయిబ్రాహ్మణ నంద యువసేన ఏలూరు జిల్లా అధ్యక్షుడు తాడివలస పవన్ నంద, నగర అధ్యక్షుడు చిట్టాబత్తుల శ్రీను నంద. నాయిబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు ద్రోణాదుల శ్రీనివాస్, అధ్యక్షుడు జీవీ రంగ మోహన్, ప్రధాన కార్యదర్శి ఎంకే దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ నంద యువసేన విస్తరణలో భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రంభా సతీష్, కార్యవర్గ సభ్యులుగా ముద్దాడ భాస్కర్, పిరిడి త్రినాథ్, సుందరపల్లి మణి, తమ్మిడి ధర్మలను నియమించారు.

# ముఖాన్ని మెరిపించే ఫేషియల్ !



ముఖాన్ని అందంగా మెరిపించడానికి వివిధ రకాల ఫేషియల్స్ కు ప్రయత్నించడం తెలిసిందే ఈ క్రమంలో బాగా ప్రాచుర్యం పొందిన ఫేషియల్స్ లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. తక్కువ సమయంలో మోమునకు మెరిపించుకోవడానికి ఉపయోగపడే ఈ విధానం ద్వారా చర్మానికి చేకూరే ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**అసలేంటీ ఫేషియల్ ...** అతి తక్కువ సమయంలోనే చర్మానికి మెరుపును అందించడానికి తోడ్పడే వివిధ రకాల ఫేషియల్స్ లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. ఇందులో భాగంగా గాఢత ఎక్కువగా ఉండే ఆక్సిజన్ పరమాణువులను ముఖం, మెడ వంటి బయటకు కనిపించే భాగాలపై స్ప్రే చేస్తారు. విటమిన్లు, ఖనిజాలు, అత్యవసర పోషకాలు. వివిధ మొక్కల సారం.. వంటి వాటితో కూడిన ఈ స్ప్రే చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు ముఖం ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అంతేకాదు చర్మంలోని ప్రది కణానికి ఆక్సిజన్ను అందించి లోపలి నుంచి మెరుపును అందిస్తుంది అంటున్నారు నిపుణులు.

**ప్రయోజనాలెన్నో.....** ఎలాగైతే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందో.. అలాగే ఆక్సిజన్ ఫేషియర్ కూడా చర్మ ఆరోగ్యాన్ని పెంచి మోముకు అందాన్ని చేకూర్చుతుంది. లైట్, సీరం, మసాజ్.. ఇలా మూడంచెల విధానం ద్వారా చేసే ఈ సౌందర్య చికిత్స వల్ల ఇంకా చాలా ఉపయోగాలే ఉన్నాయట.




❖ చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో కొలాజెన్ పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందించి వయసు పైబడిన ఛాయలఉ దరిచేరకుండా కాపాడుతుంది. అయితే ఇలా అందాన్ని పెంపొందించుకోవాలంటే చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలి. అందుకు ఆక్సిజన్ ఫేషియల్ ఎంతగాన్నో దోహదం చేస్తుంది.

❖ ఆక్సిజన్ ఫేషియల్ చర్మంపై పేరుకున్న, జిడ్డు, మలినాలు, మృతకణాలు వంటివి తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. ఇది మూసుకుపోయిన చర్మరంధ్రాలను తెరిచి చర్మ ఛాయను రెట్టింపఉ చేస్తుంది. అలాగే ఈ పద్ధతి చెంపలకు సహజసిద్ధమైన ఫేష్లా కూడా పనిచేస్తుంది.

❖ కాలుష్యం, వాతావరణ మార్పులు, వంటి వాటి వల్ల చర్మం తేమను కోల్పోవడం సహజమే. ఫలితంగా వివిధ రకాల సౌందర్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది మరి. అలా జరగకుండా చర్మం తిరిగి తేమను సంతరించుకోవాలంటే అది ఆక్సిజన్ ఫేషియల్తోనే సాధ్యపడుతుంది. ఇది చర్మం లోపలలి పొరలకు తేమనఉ అందించడంతోపాటు చర్మపు పిహెచ్ స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. తద్వారా ఎలాంటి సౌందర్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు.

❖ చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సౌందర్యపరమైన సమస్యలోన్ల మొటిమలు ప్రధానమైనవి మరి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు కూడా ఆక్సిజన్ ఫేషియల్ ఒక చక్కటి మార్గం.



❖. ఎలాంటి చర్మ సమస్యలైన త్వరగా నయం చేసే గుణం ఈ ఫేషియల్కు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఫేషియల్ తర్వాత ఈ జాగ్రత్తలు....** సాధారణంగా ఫేస్ప్యాక్, ఫేషియల్ చేసుకున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే సరైన సౌందర్య ప్రయోజనాలను పొందగలుగుతారు. అలాగే ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

❖. ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత చర్మానికి ఎండ తగలకూడదు. కాబట్టి, బయటకు వెళ్లినప్పుడఉ చర్మాన్ని వస్త్రంతో కవర్ చేసుకోవాలి. కుదరకపోతే సన్స్క్రీన్ను అప్లై చేసుకోవచ్చు. అలాగే చర్మంపై దస్ట్ పడకుండా జాగ్రత్త పడాలి.

❖. ఈ ఫేషియల్ తర్వాత కనీసం 6 నుంచి 7 గంటల వరకు రోజువారీ స్కిన్ కేర్కు దూరంగా ఉండాలి. ఒక రోజు వరకు చర్మానికి బ్లీచ్ ఉపయోగించకూడదు.

❖ కొన్ని సందర్భాల్లో జుట్టు ముఖానికి తగులుతుంది. దీనివల్ల కూడా ఫేషియల్ ప్రయోజనాలు దక్కవు. కాబట్టి, జుట్టు ముఖానికి తగలకుండా ముడి వేసుకోవాలి. అలాగే కొన్ని గంటల వరకు ఎలాంటి మేకప్ వేసుకోకూడదు.

❖ పడుకునేటప్పుడు శాటిన్ పిల్లో కవర్లను ఉపయోగించడం మంచిది. ఇవి మృదువుగా ఉండడం వలన్ల చర్మంతోపాటు జుట్టుకు పలు ప్రయోజనాలు చేకూతాయి. ఇక కొన్ని రోజుల వరకు కెవమికల్ పీల్ ఉపయోగించక పోవడం ఉత్తమం. ❑

# వినూత్న బోధనతో జాతీయ అవార్డు

**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించడం పరిపాటే ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ఈ పురస్కారానికి 75 మందిని ఎంపిక చేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో 21 మంది మహిళా టీచర్లున్నారు. వారిలో ఎపి, తెలంగాణల నుంచి ఒక్కొక్కరికి చొప్పున మహిళా ఉపాధ్యాయులు ఈ అవార్డు అందుకున్నారు.**

**పాఠాలే పాటలుగా..** సాధారణంగా పిల్లలకు టీచర్ అంటే ఒక రకమైన భయం ఉంటుంది. ఈభయంతోనే టీచర్ వస్తుందనగానే తరగతిలో ఎక్కడి వాళ్లక్కడ కూర్చుండిపోతారు. కానీ మురహరరావు ఉమాగాంధీ అనే టీచర్ మాత్రం స్కూల్లోకి అడుగుపెడుతుందనగానే..పిల్లలంతా ఆమె చుట్టూ చేరిపోతారు. ఎందుకో తెలుసా.. ఆమె ఆసక్తిగా చెప్పే పాఠాలు నేర్చుకోవడానికి! ఆమె అన్నా, ఆమె వినూత్న విద్యాబోధన అన్నా విద్యార్థులకు అంత ఇష్టం మరి! ప్రస్తుతం విశాఖపట్నం లోని జివిఎంసి శివాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తోన్న ఆమె. పాఠాల్ని పిల్లలకు ఇష్టమైన పాటలుగా మార్చి విద్యా బోధన చేస్తున్నారు. పిల్లలు చేసే అల్లరి పనులు, చిలిపి చేష్టల్ని గమనిస్తూ.. వాటిని పాటలుగా మార్చి పిల్లలు ముందు పాడి వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే చిన్నారుల్లో పాఠాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరగడం గుర్తించారామె. గత 12 ఏళ్లగా ఇదే తరహాలో విద్యా బోధన చేస్తోతన్న ఉమాగాంధీ 2014లో జిల్లా స్థాయిలో 2019లో రాష్ట్ర స్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయురాలి'గా అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి' పురస్కారం కూడా ఆమెను వరించింది. మా నాన్న స్ఫూర్తితో టీచర్ వృత్తిలోకి వచ్చాను. ఆయన కూడా పిల్లలకు ఆసక్తికరంగా విద్యాబోధన చేసేవారు. నేనూ అలాగే పిల్లలకు పాఠాలు చెప్పాలనుకున్నా. సీరియస్గా పాఠాలు చెప్తే వాళ్లు వినరు. అందుకే వాటిని పాటల రూపంలోకి మార్చి పాడి వినిపిస్తున్నా. ఇలా పుసనతకంలోని పాఠాలే కాదు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు. జాతీయ వేడుకలు, వంటి ప్రత్యేక సందర్భాల్నీ పాటలుగా మలిచి విద్యార్థులకు వాటి గురించి సులభంగా అర్థమయ్యేలా చేసునతన్నా. మరోవైపు విద్యార్థులు చురుగ్గా, ఆరోగ్యంగా ఉండేందుకు వారితో యోగా, ధ్యానం చేయిస్తున్నా.. అంటోన్న ఉమాగాంధీ..పిల్లల కోసం పలు పుస్తకాలఉ కూడా రాశారు.

2010లో ఎంఫిల్ చేసి గోల్డ్ మెడల్ అందుకున్న ఆమె. 2016లో డాక్టరేట్ పొందారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా పాటలు, రాసి, పాడిన ఆమెను.. జీవిఎంసి గతేడాది స్వచ్ఛ పురస్కా రంతో సత్కరించి గౌరవించింది.



**బాలికల సంఖ్యను పెంచి...** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉండదనేది చాలామంది భావన. ఈ ఆలోచనను తుడిచి పెట్టేస్తున్నారు నూగూరి అర్చన. మంచిరానయల జిల్లా రెబ్బెనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తోన్న ఆమె. స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో సఫలీకృతురాలయ్యారు. ఉన్నట్లుండి బడి మానేస్తోన్న చిన్నారుల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని పరిష్కరించడంలో పాటు, ఆయూ పిల్లల తల్లిదండ్రుల్ని ఒప్పించి.. విద్యార్థుల్ని తిరిగి పాఠశాలలకు రప్పిస్తున్నా రామె. ఇలా 34 మంది పిల్లలున్న ఆ పాఠశాల విద్యా ర్థుల సంఖ్యను 275 మందికి పెంచారు అర్చన. వీరిలో 103 మంది బాలికలు న్నారు.



2000 నుంచి ఇదే స్కూల్లో టీచర్గా పనిచేస్తోన్న ఆమె. తన జీతం నుంచి 25 శాతం గిరిజన పిల్లల అభివృద్ధికి కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో కరాటే, డ్యాన్స్, పెయింటింగ్.. వంటి అంశాల్లో పట్టున్న నిపుణులతో తమ స్కూల్ విద్యార్థులకు ఆయా మెలకువలు నేర్పించడంతో పాటు.. రోడ్డు, రవాణా సదుపాయాల్లేక బడి మానేస్తోన్న గిరిజన చిన్నారఉల కోసం ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటుచేసి.. వారి చదువుకు ఊతమిస్తు న్నారు. తమ స్కూల్లో చదివిన పిల్లలు. ప్రభుత్వ బోర్డింగ్ స్కూళ్లు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీటు సంపాదించేందుకు వీలుగా.. ముందు నుంచే వారికి సంబంధిత శిక్షణను ఇప్పిస్తున్నారు అర్చన. ప్రస్తుతం పిహెచ్డి చేస్తోన్నారు ఆమె. ❑

## చెలి చిట్కా



ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్ బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవు తాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపిపోతాయి. ❑

# మంచే అయినా మించొద్దు !

ఆరోగ్యంపై ఆసక్తి.. ఇన్ఫ్లుయెన్సర్ల ప్రభావం వెరసి రకరకాల విత్తనాలు డైట్లో చేసుకోవడం ఇప్పుడు మామూలైంది. తినడం మంచిదే! అయితే మోతాదు మించితే అనారోగ్యాలకి దారితీస్తాయంటారు నిపుణులు.

**అవిసెలు :** వీటిల్లోని ఫైటో ఈస్ట్రోజెన్ హార్మోనుల్లో అసమతుల్యతను సరిచేస్తుంది నెలసరి తేడాలు, అధిక బరువు, గర్భధారణ సమస్యల్ని క్రమబద్ధీకరిస్తుంది. అయితే వీటిని స్పూనుకి మించి తతీసుకోకూడదు. లేదంటే వీటిలో కొద్ది పరిమాణంలో ఉండే సయానోజెనిక్ గ్లైకోసైడ్స్ మెటబాలిజంను దెబ్బతీస్తాయి.

**పొద్దుతిరుగుడు ...** వీటటిలోని ఒమెగా 6 ఫ్యాటీ యాసిడున్ల శరీరానికి ఎంత మేలు చేస్తాయో మోతాదు పెరిగితే రక్తపోటుకి కారణమవుతాయి. వీటినీ మితంగానే తినాలి.

**నువ్వులు :** నెలసరి మొదలయ్యాక అమ్మాయిలకు ఎక్కువ ఇచ్చే వాటిలోన్ల ఇదీ ఒకటి. దీనిలోని ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లకు కాలిషియం అందిస్తాయి. మెగ్నీషియం, ఇతర మిటమిన్ల రక్తవృద్ధికి సాయపడతాయి. నెలసరి సమయంలో ఇచ్చే అజీర్తికి మంచి మందు తక్షణ శక్తినీ ఇస్తాయి. వీటిని రోజూ ఒకటిన్నర స్పూను వరకూ తతీసుకోవ ❑



# చదువుతుంటే నిద్రొస్తుందా..

పిల్లలు ఎంతసేపైనా అల్లరి చేస్తారు. పుస్తకం తీయమంటే మాత్రం నిద్ర వస్తోందని చెబుతారు. పుస్తకంపైనే తూలిపడుతుంటారు. మీ ఇంట్లోనూ ఇదే పరిస్థితా? అయితే ఈ చిట్కాలు చూడండి.

▸ చదివేటప్పుడు నిటారుగా కూర్చోవాలి. దేనికీ చేరబడకూడదు. మంచం. సోఫాల మీద కూర్చోని చదివితే ఆ సౌకర్యానికి తెలియకుండానే నిద్రొచ్చేస్తుంది. అందుకే వవారు చదువుకునే స్థలం వీటికి దూరంగా ఉండాలి. ప్రత్యేకంగా ఓ బల్లను కానీ, చదువుకునే గదిని కానీ కేటాయస్తే మంచిది.

▸ టివి శబ్దాలు, ఫోన్లు, ల్యాప్టాప్ల దగ్గరగా పుస్తకం పట్టుకుని కూర్చోనివ్వొద్దు. ఒక్క పది నిమిషాలు మమ్మీ అని మిమ్మల్ని ఒప్పించి రోజంతా వాటికి అతుక్కుపోతారు. అందుకే వీటికంటూ ప్రత్యేకంగా సమయానినన పెట్టుకోమనండి.



▸ రాత్రి పూట బోరింగ్ అనిపించే అంశాలు, సబ్జెక్టులు ఆసక్తిగా ఉండవు. అదే నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని పుస్తకం పట్టుకుంటే ఎక్కువసేపు చదవొచ్చు.

▸ వేరే పుస్తకం పక్కన పెట్టుకుని రన్నింగ్ నోట్స్ రాసుకుంటే చదివింది గుర్తుంటుంది. రాయడం ఎక్సర్సైజ్ వల్ల నిద్రా దరిచేరదు. అందుకే ఈ అలవాటు తప్పనిసరి చేయాలి.


▸ చదివేటప్పుడు కునుకు రాకుండా ఉండటానికి ప్రొటీన్ బార్లు, చాక్లెట్లు, నట్స్ అందుబాటులో ఉంచండి. వీటివల్ల శరీరం తొందరగా నిసరదావస్థలోకి జారకోదు. వీటిని తినడం వల్ల శక్తి లభిస్తుంది. నిద్రపోయే ముందు తప్పకుండా బ్రష్ చేసుకోమనండి. ❑

# ఈ కాలంలో తినాల్సిన పండ్లు

**వర్షాకాలంలో** వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాఆ గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్లో రోగనిరోధక శక్తి పెంచుకునేం దుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలోవచ్చేవ్యాధులనుదూరంగాఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలోరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.



**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లూ, మిన రల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీ ర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తిని పించాలి. దీంతో శరీ రానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుం టేనే మంచింది. ❑



# అష్ట మహిషులు

శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు. అష్టమహిషులు ఎవ రనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర.



వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మ సంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శ ప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను. శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమ యోచితముగా లౌక్యంగా మసలుకొనే వారు. ఏకకాలంలో అందరి హృద యాలలోను తిష్టవేసి ఆదరాభి మానా లు పొందారు. శ్రీకృష్ణుని భార్య లకు దాసిలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహ ములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగతమిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టులను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑

ఆధ్యాత్మికం

# షాపింగ్కు వెళుతున్నారా..

**అవసరం ఉన్నప్పటి కన్నా, బోర్ కొట్టినప్పుడు సరదాగా షాపింగ్ అంటూ కాలు బయటపెడుతుంటాం. ఈ అలవాటుతో అనవసర ఖర్చుల బారిన పడతాం.** ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఇంటికి కావలసిన లేదా వ్యక్తిగత, పిల్లల అవసరాలకు షాపింగ్ చేయాలను కుంటే ముందుగా ఓ పట్టిక తయారుచేయాలి. అందులో అతనయవసరమైన వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే నెలలో కూడా తీసుకోవచ్చు. అనే వాటిని పట్టిక నుంచి కొట్టేయాలి. దాంతో కొనాల్సిన వస్తువుల సంఖ్యతోపాటు అదనపు ఖర్చుకు కళ్లెం వేయొచ్చు. అలాగే పట్టికలోని వస్తువులన్నీ ఒకేచోట దొరికితే మరీ మంచిది. పదిచోట్ల తిరుగఉతున్నప్పుడఉ కొత్త మోడల్స్ దుస్తులు లేదా యాక్సరీస్ వంటివి. అప్పటికి అనవసరమైనవి మనలలినన ఆకర్షిస్తాయి. దాంతో వాటినీ కొనాలనిపిస్తుంది. ఇది ఖర్చును పెంచుతుంది. ముఖ్యమైన వాటిని మిస్ అవుతాం.

**బడ్జెట్తో...** బజారుకెళ్లేటప్పుడు బడ్జెట్ తప్పనిసరి. దానిని దాటకుండా జాగత్తపడుతూ షాపింగ్ చేయగలగాలి. ప్రతి నెలా ఆదాయం నుంచి ఇంటికి, పిల్లలకు కావాల్సిన వస్తువుల కోసం తీసిన నగదు నుంచి కొంత వీలైతే పొదుపు చేయాలి. ఇందుకు 50-30-20 నియమాన్ని పాటించాలి. 50% సామాన్లకు, 30 శాతాన్ని పిల్లలకు కావాల్సినవవి ఇప్పించడంతో షాపింగ్ ముగించాలి. బయటి ఆహారం కాకుండా వీలైనంత ఇంటి భోజనానినన పిల్లలకు అలవాటు చేస్తే ఆరోగ్యం సొంతమవుతుంది.



ఖర్చు కూడా తగ్గుతుంది. మొత్తంపై 20 శాతాన్ని మిగల్చగలిగితే అనుకోకుండా ఎదురయ్యే అత్తయవసరాలకు వాటిని వినియోగించొచ్చు. లేదా పొదుపు ఖాతాలో చేర్చొచ్చు. నెలనెలా కట్టేయొచ్చనే ఆలోచనతో క్రెడిట్ కార్డు వంటివి వినియోగించకపోవడం మేలు. అప్పటికి అవసరం తీరినా, ఆ తర్వాత కార్డులో చెల్లించాల్సిన నగదుపై వడ్డీ, ఇతర చార్జీలు భారంగా మరే ప్రమాదం ఉంది. ❑



ఆసియా గేమ్స్‌లో మంగళవారం మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో తైపేకి చెందిన వెన్‌చీ సూతో ఆడుతున్న సింధూ

# ఆసియా క్రీడల 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించిన పారుల్ చౌదరి




**హాంగ్జౌ, అక్టోబర్ 3:** ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ పారుల్‌చౌదరి 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించింది. 28 ఏళ్ల పారుల్ చౌదరి. జపాన్‌కు చెందిన రిరికా హిరోనకా రజతం, కజకిస్థాన్‌కు చెందిన కరోలిన్ కిప్కిరూయ్ కాంస్యం దక్కించుకున్నారు. ఈ రేసులో పసిడి కాంతులు విరజిమ్మిన పారుల్ చౌదరి 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ అంశంలో ఇప్పటికే రజతం సాధించింది. ఇవాళ్టి 5 వేల మీటర్ల రేసులో అద్భుత ప్రదర్శన కనబరిచిన పారుల్ రేసులో చాలా వరకు వెనుక ఉండిపోయింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న ఆమె ఫినిషింగ్ లైన్‌వరకు అదే ఊపు కొనసాగించింది. జపాన్ అథ్లెట్ హిరోనకాదే స్వర్ణం అని అందరూ భావించినా, అనూహ్యరీతిలో ఆమెను అధిగమించిన పారుల్ రేసులో విజేతగా నిలిచింది. ఈ స్వర్ణంతో భారత్ ఖాతాలోకి బంగారు పతకాల సంఖ్య 14కి పెరిగింది. ఓవరాల్‌గా 68 పతకాలతో భారత్ ఈ ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆతిథ్య చైనా, జపాన్, దక్షిణ కొరియా వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# అదరగొడుతున్న భారత్ మహిళల హాకీ జట్టు




## ఆసియాక్రీడల్లో వరుసగా నాలుగో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలోన్ల బారత మహిళల హాకీ జట్టు తమ జోరును కొనసాగిస్తుంది. హాంకాంగ్‌తో జరిగిన చివర్ పూల్ మ్యాచ్‌లో భారత జట్టు 13-0 విజయం సాధించింది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీంఇండియా ఈవిషయంతో తమ ఆత్మవిశ్వాసం మరింత పెంచుకుంది.

భారత జట్టులో వందనా కటారియా, దీపికా, దీప్‌గ్రేస్ ఎక్కా తలా మూడు గోల్స్‌తో అదరగొట్టారు. వీరు ముగ్గురుతోపాటు సంగీతా కుమారి రెండు గోల్స్, నవనీత్ కౌర్ ఒక్కగోల్ సాదించారు. కాగా పూల్ ఏలో భారత మహిళజట్టు 4విజయాలు సాధించి 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కాగా ప్రతి పూల్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లున్ల సెమీఫైనల్‌కు అర్హత సాదించాయి. ఇక గురువారం జరగనున్న సెమీ ఫైనల్‌లో పూల్‌బి రన్నరప్‌తో భారత్ తలపడనుంది.

# సచిన్‌కు అరుదైన గౌరవం

## వన్డే ప్రపంచకప్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా నియామకం



**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్‌కు ఆరుదైన గౌరవం దక్కింది. రెండురోజుల్లో ప్రారంభం కాన్ను పురుషుల వన్డే ప్రకంచకప్ 2023కు గ్లోబల్ అంబాసిడర్‌గా సచిన్ నియమితుడయ్యాడు. ఈవిషయాన్ని ఐసిసి మంగళవారం ప్రకటించింది. గ్లోబల్ అంబాసిడర్ హోదాలో సచిన్ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ప్రపంచ కప్ ట్రోఫీతోపాటు మైదానంలోకి వస్తాడు. ఈసందర్భంగా సచిన్ వరల్డ్‌కప్ ప్రారంభాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఐసిసి ప్రకటించిన వరల్డ్‌కప్ ఐసిసి అంబాసిడర్ల జాబితాలో విండీస్ దిగ్గజం విలియం రిచర్డ్, సౌతాఫ్రికా లెజెండ్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ,ఆస్ట్రేలియా మాజీ సారథి ఆరోన్ ఫించ్, శ్రీలంక స్పిన్ గ్రేట్ ముత్తయ్య మురళీధరన్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్, టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ సురేష్ రైనా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ సారథి మిథాలి రాజ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ మొహ్మద్ హాఫీజ్ ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన అన్నూరాణి


## మహిళల జావెలిన్ త్రోలో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఏషియన్ గేమ్స్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. మహిళల జావెలిన్ త్రోలో అన్నూరాణి స్వర్ణపతకం సాధించింది. ఫైనల్లో అన్నూ 62.92 మీటర్ల దూరం వరకు జావెలిన్ (బల్లెం) విసిరి, ఈసీజన్ అత్యుత్తమ ద్రర్శన నమోదు చేసింది. ఆసియా క్రీడల మహిళల జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు ఇదే తొలిస్వర్ణం కావడం విశేషం. అన్నూరాణి తన నాలుగో ప్రయతననంలో ఈసూపర్‌త్రో విసింది. చైనాకు చెందిన హుయిహుయిల్యూ 61.29 మీటర్లతో కాంస్యం దక్కించుకుంది. కాగా అన్నూరాణి గెలుచుకున్న స్వర్ణంతో ఆసియా క్రీడలోన్ల భారత్ పసిడి పతకాల సంఖ్య 15కి పెరిగింది.



# భారత్ ఆర్థిక వృద్ధి 6.3శాతమే: వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంకు వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023-24 6.3శాతం వృద్ధిని నమోదు కావొచ్చని పేర్కొంది. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, దేశీయ డిమాండ్ ఇందుకు కారణమని పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం సవరించి 5.9శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు ఓ నివేదిక విడుదల చేసింది. ప్రపంచ భౌగోళిక సవాళ్ల ఎదురవుతున్నా భారత్ వృద్ధిని నమోదు చేయగలదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. స్వల్పకాలంలో కొన్ని సవాళ్ల ఎదురైనా, కొనుగోళ్లు, ప్రైవేట్ పెట్టుబడులతో భారత్‌కు అనుకూల వాతావరణం నెలకొందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. తదుపరి రెండేళ్ల పాటు పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి 6.4శాతం, 6.5శాతం చొప్పున నమోదు కావొచ్చని పేర్కొంది. ఒకవైపు అంతర్జాతీయంగా సవాళ్ల ఉన్నప్పటికీ, జి20 దేశాల్లో వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలుస్తోందని, అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు కంటే రెట్టింపు వృద్ధితో దూసుకెళ్తుతోందని తన నివేదికలో పేర్కొంది. అంతకుముందు ఏప్రిల్ నెల సమీక్షలో భారత వృద్ధి అంచనాలను ప్రపంచబ్యాంకు తగ్గించింది. 6.6శాతంగా ఉన్న అంచనాలను 6.3శాతానికి కుదించింది. ఓ వైపు వృద్ధి అంచనాలను స్థిరంగా ఉంచిన ప్రపంచ బ్యాంకు, ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం పెంచింది. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడం, ప్రభుత్వ చర్యల కారణంగా వస్తువుల సరఫరా మెరుగుపడుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఏప్రిల్‌లో 5.2శాతంగా ఉన్న ద్రవ్యోల్బణ అంచనాలను తాజాగా 5.9శాతానికి పెంచింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా జులైలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఆగస్టులో తగ్గినప్పటికీ, మిగిలిన నెలల్లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది.




అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరల పెరుగుదల ఆందోళనకరం కానుందని పేర్కొంది. వచ్చే యేడాదికి 4.7శాతం, ఆ మరుసటి ఆర్థిక సంవత్సరంలో 4.1శాతంగా ద్రవ్యోల్బణం నమోదు కావొచ్చని ప్రపంచబ్యాంకు పేర్కొంది.

# పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా సెప్టెంబరులో ఏకంగా 1,056 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం, ఆగస్టులో నమోదైన 1,058 కోట్ల కంటే లావాదేవీల సంఖ్య తగ్గాయి. దాంతో వరుసగా రెండవ నెల వెయ్యి కోట్ల కంటే ఎక్కువ యుపిఐ లావాదేవీలు జరిగాయి. విలువ ప్రకారం, సెప్టెంబరులో జరిగిన యుపిఐ లావాదేవీల విలువ రూ.15.80 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆగస్టులో రూ.15.76 లక్షల కోట్ల కంటే స్వల్పంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరిగేందుకు ప్రధానంగా పర్సన్-టూ-మర్చంట్ (పి2ఎం) లావాదేవీల వృద్ధే కారణమని ఎన్‌పిసిఐ అభిప్రాయపడింది. ఆగస్టు నాటికి ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, ఫోన్ పే దాదాపు 500 కోట్ల యుపిఐ లావాదేవీలను నమోదుచేసింది. ఇది మొత్తం యుపిఐ లావాదేవీల్లో 47శాతం వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత గూగుల్‌పే 380 కోట్లు, పేటిఎం 150 కోట్ల లావాదేవీలను కలిగి ఉన్నాయి. పిడబ్ల్యూసి ఇండియా నివేదిక ప్రకారం, దేశంలో యుపిఐ లావాదేవీలు 2026-27 నాటికి రోజుకు 100 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది దేశంలోని రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు 90 శాతానికి సమానం.




# ఎఫ్‌డిలపై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీ రేట్ల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 3:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రెండు ప్రత్యేక ఎఫ్‌డిలపై ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. 35 నెలలు ఎఫ్‌డిపై సాధారణ డిపాజిటర్లకు అందించే వడ్డీని 7.20శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ కాల వ్యవధితో చేసే డిపాజిట్లపై 7.15శాతం మాత్రమే వడ్డీని ఇకపై చెల్లించనుంది. అలాగే 55 నెలలు కాలవ్యవధితో ఉండే ఎఫ్‌డిపై అందించే వడ్డీని 7.20శాతానికి తగ్గించింది. ఇక మిగిలిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగనుంది. ప్రస్తుతం యేడాది నుంచి 15 నెలల కాలం మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 6.60శాతం వడ్డీని అందిస్తోంది. అదే సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అధికంగా 7.10శాతం వడ్డీని ఇస్తోంది. రెండేళ్ల ఒక రోజు నుంచి 2 సంవత్సరాల 11 నెలల కాలవ్యవధి డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటీజన్లకు 7.50శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. మూడు సంవత్సరాల ఒక రోజు నుంచి 4 సంవత్సరాల 7 నెలల కాల వ్యవధికి గానూ 7.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీని ఇస్తోంది. ఐదు సంవత్సరాల ఒకరోజు నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీని ఇస్తోంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 316.31 పాయింట్లు క్షీణించి 65,512.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 105.55 పాయింట్లు క్షీణించి 19,528.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.20 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్ఎం, ఐటిసి, టాటా స్టీల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వివిధ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు మంజూరు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. కొత్తగా ఎయిర్ పోర్టు ప్రాజెక్టులకూ నిధులు అందిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ షేరు రూ.251.75 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఆభరణ విక్రయశాలలు నిర్వహిస్తున్న వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ షేర్లు మంగళవారం తొలిసారి మార్కెట్లో లిస్టయ్యాయి.



# ఐదు నెలల కనిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ తయారీ రంగ కార్యకలాపాలు సెప్టెంబరులో ఐదు నెలల కనిష్టానికి పడిపోయాయి. అయినప్పటికీ కొనసాగుతున్న మెరుగైన డిమాండ్ కారణంగా భారత్ తయారీ రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 57.5 పాయింట్ల వృద్ధిని సాధించింది. అంతకు ముందు ఆగస్టు నెలలో నమోదైన 58.6 పాయింట్ల కంటే తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ నెలవారీ సర్వే మంగళవారం వెల్లడించింది. కొత్త ఆర్డర్లు నెమ్మదించడమే ఇందుకు కారణం.అయితే డిమాండ్, ఉత్పత్తి రెండూ గణనీయంగా పుంజుకున్నాయి. అలాగే ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా, పశ్చిమాసియాల్లో కొత్త వ్యాపారాల్లో లాభాలు సానుకూలంగా ఉన్నట్లు కంపెనీ పేర్కొన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్‌స ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. అధిక డిమాండ్ కారణంగా ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడినప్పటికీ, ధరలు పెరిగేందుకు ఇది కారణంగా నిలిచిందని పొలియానా అభిప్రాయపడ్డారు. రానున్న 12 నెలలు డిమాండ్ మెరుగ్గా ఉంటుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, తక్కువగా ఉంటే క్షీణతగా పరిగణిస్తారు.



# వాణిజ్యం

# ఆర్బిట్రేషన్ కేసులో 'అనిల్'కు ఊరట

**కోల్‌కతా, అక్టోబరు 3:** అంబానీ సోదరుడు అనిల్ చాలా కాలంగా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న విషయం విదితమే. ఆయనకు చెందిన అనేక వ్యాపారాలు ఇప్పటికే మూతపడడం లేదా వేరొకరికి విక్రయించడం జరిగింది. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపులో భాగమైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రర్చర్‌కు భారీ ఊరట లభించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్ప్(డివిసి)కి వ్యతిరేకంగా జరిగిన ఆర్బిట్రేషన్ కేసులో కోల్‌కతా హైకోర్టు అనిల్ అంబానీ సంస్థకు అనుకూలంగా తీర్పును ప్రకటించింది. దీంతో రూ.1,354 కోట్ల ఆర్బిట్రేషన్ కేసులో అనిల్ అంబానీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చట్టపరమైన విజయం లభించింది. పశ్చిమ బెంగాల్‌లోని రఘునాథపూర్‌లో థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.3,750 కోట్ల విలువైన కాంట్రాక్టును దక్కించుకున్నప్పటి ఈ వివాదం ఒక దశాబ్ద కాలం కొనసాగింది. దురదృష్టవశాత్తు, ప్రాజెక్ట్ అనేక వివాదాలు, జాప్యాలను ఎదుర్కొంది. దీంతో డివిసి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి నష్టపరిహారాన్ని కోరింది. అయితే రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుకు వ్యతిరేకించింది. దీంతో విషయం మధ్యవర్తిత్వానికి దారి తీసింది. చివరకు ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ తీర్పు అనిల్ అంబానీ సంస్థకు అండగా నిలిచింది. అనేక దఫాల న్యాయపోరాటాల తర్వాత కోల్‌కతా హైకోర్టు సూచించిన విధంగా డివిసి నుంచి మిగిలిన రూ.405 కోట్లను రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్వీకరించే దశలో ఉంది. రిలయన్స్ అధికారిక ప్రకటన ప్రకారం మొత్తం రూ.1,35 కోట్లలో బ్యాంకు గ్యారెంటీలు, ఇప్పటి వరకు వడ్డీని పొంద నుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రస్తుతం తీర్పును పరిశీలిస్తోంది. తీర్పుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తానికి చాలా కాలం తర్వాత అనిల్ అంబానీ కంపెనీ పెద్ద విజయాన్ని నమోదు చేసింది.



# జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా బంపర్ లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 3:** జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. ఈ స్టాక్ ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో షేర్లు అరంగేట్రం చేసింది. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.119 ధరకు విక్రయించినప్పటికీ 20.2 శాతం ప్రీమియం ధర రూ.143 వద్ద మార్కెట్లోకి ప్రీమియం ధరకు అడుగుపెట్టింది. ఈ ఐపిఒ సెప్టెంబరు 25న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 27న ముగిసింది. కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాండ్ ధరను రూ.113-119గా నిర్ణయించిన విషయం విదితమే. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒ పబ్లిక్‌ఇష్యూలో 75శాతం కంటే తక్కువ కాకుండా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు (క్యుఐబి), 15శాతం కంటే ఎక్కువ అని సంస్థాగత పెట్టుబడిదారులకు (ఎన్ఐఐ), రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఆఫర్‌లో 10శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి కంపెనీ రూ.2,800 కోట్లను సమీకరించింది. ఇది మొత్తం తాజా ఈక్విటీ ఇష్యూను కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తాన్ని కంపెనీ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన జెఎస్‌డబ్ల్యూ ధర్మతర్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. దీనికి తోడు వాటి రుణాల చెల్లింపుల కోసం ఐపిఒ సొమ్మును కొంతమేర వినియోగించనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో వెల్లడించింది. ఎల్‌పిజి టెర్మినల్ విస్తరణ, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ స్థాపనతో సహా జైగర్ పోర్ట్‌లో ప్రతిపాదిత విస్తరణ/అప్‌గ్రేడేషన్ పనుల కోసం తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.